
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఖమ్మం 16
శుక్రవారం 4 ఆగస్టు 2017



రామాలయంలో పవిత్రాదివాసం

నేడు భద్రాద్రి రామయ్యకు స్నపనం, పవిత్రారోపణం

16



పవిత్రాదివాసం నిర్వహిస్తున్న దృశ్యం



ఆనంద సాగరం

- అన్నదాత ఆత్మబంధువుగా నాగార్జున సాగర్
- మనిషి చేతులు మలిచిన మహాద్భుతం
- జిల్లా దశను మార్చిన ఎన్నెస్పీ జలాలు
- సాగర్‌నీరు విడుదలై నేటికి 50ఏళ్లు

సెంటర్‌స్ప్రెడ్‌లో



గతనెలలో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనాలు

ఆ 'స్టంట్' కుదరదిక..

- ఆరోగ్యశ్రీలో స్టెంట్ల వినియోగానికి మార్గదర్శకాలు
- ట్రస్టు పోర్టల్‌లో స్టెంట్ల ధరలు
- 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందించిన సీఈవో

కాసుల కక్కుర్తితో వైద్యాన్ని వ్యాపారంగా మార్చేసి 'కొందరు' సాగిస్తున్న స్టెంట్ మాయా జాలంపై గతనెలలో 'ఆంధ్రజ్యోతి' వరుస కథనాలు ప్రచరించింది. ఒక్క స్టెంట్ వేసి రెండు రకాలుగా లాభం పొందాలన్న యోచనలో కొన్ని ఆరోగ్యశ్రీ అనుమతి ఉన్న ఆసుపత్రులు చేస్తున్న దోపిడీని వెలుగులోకి తెచ్చింది. దీంతో ఆరోగ్యశ్రీ ట్రస్టు సీఈవో కె.మనోహర్‌రావు స్పందించారు. స్టెంట్ల వినియోగానికి సంబంధించిన మార్గదర్శకాలను, వాటి ధరలను తమ ట్రస్టు పోర్టల్‌లో ఉంచారు. ఆ పోర్టల్‌లోకి వెళ్లి.. ఆ వివరాలు తెలుసుకో వచ్చుంటూ ఓ ప్రకటన జారీ చేశారు.

7

- ఆంధ్రజ్యోతి, ఖమ్మం

- చాంతాడులా 'రుణమాయ' నిందితుల జాబితా
- పలు ప్రాంతాలకు విస్తరించిన కుంభకోణం
- నిందితులను గుర్తిస్తున్న పోలీసులు
- హైదరాబాద్, కృష్ణాజిల్లా నూజివీడుల్లో నకిలీ పాస్‌పుస్తకాలకు రూపకల్పన?
- సత్తుపల్లిలో ముద్రణ...



సత్తుపల్లి ఎస్‌బీఐలో రుణ డాక్యుమెంట్లను పరిశీలిస్తున్న అధికారులు

దొరికినంత దోచుకున్నారు!

సత్తుపల్లి 'ఐవోబీ' కేంద్రంగా సాగిన రుణమాయాజాలంలో నిందితుల జాబితా చాంతాడంత అవుతోంది. పలు ప్రాంతాలకు విస్తరించిన ఈ కుంభకోణంలో అక్రమార్కులు దొరికినంత దోచుకున్నారని స్పష్టమవుతోంది. ఈ దందాకు అవసరమైన పాస్‌పుస్తకాలు, దస్త్రాలకు వేరే ప్రాంతాల్లో రూపకల్పన చేసి.. సత్తుపల్లిలోనే ముద్రించినట్టు తెలుస్తోంది. అయితే పలు బ్యాంకుల్లో విస్తృతంగా తనిఖీలు చేస్తున్న అధికారులు... గురువారం కూడా మరికొన్ని నకిలీ పాస్ పుస్తకాలు, డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. దీంతో నకిలీ పాస్ పుస్తకాల సంఖ్య 784కి చేరింది.

- సత్తుపల్లి

6

784 కు చేరిన నకిలీ పాస్ పుస్తకాలు | చివరి దశకు అధికారుల తనిఖీలు



అవినీతి మయం..!

- కార్పొరేషన్‌లో ప్రతీ పనికి పైసలే...
- అక్రమార్కులకు అధికారుల వత్తాసు
- అక్రమ నిర్మాణాలపై ఉదాసీన వైఖరి
- 'టౌన్‌ప్లానింగ్'పై వెల్లువెత్తుతున్న విమర్శలు

11



మంగళప్రదం.. నిత్యకల్యాణం



మంగళాన్ని చేకూర్చేది కల్యాణం. పంచరాత్ర ఆగమంలో ఎవరు దేవదేవుడైన భగవానుడికి అమ్మవారిని కన్యాదానంగా సమర్పిస్తారో వారికి సకల సౌభాగ్యాలు, సుఖ శాంతులు చేకూరుతాయని పేర్కొన్నారు. ఇలాంటి ప్రమాణాలను అనుసరించి దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచలం పుణ్యక్షేత్రంలో నాలుగు దశాబ్దాలకు పైగా నిత్య కల్యాణాన్ని స్థానిక దేవస్థానం అధికారులు నిర్వహిస్తున్నారు. తెలుగునాట నిత్య కల్యాణం పచ్చతోరణం అనే నానుడి ఈ విధంగానే ఏర్పడింది.

- భద్రాచలం



1975లో నిత్యకల్యాణాలు ప్రారంభం

తొలినాళ్లలో రుసుం రూ.601

భద్రాద్రి రామయ్యను కీర్తించిన అపర భక్తాగ్రేసరుడుగా ప్రసిద్ధిగాంచిన భక్తరామదాసు తరువాత తూము నర్సింహదాసు రామయ్య సేవలో తరించారు. ఈ క్రమంలో ఆయన రామయ్యకు ప్రతి నిత్యం దశవిధ ఉత్సవాలను రూపొందించి ఆచరించారు. ఈ దశవిధ ఉత్సవాల్లో కల్యాణోత్సవం ఒకటి. ఈ నిత్య కల్యాణోత్సవాన్ని ప్రతి రోజు భద్రాద్రి రామాలయ ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతోంది.

1975లో శ్రీకారం..

భద్రాద్రి దేవస్థానం ఆధ్వర్యంలో నిత్య కల్యాణాలు రామాలయంలో నిర్వహించడం 1975లో ప్రారంభమైంది. అప్పటి దేవస్థానం ఈవో టి. సూరయ్య భద్రాద్రి రామాలయానికి మరింత విస్తృత ప్రచారం కల్పించేందుకు నిత్య కల్యాణాలు నిర్వహించేందుకు దేవాదాయ శాఖ అధికారులకు ప్రతిపాదనలు పంపారు. అవి ఆమోదంకు నోచుకోవడంతో 1975లో తొలి సారిగా నిత్య కల్యాణాలు నిర్వహించడం ప్రారంభించారు. తొలి నాళ్లలో నిత్య కల్యాణం నిర్వహించినందుకు గాను భక్తుల నుంచి రూ.601 వసూలు చేసేవారు. అనంతరం రూ.750 వసూలు చేయగా ప్రస్తుతం నిత్య కల్యాణంలో భక్తుల నుంచి (దంపతులు) రూ.1000 దేవస్థానం వసూలు చేస్తోంది.

క్రతువు సాగేది ఇలా..

ప్రతి రోజు భద్రాద్రి రామాలయంలో ఉదయం నిత్య కల్యాణాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నారు. ముందుగా శ్రీ సీతారామచంద్ర స్వామిని మేళతాళాలతో నిత్య కల్యాణ మండప వేదిక వద్దకు తీసుకొస్తారు. ఈ సమయంలో స్వామి వారిని అందంగా అలంకరించి ముందుగా సహస్రనామార్చన నిర్వహిస్తారు. అనంతరం భద్రాద్రి ప్రాశస్యంను వైదిక సిబ్బంది వివరిస్తారు. ఈ సమయంలో స్వామి వారికి నిత్య కల్యాణం నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు, ఆరాధన నిర్వహించడం జరుగుతుంది. తరువాత స్వామి వారికి నిత్య కల్యాణంను నిర్వహించడం ప్రారంభిస్తారు. నిత్య కల్యాణ ప్రక్రియలో భాగంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణదారణ, యజ్ఞోపవీతధారణ, యోక్త్ర బంధనం, కన్యాదానం, జీలకర్రబెల్లం, మాంగల్య ధారణ, బ్రహ్మముడి, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహిస్తారు.



ఈ సమయాల్లో స్వామి వారి నిత్యకల్యాణం నిలిపివేస్తారు..!

భద్రాద్రి దేవస్థానంలో కొన్ని ప్రత్యేక సమయాల్లో స్వామి వారి నిత్య కల్యాణాన్ని దేవస్థానం అధికారులు నిలిపివేస్తారు. ఇందులో ప్రధానంగా భద్రాద్రి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలు, అధ్యయనోత్సవాల సమయంలో, అలాగే సహస్రదారాభిషేకం, జేష్టాభి షేకం లాంటి ప్రత్యేక ఉత్సవాల సమయంలో నిత్య కల్యాణంను రామాలయంలో నిలిపివేస్తారు.

ఇంటర్‌తోనే చదువును ఆపి ఉద్యోగంలో చేరా

నాగసాయిప్రసాద్, అటవీరేంజ్ అధికారి, జూలూరుపాడు



- జూలూరుపాడు

'చిన్నప్పటి నుంచి పెద్ద కాంట్రాక్టర్‌గా ఎదగాలని ఎంతో ఆశ ఉండేది. కానీ నాన్నగారు అటవీరేంజ్ అధికారిగా విధులు నిర్వర్తిస్తూ గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. అప్పుడు నేను ఇంటర్మీడియట్ చదువుతున్నాను. నాన్న ఉద్యోగం నాకు రావంతో ఇంటర్‌తోనే చదువుకు స్వస్తి పలికా. కుటుంబ బాధ్యతలను మోయాల్సి వచ్చింది..' అని వివరించారు జూలూరుపాడు అటవీరేంజ్ బి.నాగసాయిప్రసాద్. ఆంధ్రజ్యోతి ఆత్మీయ పలుకరింపుతో కాసేపు ముచ్చటించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే.

కుటుంబ నేపథ్యం

మా తల్లిదండ్రులు కృష్ణవేణి, రామారావు, ఏడుగురు సంతానం. నలుగురు అమ్మాయిలు, ముగ్గురు అబ్బాయిలం. మా సొంత గ్రామం రాజమండ్రి. కాగా నాన్నగారు రామారావు భద్రాచలం అటవీరేంజ్ అధికారిగా పని చేస్తుండడంతో మా కుటుంబ భద్రాచలానికి రావాల్సి వచ్చింది. మా తల్లి దండ్రులు చదివించి ప్రయోజకులుగా చేయడానికి ఎంతో శ్రమించారు. నాకు 1989లో వివాహం జరిగింది. భార్య సుజాత, నాకు ఇద్దరు పిల్లలు. కుమారుడు వంశీకృష్ణ బీటెక్ పూర్తి చేశాడు. కుమారి మౌనిక ఎంఎస్సీ చదువుతోంది.

ప్రభుత్వ పాఠశాలల్లోనే ..

నాన్న ప్రభుత్వ ఉద్యోగి అయినప్పటికి మమ్మల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించారు. ఆరో తరగతి వరకు భద్రాచలంప్రభుత్వ పాఠశాలలో చదివాను. 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు రాజమండ్రి ప్రభుత్వ పాఠశాలలో చదివి ఇంటర్మీడియట్‌ను కూడ రాజమండ్రీ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పూర్తి చేశాను.

ఉద్యోగ నేపథ్యం..

నాన్నగారు భద్రాచలం అటవీ రేంజ్ అధికారిగా విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో 1985వ సంవత్సరంలో మృతి చెందారు. దీంతో 1985లో నాకు అటవీ శాఖలో ఉద్యోగాన్ని కల్పించడంతో తొలిసారి పాల్వంచ ఫారెస్ట్ సెక్షన్ అధికారిగా ప్రభుత్వ ఉద్యోగంలో చేరాను. ఆ తరువాత 2004లో డీఆర్‌వోగా పదోన్నతి లభించింది. ఆ తరువాత 2009లో ఎఫ్ఆర్‌వోగా ఉద్యోగోన్నతి లభించడంతో గుండాల ఎఫ్ఆర్‌వోగా పని చేసి ప్రస్తుతం జూలూరుపాడు అటవీ రేంజ్ అధికారిగా పని చేస్తున్నాను.

కారుణ్య నియామకాల పరిధి వివరించే జీవో 687

తల్లాడ: మరణించిన ప్రభుత్వోద్యోగి ఆధారితులకు జీవో నెంబర్ 687 జీఏడీ ద్వారా కారుణ్య నియామక సౌకర్యం కల్పించారు. కాల క్రమంలో దీనిపై పలు సవరణలు చేశారు.

నియామక పరిధి: మరణించిన ఉద్యోగి పనిచేసిన యూనిట్‌లో వారసుల నిమాయకం ఉంటుంది. ఆ యూనిట్‌లో ఖాళీ లేనప్పుడు ఆ కేసులను నోడల్ అధికారి అయిన జిల్లా కలెక్టర్‌కు పంపిస్తే వారు ఇతర ఏ డిపార్ట్‌మెంట్‌కైనా కేటాయిస్తారు. ఏ డిపార్టె మెంటులోనూ ఖాళీలు లేకపోతే కలెక్టర్ ఒక క్యాలెండర్ సంవత్సరంలో ఐదు వరకు సూపర్ న్యూమారరీ పోస్టులను సృష్టించవచ్చు. అంతకు మించి పోస్టులు అవసరమైనప్పుడు సంబంధిత శాఖకు ప్రతిపాదనలు పంపుతారు. ఈ కారుణ్య నియామకాలు డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కోటాలో ఆరు ఫార్ములాకు లోబడి ఇస్తారు. అలాగే రిజర్వేషన్ నిబంధన



పాటించాల్సి ఉంటుంది. మరణించిన ఉద్యోగి భార్య కారుణ్య నియామకానికి దరఖాస్తు చేస్తే ఆమె సొంత జిల్లాలో గాని భర్త ఉద్యోగం చేసిన చోట గాని ఏ ఇతర జిల్లాల్లో అయినా నియామకాన్ని కోరుకోవచ్చు.

విమర్శలు, సలహాలే ఉన్నతికి బాటలు

కొత్తగూడెం అర్బన్: అంతా నన్నే చూడాలని, అంతానన్నే పట్టించుకోవాలని, నాగురించే గొప్పగా చెప్పుకోవాలని ఆనుకోవడం సహజం. అలా చేయాలంటే మనమంతా అందుకు తగ్గట్టుగా గొప్పపని ఏదైన చేసి ఉండాలి కదా.. ఎవరు నన్ను పట్టించుకోవడం లేదని, అంతా అశ్రద్ధ చేస్తున్నారని బాధపడటం వల్ల సుఖం లేదు. మనస్సు చెడిపోవడం తప్ప అందరు పట్టించుకునే మంచి పని ఒక్కటైన చేస్తే అంతా నిన్నే గమనిస్తారు. చేసిన పని మంచిదని తెలితే తప్పకుండ అభినందిస్తారు. అయిన ఎవరో మెచ్చుకోవాలనో ప్రశంసలు కురిపించాలనో ఆశపడి పని చేయడం కన్న పని చేయడం నాకర్తవ్యం అనుకుని పనిచేస్తే పొంగిపోవడం, నీరసపడటం తప్పుతాయి. మనం చేసిన పనిపై మనసున నోచ్చుకునేలా ఎవరైన మాట్లాడితే నిరాశలో కుంగిపోనక్కర్లేదు. అవతలి వాడికి అలా వ్యాఖ్యానించే అవకాశం ఎక్కడ ఇచ్చామని ఆత్మవిమర్శ చేసుకుని దాన్ని దిద్దుకుంటే ఇంకోసారి వారికి మాట అనే అవకాశం లేకుండపోతుంది. విమర్శించే వారుంటే మా ఇంటి ముందు ఇళ్లు కట్టించి కూర్చోబెట్టుకుని రోజు తిట్టించుకుంటానంటాడు కబీరుదాస్. తిట్లు, శాపనార్థాలు మనస్సు బాగు చేయడానికి వచ్చే సలహాల వంటివే. కాకపోతే ఇవి సరళంగా, సౌమ్యంగా కాకకాస్త వేడిగా ఉంటాయంతే.



కబీర్‌దాస్

రెవెన్యూ రికార్డులు

పక్కాగా ఉండాలి

● అధికారులకు కలెక్టర్ ఆదేశం



రెవెన్యూ రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్, జేసీ

వైరా: ప్రతీగ్రామంలో రెవెన్యూ రికార్డులు పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ డీఎస్.లోకేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. జేసీ వినయ్‌కృష్ణారెడ్డి, ఖమ్మం ఆర్డీవో పూర్ణచంద్‌తో కలిపి కలెక్టర్ లోకేష్‌కుమార్ గురువారం వైరా తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికం గా సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామాలవారీగా భూములు, రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. వీటి గురించి తహసీల్దార్ కోట రవికుమార్‌ను అడిగితెలుసుకున్నారు. ప్రతీ ఒక్క గ్రామంలోని భూములన్నీ రెవెన్యూ రికార్డుల్లో పక్కాగా నమోదుకావాలని స్పష్టం చేశారు.

ఒక్క ఇంచుభూమి కూడా రికార్డుల్లో నమోదుకాకుండా ఉండడానికి వీలు లేదన్నారు. రెవెన్యూ రికార్డుల్లో తప్పులను సరిదిద్దాలని, పహణీల్లో అనుభవదారు, పట్టా దారు కాలమ్‌లో భూమి కల్గిన రైతు పేరు నమోదుచేయాలని, రైతుల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. అనంతరం సాదాబైనామాల ప్రక్రియ టను పరిశీలించారు. సమావేశంలో తహసీల్దార్ కోటరవికుమార్, గిర్దావార్లు వీరయ్య, రవికుమార్, వీఆర్వోలు పాల్గొన్నారు.

10న 'టీమాస్' ఫోరం జిల్లా సదస్సు

ఖమ్మం అర్బన్: తెలంగాణ ప్రజాసామాజిక సంఘాల ఐక్యవేదిక టీమాస్ ఫోరం ఆవిర్భావ సదస్సు ఈనెల 10వ తీదీన ఖమ్మంలోని భక్తరామదాసు కళా క్షేత్రంలో జరుగుతుందని టీమాస్ ఫోరం నాయకులు, సీపీఎం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వర్లు తెలిపారు.. గురువారం సీపీఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సదస్సుకు ప్రజా యుద్ధనౌక గద్దర్, ప్రజాగాయని విమలక్క, బీసీనేత ఆర్ కృష్ణయ్య, సీపీఎం రాష్ట్ర కార్య దర్శి తమ్మినేని వీరభద్రం, గిరిజన నాయకులు బెల్లయ్య నాయక్, తదితరులు హాజర వుతారని చెప్పారు. ఈ సందర్భంగా నయాబజార్ కళాశాల నుంచి భారీర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పర్యావరణ తనిఖీలు

ఖమ్మంటౌన్: జిల్లా ప్రభుత్వాసుపత్రిలో పర్యావరణఅధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు. ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రవిశంకర్, ఎన్నామైటికల్ ఇంజనీర్ బాలు ఆసుపత్రిని సందర్శించి పర్యావరణ పరిరక్షణకు చేపట్టాల్సిన చర్యలను గురించి ప్రశ్నించారు. అనంతరం ఆసుపత్రి పరిసరాలను తనిఖీ చేశారు. బయోమెడికల్ వ్యర్థాలను ఎక్కడ వేస్తున్నారు. వాటిని ఏం చేస్తున్నారు తదితర అంశాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఇంజనీర్ రవిశంకర్ ఆసుపత్రిలో పర్యావరణ పరిరక్షణకు చేపడరుతున్న చర్యలపట్ల సంతృప్తివ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా క్వాలిటీ అస్యూరెన్సు మేనేజర్ ఉపేందర్ పాల్గొన్నారు.

10లోగా సమగ్ర సర్వే పూర్తిచేయాలి

వ్యవసాయశాఖ ఏడీఏలతో సమీక్షా సమావేశం
ఇన్‌చార్జ్ జేడీఏ విజయనిర్మల

ఖమ్మం వ్యవసాయం: ఈనెల10వ తేదీలోపు మనభూమి, మన పంట, రైతు సమగ్ర సర్వేపనులు త్వరితగతిన ఆన్‌లైన్‌చేయాలని, వర్షాలు సరైన సమయంలో రాకపోతే ప్రత్యామ్నాయ పంటలు, వారి ప్రత్యామ్నాయ పంటలపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్‌చార్జి జేడీఏ విజయనిర్మల అన్నారు. గురువారం జేడీఏ కార్యాలయంలోని జేడీఏ చాంబర్‌లో డివిజన్ ఏడీఏలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి జేడీఏ విజయ నిర్మల మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయశాఖ కమిషనర్ భూసర్వే వివరాలు త్వరితగతి న ఆన్‌లైన్ చేయాలని ఆదేశాలు జారీచేశారన్నారు. జిల్లాలో ప్రస్తుతం పంట లు ఏవిధంగా ఉన్నాయని సమీక్షించనున్నారు. యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు, ప్రాజెక్టుల నీటినవరులు, భూసార పరీక్షలు వివరాలపై ప్రధానంగా చర్చించినట్టు తెలిపారు. వ్యవసాయశాఖ రాయితీలు, శాఖ కార్యక్రమాలపై రైతులకు ఎప్పటికప్పుడు రైతులను అవగాహన పరిచేందుకు చర్యలు తీసుకుం టున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో ఖమ్మం ఏడీఏ కొంగర వెంకటేశ్వరరావు, కూసుమంచి, వైరా, మధిర, సత్తుపల్లి ఏడీఏలు వాణి, శోభన్‌బాబు, బాబూరావు, నర్సింహారావు, జేడీఏ కార్యాలయ ఏడీఏలు సరిత, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

పెనుబల్లి డీసీసీబీలో రికార్డులు పరిశీలించిన అధికారులు

పెనుబల్లి: నకిలీ పాసుపుస్తకాలతో కొందరు బ్యాంకురుణాలు తీసుకుంటున్న నేపథ్యంలో గురువారం పెనుబల్లి డీసీసీబీలో పెనుబల్లి తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్సై నరేష్ రికార్డులను పరిశీలించారు. పెనుబల్లి బ్రాంచి పరిధిలో పంట రుణాలు, మార్టిగేజ్ రుణాలు, సీకేసీ రుణాలు విద్యారుణాలు, లకు సంబంధించిన సుమారు 300 ఫైళ్లలో 100 ఫైళ్లను తనిఖీ చేయగా రికార్డులన్నీ సక్రమంగా ఉన్నాయని తహసీల్దార్ తెలిపారు. రుణాలు పొందిన రైతులకు సంబంధించిన పాసు పుస్తకాలు, టైటిల్ డీడ్‌లో పాటు పహణీలను పరిశీలించినట్లు తహశీల్దార్ తెలిపారు.

టీజేఎస్‌ఎఫ్ కన్వీనర్‌గా చంద్రశేఖర్‌అజాద్

సత్తుపల్లి రూరల్: తెలంగాణ జాగృతి విద్యార్థి సమాఖ్య సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్‌గా నాగుల చంద్రశేఖర్ అజాద్ ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించినందుకు తెలంగాణ జాగృతి వ్యవస్థాపక, అధ్యక్షురాలు, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యురాలు కల్వకుంట్ల కవిత, జాగృతి బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. బంగారు తెలంగాణ నిర్మాణంలో జాగృతిని క్రియాశీలం చేసేందుకు కృషి చేస్తానని చంద్రశేఖర్ అజాద్ అన్నారు,

సత్తుపల్లిలో గంజాయి పట్టివేత

సత్తుపల్లి రూరల్: సత్తుపల్లి పట్టణంలోని పాత సెంటర్‌లోని పాన్‌షాపు వద్ద గురువారం గంజాయి ప్యాకెట్లను పోలీసులు పట్టుకున్నారు. సత్తుపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని పాత సెంటర్‌లో పాన్‌షాపు వద్ద నాలుగు చిన్న గంజాయి ప్యాకెట్లను పక్కా సమాచారం మేరకు పోలీసులు గుర్తించారు.

ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని చుట్టు పక్కల ఉన్న పాన్‌షాపు యాజమానులు విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సినిమాలు

సత్తుపల్లి

● శ్రీనివాస	గౌతమ్‌నంద
● శ్రీబాలాజీ	ఫిదా
● సాయి బాలాజీ	నక్షత్రం
శ్రీకృష్ణ	మహావంశం

పెనుబల్లి మండల అధికారుల సమాచారం

రూరల్ సీఐ	9440795331
ఎస్ఐ	9440904266
తహసీల్దార్	9701346962
ఎంపీడీవో	9440906921
ఈవోఆర్డీ	9618764914
ఎంఈవో	9949796775
వ్యవసాయాధికారి	7288894239
పశువైద్యాధికారి	8790997875
ఆర్అండ్‌బీ ఏఈ	9440819015
విద్యుత్‌శాఖ ఏఈ	9440814137
ఈజీఎస్ ఏపీవో	7095502064
వెలుగు ఏపీఎం	9959616917
హెచ్‌పీ గ్యాస్	9966233566

ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు

అసిస్టెంట్ సీడీపీవో	9985412654
సూపర్‌వైజర్-1	7095575910
సూపర్‌వైజర్-2	7095556844
సూపర్‌వైజర్-3	7702901722

మీ సేవలో 'ఆంధ్రజ్యోతి'

పాఠకులకు 'ఆంధ్రజ్యోతి'ని మరింత చేరువ చేయడానికి స్థానిక విలేకరుల ఫోన్ నంబర్లను ఇస్తున్నాం.. అవినీతి, అక్రమాల సమాచారాన్ని అందించండి. మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం

సత్తుపల్లి	9985411343
సత్తుపల్లి రూరల్	8501943215
వేంసూరు	9966944799
పెనుబల్లి	9949931415
కల్లూరు	9491541765
తల్లాడ	9866673481

గంటలోపే ముర్రు పాలు పట్టించాలి

ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వరలక్ష్మి

ఘనంగా తల్లిపాల వారోత్సవాల నిర్వహణ





చెరుకుపల్లిలో తల్లి ప్రాముఖ్యాన్ని తెలుపుతున్న సూపర్‌వైజర్, కల్లూరులో అవగాహన కల్పిస్తున్న ప్రాజెక్ట్ డైరక్టర్ , వేంసూరులో తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్న దృశ్యం

సత్తుపల్లిరూరల్: అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి ముర్రు పాలు అందించాలని, ముర్రుపాలలలో ఎన్నో పోషక విలువలు ఉంటాయని సత్తుపల్లి, రుద్రాక్షపల్లి సూపర్‌వైజర్లు ఇందిరా, యశోదలు అన్నారు. సత్తుపల్లి మండల పరిధిలోని చెరుకుపల్లి, రుద్రాక్షపల్లిలో తల్లిపాల వారోత్సవాలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా చెరుకుపల్లిలోని అంగన్‌వాడి కేంద్రంలో నిర్వహించిన అవగాహన కార్యాక్రమంలో సూపర్‌వైజర్ ఇందిరా మాట్లాడుతూ.. తల్లిపాలు బిడ్డకు అమృతం అన్నారు. ప్రసవం అయిన గంటలోపే ముర్రుపాలు తాగించాలని, వీటిలో అనేక పోషకాలు ఉంటాయన్నారు. కార్యాక్రమంలో సర్పంచి మల్లెల శ్రీనివాసరావు, అంగన్‌వాడి కార్యాకర్తలు పాల్గొన్నారు.

● సత్తుపల్లి మండలం రుద్రాక్షపల్లిలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా సర్పంచి సోయం కమల ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు చేశారు. అనంతరం తల్లిపాల విశిష్టతను తెలుపుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యాక్రమంలో ఏఎన్‌ఎం తాయమ్మ, ఎంపీటీసీ సభ్యులు శ్రీను, అంగన్‌వాడి కార్యాకర్తలు స్రవంతి, తిరుమల, కృష్ణకుమారి, హైమావతి, లక్ష్మి పాల్గొన్నారు.

కల్లూరులో.. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా కల్లూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో గురువారం గ్రామ స్థాయిలో అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో తల్లిపాల ప్రాముఖ్యంపై అవగాహన కల్పించేందుకు గర్భిణుల గృహాల సందర్శన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని చినకోరుకొండి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్ర జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరక్టర్ ఆర్.వరలక్ష్మి, కల్లూరు సీడీపీవో అస్రాఅంజుమ్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు, గర్భిణుల గృహ సందర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరక్టర్ ప్రసంగిస్తూ.. గర్భిణీలు తీసుకోవాల్సిన పోషకాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమాలలో పేరువంచ, చినకోరుకొండి సర్కిల్ సూపర్‌వైజర్లు, వరలక్ష్మి, మధులత, అంగన్‌వాడీ టీచర్లు ప్రభావతి, కృష్ణవేణి, పద్మ, అన్నపూర్ణ, దమయంతి, ప్రశాంతి, విజయకుమారి పాల్గొన్నారు.

వేంసూరులో.. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గురువారం వేంసూరులో సత్తుపల్లి ప్రాజెక్ట్ ఆధికారిణి కొండమ్మ ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాముఖ్యం గురించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో కొండమ్మ మాట్లాడుతూ.. అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రు పాలు పట్టించాలని, బిడ్డకు ఆరు నెలలు నిండేదాక తల్లిపాలు అందించాలన్నారు. కార్యక్రమంలో వేంసూరు సూపర్‌వైజర్ శారధ, అంగన్‌వాడి కార్యకర్తలు రమాదేవి, శాంతామణి, విజయలక్ష్మి, సద్గుణ, సమాదానంలు పాల్గొన్నారు.

'స్వేరోస్' ఆవిర్భావానికి ఆద్యుడు ఏసుబాబు

● రాష్ట్ర గురుకుల విద్యాలయాల కార్యదర్శి ప్రవీణ్‌కుమార్

తల్లాడ: గురుకుల విద్యాలయాల్లో విద్యనభ్యసించిన పూర్వవిద్యార్థులు సంక్షేమం కోసం ఏర్పాటైన స్వేరో ఆవిర్భావానికి చెరుకూరి ఏసుబాబు ఆధ్యుడని తెలంగాణ రాష్ట్ర గురుకుల విద్యాలయాల కార్యదర్శి ఆర్ఎస్. ప్రవీణ్‌కుమార్ కొనియాడారు. గురువారం తల్లాడ మండలం గోపాలపేట గ్రామంలో స్వేరోస్ వ్యవస్థాపక సభ్యుడు, గ్రామీణ వైద్యుడు చెరుకూరి ఏసుబాబు సంస్మరణసభలో ప్రవీణ్‌కుమార్ మాట్లాడారు. జ్ఞానదీపాలు వెలిగించాలనే ఆశయంతో ఏర్పాటైన స్వేరోస్ సంస్థ లక్షలాదిమందితో మహావృక్షంలా విస్తరించిందన్నారు. జిల్లాలో సంస్థ ఏర్పాటుకు ఏసుబాబు కృషి ప్రశంసనీయమన్నారు. ఏసుబాబు మృతి ఈప్రాంత ప్రజలకు తీరనిలోటన్నారు. ఈ సందర్భంగా ఏసుబాబు కుటుంబాన్ని ఆదుకొనేందుకు గోపాలపేట గ్రామప్రజలు, స్వేరోస్ సభ్యులు రూ.8.50లక్షలు విరాళాలుగా ప్రకటించారు.



ఏసుబాబు సంస్మరణ సభలో ప్రసంగిస్తున్న ప్రవీణ్‌కుమార్

కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకట వీరయ్య, ఎంపీపీ సరికొండ లక్ష్మీపద్మావతి, వైరా సీఐ నాయుడు మల్లయ్యస్వామి, తల్లాడ ఎస్ఐ మేడా ప్రసాద్, సర్పంచ్ సుంకర కృష్ణయ్య, స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజన్న, కోశాధికారి రవి, కేంద్రకమిటీ సభ్యుడు రామకృష్ణ, ఖమ్మం, భద్రాద్రి జిల్లాల అధ్యక్షులు బాబూరావు, కుమార్ పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దుకు ఆందోళన

టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్

సత్తుపల్లి రూరల్: రాష్ట్రంలో ఉపాధ్యాయులకు సీపీఎస్ రద్దు చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నిర్ణయించినట్లు టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ నాగిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సత్తుపల్లి పట్టణం, మండల పరిధిలోని కిష్టారం, రేజర్ల, గంగారం, కాకర్లపల్లి, సత్తుపల్లి బాలికల, బాలుర పాఠశాలను సందర్శించారు. పాత పెన్షన్ స్కీం కొనసాగించాలని కోరుతూ ఈ నెల 9,10న మండల కేంద్రాల్లో ధర్నాలు చేపడతామని, సెప్టెంబర్ ఒకటిన కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు, అక్టోబర్‌లో హైదరాబాద్‌లో ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా అతిధ్యక్షుడు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి రామకృష్ణ, కార్యదర్శులు శ్రీనివాసరావు, ఇబ్రహీం, సైదులు, సలీం, వెంకటేశ్వరరావు, రాంరెడ్డి, రామారావు, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

'మహిళా చట్టాలను పకడ్బందీగా అమలుచేయాలి'

తల్లాడ: మహిళా చట్టాలను పకడ్బందీగా అమలుచేయాలని కోరుతూ భారత జాతీయమహిళా సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం తల్లాడలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న కలెక్టర్‌కు సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తాటి నిర్మల, ఏపూరి లతాదేవి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా లతాదేవి మాట్లాడుతూ.. మహిళల కోసం అనేక చట్టాలు తీసుకువచ్చినప్పటికీ అమలుచేయటంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్ సబ్సిడీని పూర్తిగా ఎత్తివేసి మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థికభారాన్ని పెంచే యోచనలో ఉన్నాయని పేర్కొన్నారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని కోరారు. తల్లాడ ఆర్టీసీ బస్టాండ్ వద్ద పబ్లిక్ టాయ్‌లెట్లు, ప్రతి కళాశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య నాయకురాళ్లు షేక్.ఆషాబీ, ఉషారాణి పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

వెదురు తరలిస్తున్న వాహనం స్వాధీనం

తల్లాడ: తల్లాడ ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని చంద్రుపట్ల నుంచి విజయవాడకు అక్రమంగా వెదురు తరలిస్తున్న బోలోరా వాహనాన్ని గురువారం తల్లాడ ఫారెస్టు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వెదురు తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో తల్లాడ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బాబు ఆదేశాల మేరకు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సురేష్ ఆధ్వర్యంలో స్ట్రైకింగ్‌ఫోర్స్ సిబ్బంది కృష్ణాజిల్లా గంపలగూడెం మండలం ముష్టికుంట్ల వద్ద పట్టుకున్నారు. వాహనంతోపాటు వాహనంలోని 800వెదురుగడలను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడిలో స్ట్రైకింగ్‌ఫోర్స్ సిబ్బంది శ్రీనివాసరాజు, నర్సింహారావు, కృష్ణ, మున్నీర్, సుమన్ పాల్గొన్నారు.

గాంధీనగర్ తండాలో బోగ్‌బండారో

తల్లాడ: సంతూశ్రీ సేవాలాల్ మహరాజ్‌ను ఆరాధించే బోగ్‌బండారో పండుగను తల్లాడ మండలం గాంధీనగర్ తండాలో గురువారం గిరిజనులు నిర్వహించారు. గ్రామపెద్దలు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. వేడుకల్లో కమిటీ అధ్యక్షు డు బాణోతు నరేష్, ధర్మసోతు వేణు, శివ, అజయ్, మహేందర్, వాల్యా, రాందాస్, లచ్చీరామ్ పాల్గొన్నారు.

ఘనంగా ముత్యాలమ్మ వేడుకలు

తల్లాడ: తల్లాడ మండలం మల్లవరం గ్రామంలో గురువారం ముత్యాలమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం మొదటి గురువారాన్ని పురస్కరించుకొని గ్రామదేవత అయిన ముత్యాలమ్మకు మొక్కులు చెల్లించుకున్నారు. ఇళ్ల వద్దనుంచి బోనాలతో ముత్యాలమ్మ వద్దకు ప్రదర్శన నిర్వహించి బోనాలు సమర్పించారు.

పదోతేది నాటికి 1బీ, ఈపహాణీ నమోదు పూర్తిచేయాలి

● తల్లాడలో సాదాబైనామాపై సమీక్షలో కలెక్టర్


తహసీల్దార్ కార్యాలయంలో కలెక్టర్

తల్లాడ: సాదాబైనామా ద్వారా రిజిస్ట్రేషన్ అయిన భూములకు సంబంధించిన వెబ్‌ల్యాండ్‌లో 1బీ, ఈపహాణీ ఆన్‌లైన్ నమోదు కార్యక్రమాన్ని ఈనెల పదోతేది నాటికి పూర్తిచేయాలని కలెక్టర్ లోకేష్‌కుమార్ ఆదేశించారు. గురువారం తల్లాడ తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి సాదాబైనామాపై సమీక్ష నిర్వహించారు. సాదాబైనామా ద్వారా రిజిస్ట్రేషన్ అయిన భూములు వాటి ఖాతా వివరాలను వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేయాలని కోరారు. సాదాబైనామా ద్వారా తల్లాడ మండలంలో 7300 దరఖాస్తులు అర్హత సాధించిన దృష్ట్యా భూముల వివరాలను వెబ్‌ల్యాండ్‌లో నమోదుచేసినట్లయితే సంబంధిత రైతులు వ్యవసాయ రుణాలు పొందే వీలు కలుగు తుందన్నారు. సాదాబైనామా కార్యక్రమం నిర్వహణలో తల్లాడ మండలం పనితీరు ప ట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తంచేశారు. రెవెన్యూ గ్రామాలవారీగా రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, కల్లూరు ఆర్డీవో కుముదునిసింగ్, తహసీల్దార్ శిరీష, ఆర్ఐలు ప్రసన్నకుమార్, శ్రీనివాసరావు, వీఆర్వోలు పాల్గొన్నారు.

వరి నాటే విధానంపై క్షేత్ర ప్రదర్శన


పుల్లయ్యబంజరలో వరిని వరుసగా నాటుతున్న దృశ్యం

కల్లూరు: కల్లూరు మండలంలోని పుల్లయ్య బంజర గ్రామంలో జాతీయ ఆహారభద్రత పథకంలో భాగంగా గురువారం వరుసగా వరినాట్లు వేసే విధానంపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి కమతం సురేష్ దుక్కిదున్ని వరిపొలంలో వరి నాటును వరుసగా నాటడం వలన పైరుకు గాలి, వెలుతురు తాకటం జరుగుతుందని దీంతో సుడిదోమ ఉధృతిని తగ్గించవచ్చునని రైతులకు సూచించారు. వరుసగా వరిమొక్కనాటడంతో పురుగుమందులు, ఎరువులమందులు చల్లటం సులువుగా ఉంటుందన్నారు. వరిని నేరుగా విత్తిన రైతులకు జాతీయ ఆహారభద్రత పథకం ద్వారా పురుగుమందులు సబ్సిడీపై ఇవ్వనున్నట్లు ఏవో చెప్పారు. వరిని వరుసగా నాటే విధానంపై కూలీలకు సమగ్రంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు చలపతిరావు, వాసిని నారాయణరావు, బుర్రి లక్ష్మయ్య, ఏఈవో హుస్సేన్ పాల్గొన్నారు.

ఇండోర్‌స్టేడియం నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేయాలి

● ఇంజనీరింగ్ అధికారులకు ఎమ్మెల్యే మదన్‌లాల్ సూచన


ఎస్ఈతో చర్చిస్తున్న ఎమ్మెల్యే

వైరా: వైరాలో అసంపూర్తిగా ఉన్న ఇండోర్‌స్టేడియానికి మంజూరైన రూ.89లక్షలతో త్వరితగతిన నిర్మాణాన్ని పూర్తిచేయాలని వైరా ఎమ్మెల్యే మదన్‌లాల్ పంచాయతీరాజ్ ఎస్ఈ సుధాకర్‌రావుకు సూచించారు. గురువారం వైరాలోని ఇండోర్‌స్టేడియాన్ని ఎస్ఈ సుధాకర్‌రావు తమ ఇంజనీర్లతో కలిసి సందర్శించారు. ఆసమయంలో అక్కడకు చేరుకున్న ఎమ్మెల్యే కూడా ఇండోర్‌స్టేడియం నిర్మాణంపై ఎస్ఈతో మాట్లాడారు. ఈ స్టేడియానికి ఎకరం స్థలం కేటాయించినందున ముందుగా ఆస్థలాన్ని పరిరక్షించేందుకుగాను కాంపౌండ్ వాల్ నిర్మించాలని ఎస్ఈకి సూచించారు. నాణ్యతతో పనులు చేయించాలని కోరారు. ఆతర్వాత ఎస్ఈ సుధాకర్‌రావు ఇండోర్‌స్టేడియంను పరిశీలించారు. అక్కడ చేయాల్సిన పనుల గురించి స్థానిక పీఆర్ డీఈఈ గండికోట వెంకటరామచంద్రమౌళితో చర్చించారు. వైరా ఏఈఈ రమేష్‌కుమార్, క్రీడాకారులు శ్రీరామనేని విజయభాస్కర్, గని, జిల్లా స్పోర్ట్స్ అథార్టీకి చెందిన ఎండీ.గౌస్ పాల్గొన్నారు.

మహిళను దుర్భాషలాడిన వారిపై కేసు నమోదు

చింతకాని: మండల పరిధిలోని వందనం గ్రామంలో కావ్య అనే మహిళను దుర్భాషలాడిన వ్యక్తులపై గురువారం స్థానిక పోలీసు స్టేషన్లో కేసు నమోదయ్యింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో కావ్య అనే మహిళ తన ఇంటి వద్ద ఒక వ్యక్తితో మాట్లాడుతుండగా గ్రామానికి చెందిన నర్సింహ అనే వ్యక్తి ఆ కారణంగా తనను దుర్భాషలాడి చంపుతానని బెదిరించిన్నట్లు బాధితురాలి ఫిర్యాదు మేరకు నర్సింహతో పాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.

బంగారు తెలంగాణలో విద్యార్థులు భాగస్వాములు కావాలి

ఎర్రుపాలెం: బంగారు తెలంగాణ సాధనలో విద్యార్థులు భాగస్వాములు కావాలని సర్పంచ్ గూడూరి రమణారెడ్డి పేర్కొన్నారు. మండలం కేంద్రంలోని ఎర్రుపాలెంలోని ఎస్.జే.కే. యం కలాశాలలో జరిగిన విద్యార్థి విభాగం సభ్యత్వనమోదులో అయిన మాట్లాడారు. గ్రామాల్లో పేదలకు చేయుతనివ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వేముల.రాజా, బొబ్బిళ్ళపాటి.బాబురావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక అడ్డాగా.. ముత్తగూడెం

పట్టించుకోని అధికారులు ● విచ్చలవిడిగా ఇసుక అక్రమ రవాణా

పెనుబల్లి: మండలంలో ఏ గ్రామంలోని ప్రజలకు ఇసుక అవసరం ఉన్నా ముత్తగూడెం నుంచే సరఫరా అవుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. మండల పరిధిలోని కట్టలేరు, గన్నెలేరు వాగుల నుంచి ఇసుకను తోడుకొని ముత్తగూడేనికి చెందిన ట్రాక్టర్ల యజమానులు తమ సొంత ఇళ్ల వద్దనే కాకుండా తమ బంధువులు స్నేహితుల ఇళ్ల వద్ద ఇసుకను నిల్వ చేసి ఏడాది పొడవునా ఎప్పుడు ఎక్కడ అవసరం ఉన్నా ఇసుకను రవాణా చేస్తుంటారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇందుకు నిదర్శనంగా ఇటీవల స్థానిక ఎస్ఐ కట్టలేరు వాగు నుంచి కోంద్రుపాడు సమీపంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న తొమ్మిది ట్రాక్టర్లను ఒకే సారి స్వాధీనం చేసుకొని తహసీల్దార్‌కు అప్పగించారు. దీంతో పాటు మండల పరిధిలోని కె.ఎం.బంజర్, గణేష్‌పాడు, కంది మళ్లవారి బంజర్, లంకాశేషయ్య బంజర్, మండాలపాడు, కోంద్రుపాడు గ్రామాలకు చెందిన కొందరు ఇసుకను అక్రమంగా కట్టలేరు వాగు నుంచి తరలించి నిల్వ చేస్తున్నారని ఆరోపణలున్నాయి. కట్టలేరు వాగు నుంచి ఈ తరహాలో రోజుకు సుమారు 250 నుంచి 300 ట్రాక్టర్ల ఇసుకను తరలిస్తుంటారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భారీ స్థాయిలో ఇసుక అక్రమంగా రవాణా జరుగుతున్నప్పటికీ స్థానిక రెవెన్యూ , గ్రామ పంచాయితీ సిబ్బంది పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇసుక తరలింపుపై అధికారులు ఉదాసీన వైఖరితో ఉండడంతో గతంలో పదుల సంఖ్యలో ఉన్న అక్రమ రవాణాదారులు వందల సంఖ్యకు పెరిగారని వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఇసుక అక్రమ రవాణాదారులపై పోలీస్, రెవెన్యూ పంచాయితీ శాఖల అధికారులు నిఘా ఏర్పాటు చేసి తరలింపును అడ్డుకోవాలని పలువురు కోరుతున్నారు.

బీసీ సంఘాల ఐక్యవేదిక సమావేశాన్ని

జయప్రదంచేయాలి

● హర్షిణి డెవలపర్స్ చైర్మన్

ఖమ్మంరూరల్: జిల్లాలోని అన్నిబీసీ కులాల ముఖ్యనాయకులతో శుక్రవారం జరిగే ఐక్యవేదిక సమావేశాన్ని జయప్రదంచేయాలని హర్షిణి డెవలపర్స్ చైర్మన్ అల్లిక వెంకటేశ్వర్లు తెలిపారు. ఐక్యవేదిక ఖమ్మం పట్టణంలోని జూబ్లీక్లబ్‌లో జరుగుతుందన్నారు. సదస్సుకు అన్ని బీసీ కులాలవారు హాజరుకావాలని కోరారు.

రజక సమావేశాన్ని జయప్రదం చేయండి

బోనకల్: బోనకల్ సాయిబాబా కళ్యాణమండపంలో శుక్రవారం జరగనున్న నియోజకవర్గ రజక సంక్షేమ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘ మండలాధ్యక్షుడు తాళ్లూరి శ్రీను, కార్యదర్శి పురుషోత్తం కోరారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా రజక సంఘం జిల్లా అధ్యక్షుడు సుదాకర్, రజక సంక్షేమ బోర్డు డైరెక్టర్ తమ్మారపు బ్రహ్మయ్య రానున్నట్లు తెలిపారు.

'మత్తుకు అలవాటుపడితే జీవితం నాశనమే'



మాట్లాడుతున్న ఏసీపీ శ్రీధర్‌రెడ్డి

కొణిజర్ల: విద్యార్థులు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, వాటికి అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని వైరా ఏసీపీ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. గురువారం తనికెళ్ల దగ్గర గల లక్ష్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన హరితహారం, ర్యాగింగ్ అవగాహన సదస్సుకు హాజరయ్యారు. ముందుగా కళాశాల ఆవరణంలో మొక్కలను నాటారు. అనంతరం సదస్సులో మాట్లాడుతూ.. మత్తుకు దూరంగా ఉండాలని, అనుకున్న లక్ష్యాన్ని సాధించుకోవాలంటే క్రమశిక్షణతో చదువుకోవాలని, ర్యాగింగ్‌కు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఒక్కసారి ర్యాగింగ్ కేసు నమోదయితే భవిష్యత్తు అంధకారమవుతుందన్నారు. అలాగే వాహనాలు నడిపే విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్రవాహనం పై ముగ్గురు ప్రయాణించకూడదన్నారు. కార్యక్రమంలో వైరా సీఐ మల్లయ్యస్వామి, ఎస్ఐ రాసూరి కృష్ణ, వైరా మోటార్‌వెయికిల్ ఇన్‌స్పెక్టర్ శంకర్, కళాశాల కరస్పాండెంట్ కొప్పురావూరి శ్రీనివాస్, ప్రిన్సిపాల్‌లు రఘురాం, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైరా హైస్కూల్‌కు రూ.30వేల వితరణ


రూ.30వేలు అందిస్తున్న మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జున్‌రావు

వైరా: వైరాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జున్‌రావు రూ.30వేలు వితరణగా అందజేశారు. గురువారం ఆపాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో రూ.30వేలను కృష్ణార్జున్‌రావు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పారుపల్లి జయలక్ష్మికి అందించారు. ఈ ఉన్నత పాఠశాలలో ప్రతీ సంవత్సరం పదోతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులతో ప్రోత్సహించటం కోసం రూ.30వేల చెక్కును డిపాజిట్ చేస్తున్నామని వివరించారు. తాను చదువుకున్న పాఠశాలకు ఎంతోకొంత చేయూతనివ్వాలనే ఉద్దేశ్యంతో తాను ఈ వితరణ చేసినట్లు కృష్ణార్జున్‌రావు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు ముళ్లపాటి సీతారాములు, మునిసిమడుగు సర్పంచ్ చింతనిప్పు కరుణాకర్‌రావు, టీఆర్ఎస్ నాయకులు బొర్రా రాజశేఖర్, సూతకాని జైపాల్, మిట్టపల్లి నాగి, దార్న రాజశేఖర్, పోలూరి సైదులు, మచ్చా రామారావు, కొత్తూరి రమణ, జాలాది రామకృష్ణ, పర్సా రవి, పోల శ్రీను, దొడ్డా సుధాకర్ పాల్గొన్నారు.

ఎరువుల యాజమాన్యంపై రైతులకు అవగాహన

వైరా: అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలకు చెందిన శిక్షణ విద్యార్థినులు గురువారం వైరా మండలంలోని దాచాపురం గ్రామంలో క్షేత్రస్థాయిలో వరిలో ఎరువుల యాజమాన్యం గురించి రైతులకు అవగాహన కల్పించారు. వరినాట్లు వేస్తున్న రైతుల వద్దకు వెళ్లి దమ్ముచేసిన పొలంలో ఎరువుల వినియోగం గురించి వివరించారు. ఒక ఎకరాకు నత్రజని 40నుంచి48కిలోలు, భాస్వరం 20కిలోలు, పొటాష్ 16కిలోల చొప్పున వేయాలి. మార్కెట్లో లభిస్తున్న వేపతో పూయబడిన యూరియాను వాడుకోవాలని అది లేనట్లయితే 50కిలోల యూరియాకు పదికిలోల వేప పిండితో కలిపి 24గంటల తర్వాత యదజల్లితే నత్రజని వినియోగం గురించి వివరించారు.

784కు చేరిన నకిలీ పాస్‌పుస్తకాలు



సత్తుపల్లి ఎస్‌బీఐ (ఏడీబీ)

- తాజాగా ఎస్‌బీఐ (ఏడీబీ)లో పది, ఆంధ్రాబ్యాంకులో 18 గుర్తింపు
- చివరి దశకు చేరిన పాస్‌పుస్తకాల పరిశీలన
- మూడు కేసుల నమోదు

సత్తుపల్లి: నకిలీపాస్ పుస్తకాల ఘటనలో సత్తుపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, ఆంధ్రా బ్యాంకు, ఎస్‌బీఐ (ఏడీబీ)లలోనూ, మండలంలోని గంగారంలోని ఏపీజీవీబీలలో అధికారులు రుణాలకు సంబంధించిన ఫైళ్లను పరిశీలించారు. సత్తుపల్లి సొసైటీ, గంగారం ఏపీజీవీబీలలో ఎటు వంటి నకిలీ పాస్‌పుస్తకాలు దొరకలేదు. సత్తుపల్లిలోని ఎస్‌బీఐ (ఏడీబీ) తొమ్మిది, ఆంధ్రా బ్యాంకులో 18నకిలీ పాస్‌పుస్తకాలను అధికారులు కనుగొన్నారు. సత్తుపల్లిలోని బ్యాంకుల్లో మొత్తం నకిలీల సంఖ్య 784కు చేరింది. సత్తుపల్లిలో డాక్యుమెంట్ల పరిశీలన పూర్తి అయింది. పెనుబల్లి మండలంలోని డీసీసీబీ లో అన్ని ఫైళ్లు సక్రమంగానే ఉన్నట్లు గుర్తించారు.

మూడు కేసులు నమోదు

ఐవోబీలో డాక్యుమెంట్ల పరిశీలన సందర్భంగా పెద్ద సంఖ్యలో నకిలీ పాస్‌పుస్తకాలు దొరకటంతో మొదట ఒక కేసు నమోదు చేశారు. సిండికేట్ బ్యాంకులో మరోకేసు నమోదు చేశారు. యూనియన్ బ్యాంకులో 87నకిలీ పాస్‌పుస్తకాలకు సంబంధించి మూడో కేసు నమోదైంది. మొత్తంగా మూడు కేసులు నమోదయ్యాయి. ఎస్‌బీఐ, ఆంధ్రాబ్యాంకులకు సంబంధించి కూడా కేసులు నమోదయ్యే అవకాశం ఉంది. 420, 468, 471, 120(బి) సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేశారు.

కొనసాగుతున్న బ్యాంకుల్లో తనిఖీలు

దమ్మపేట: ఎస్‌బీఐ దమ్మపేట శాఖలో ఫైళ్ల తనిఖీ గురువారం కొనసాగాయి. దీనిపై విచారణాధికారి అనిల్‌కుమార్ మాట్లాడుతూ రెండు రోజులుగా మొత్తం 120ఫైళ్లను తనిఖీ చేసామన్నారు. మరింత లోతుగా పరిశీలించాల్సిన ఫైళ్లను మరోసారి పరిశీలిస్తామన్నారు. ఇప్పటివరకు నకిలీ ఫైళ్లు దొరకలేదని తెలిపారు. పాస్‌పుస్తకాలను, ఈ-పహణీలను, కంప్యూటర్ 1-బీలను తనిఖీ చేస్తున్నామన్నారు.

దొరికినంత దోచుకున్నారు

- చాంతాడులా 'రుణమాయ' నిందితుల జాబితా
- పలు ప్రాంతాలకు విస్తరించిన కుంభకోణం
- నిందితులను గుర్తిస్తున్న పోలీసులు
- హైదరాబాద్, నూజివీడుల్లో నకిలీ పాస్‌పుస్తకాలకు రూపకల్పన?
- సత్తుపల్లిలో ప్రింటింగ్...



ఆంధ్రాబ్యాంకులో ఫైళ్లు పరిశీలిస్తున్న అధికారులు

సత్తుపల్లి: నకిలీ పాస్‌పుస్తకాలు, ఫోర్జరీ డాక్యుమెంట్లతో రుణాలు పొందిన వ్యవహారంలో అక్రమార్కుల జాబితా చాంతాడంతవుతోంది. సత్తుపల్లిలోని పలు బ్యాంకుల్లో వెలుగు చూసిన ఈ దందా రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన విషయం తెలిసిందే. 'తిలా పాపం తలా పిడికెడు' అన్న చందంగా అన్ని స్థాయిలో అక్రమార్కులు దొరికినంత దోచుకున్నారనితెలుస్తోంది. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న అధికారులే అవాక్కయ్యేలా అక్రమాల పర్వం వెలుగులోకి వస్తుండటమే ఇందుకు నిదర్శనం. ప్రధాన నిందితుల సంఖ్య రోజు రోజుకూ పెరిగిపోతోంది. బ్యాంకుల్లో రుణాలు ఇప్పించేందుకు అవసరమైన పాస్‌పుస్తకాలు తయారు చేయడం నుంచి బ్యాంకులు, వివిధ శాఖల అధికారుల సంతకాలు ఫోర్జరీ వరకూ అన్నింటిల్లో నిందితులు చేతివాటాన్ని ప్రదర్శించారు. మొదట ఇండి యన్ ఓవర్సీస్ బ్యాంకు సత్తుపల్లి బ్రాంచిలో బయట పడిన అక్రమాలు పట్టణంలోని సిండికేట్, యూనియన్, ఆంధ్రా, ఎస్‌బీఐ (గతంలో ఎస్‌బీహెచ్ ఏడీబీ) బ్యాంకుల్లో కూడా వెలుగు చూశాయి.

అక్రమాలు ఇలా..

మొదట బ్యాంకు రుణం అవసరమైన వారికి నిందితులు ఎరవేస్తారు. ఇతర బ్యాంకుల్లో రుణాలు ఉన్నా మళ్లీ వేరే బ్యాంకు నుంచి రుణం ఇప్పిస్తామంటూ బేరాలకు దిగుతారు. ఒక వ్యక్తి తనకు ఉన్న అసలు పాస్‌పుస్తకాన్ని ఒక బ్యాంకులో పెట్టి రుణం తీసుకొని ఉంటే సదరు వ్యక్తికి సంబంధించిన మరో నకిలీ పాస్ పుస్తకం తయారు చేసి బ్యాంకులో పెట్టి రుణం ఇప్పిస్తారు. పాస్‌పుస్తకాలు కొరత ఉంటే నకిలీ పాస్‌పుస్తకాలు ముద్రించి వాటిలోనే వివరాలు నమోదు చేసి వీఆర్వో, తహసీల్దార్, ఆర్డీవో, సబ్‌రిజిస్ట్రార్ సంతకాలు చేసి మరీ ఇస్తారు. ఈ క్రమంలో బ్యాంకుల నుంచి నోడ్యూస్ అవసరమైతే ఆయా బ్యాంకుల ప్రొఫార్మపై అన్ని బ్యాంకుల స్టాంపులు తయారు చేసి ముద్రించి అక్కడ బ్యాంకు అధికారులు, సిబ్బంది సంతకాలు కూడా అక్రమార్కులే చేసి నోడ్యూస్ కూడా సిద్ధం చేస్తారు. ఇలా అన్ని కోణాల్లో బ్యాంకుకు అవసరమైన డాక్యుమెంట్లు నకిలీ, ఫోర్జరీ రూపంలో తయారవుతాయి. ఇందుకోసం వినియోగించిన మీసేవ పహాణీలు కూడా నకిలీవేనని అధికారులు గుర్తించారు.

ఎందరో నిందితులు..

అక్రమాలకు పాల్పడిన వారు పెద్ద సంఖ్యలో ఉన్నారనే విషయం దర్యాప్తు అధికారులకు అర్థమైంది. దీంతో మరింత లోతుగా.. వేగంగా విచారణ జరుపుతున్నారు. ఓ వైపు బ్యాంకుల్లో డాక్యుమెంట్లను ప్రత్యేక అధికారుల బృందం పరిశీలిస్తుంటే.. మరో వైపు నకిలీ, ఫోర్జరీ డాక్యుమెంట్లు ఎక్కడ తయారయ్యాయి? అవి ఎవరెవరు తయారు చేశారు..? ఈకేసులో ప్రధాన నిందితులు ఎవరు..? అనే అంశాలపై ఆరా తీస్తూ నిందితుల కోసం గాలిస్తూ వారిని అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు కసరత్తు చేస్తున్నారు. అవసరమైతే రుణగ్రహీతలను పిలిపించి విచారిస్తున్నారు. ఈ క్రమంలో అక్రమాలకు పాల్పడిన వారిలో పలు ప్రాంతాలకు చెందిన వారున్నట్లు గుర్తిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలానికి చెందిన కొందరు ఇందులో కీలక పాత్ర పోషించినట్లు చెపుతున్నారు. అంతేకాదు హైదరాబాద్, నూజివీడులలో నకిలీ పాస్‌పుస్తకాలు డిజైన్ చేసి మెయిల్‌లో పంపగా వీటిని సత్తుపల్లికి చెందిన వ్యక్తులు కలర్ ప్రింటింగ్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. బ్యాంకులకు సంబంధించిన స్టాంపులు తయారు చేసిన వ్యక్తిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు. అనేక ప్రాంతాల నుంచి అసలు పాస్‌పుస్తకాలు తెచ్చి అక్రమార్కులకు విక్రయించిన వారు కూడా ఉన్నారు. మీ సేవా నుంచి పహణీలు కూడా సమకూర్చిన వారు ఉన్నారని ప్రచారం జరుగుతోంది. అక్రమంగా రుణాలు పొందటానికి అనేక మంది నిందితులు తమ వంతు అక్రమాలకు పాల్పడ్డారు.

ఆధార్, ఫొటోలు ఉంటే రుణం

ఆర్థిక అవసరాలున్న వారికి గుర్తించి కొందరు అక్రమంగా రుణాలు ఇప్పిస్తామని వలవేసినట్టు ప్రచారం జరుగుతోంది. ఆధార్ జిరాక్స్, పాస్‌పోర్టుఫోటో ఉంటే చాలు మీకు రుణం వస్తుందంటూ నమ్మిస్తారు. ఎన్నికల సమయంలో రుణమాఫీ కూడా వర్తిస్తుందని చెపుతూ కొందరికి ఈ రకంగా పెద్ద మొత్తంలో కమీషన్లు తీసుకొని రుణాలు ఇప్పించినట్లు తెలుస్తోంది. దీంతోపాటు కొందరు వ్యక్తులు బినామీల పేరుతోనూ, అసలు భూమి లేని కూలీల పేరుతో కూడా రుణాలు పొందినట్టు చెబుతున్నారు. దమ్మపేట మండలం ముష్టిబండ గ్రామానికిచెందిన శ్రీను ఈ రకంగా పెద్ద మొత్తంలో బినామీ రుణాలు పొందినట్లు ప్రచారం జరుగుతోంది. పోలీసులు మాత్రం అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

15మంది విద్యార్థినులకు అస్వస్థత

- ఏన్కూరు కస్తూర్బా పాఠశాలలో కలకలం
- నాణ్యతలేని భోజనమే కారణం
- ఎమ్మెల్యే మదన్‌లాల్ ఆగ్రహం

ఏన్కూరు: నాణ్యతలేని భోజనం కారణంగా 15మంది విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ సంఘటన ఏన్కూరు కస్తూర్బా బాలికల పాఠశాలలో జరిగింది. వీరికి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్యచికిత్సలు చేయించారు. పాఠశాలలో బుధవారం రాత్రి భోజనం చేసిన తర్వాత 15మందికి కడుపునొప్పి, వాంతులు,విరోచనాలయ్యాయి. సరిగాలేని కూరలు, మెత్తబడిన అన్నం తినటంతో అనారోగ్యం పాలయ్యారు. వీరందరిని ఆరాత్రి నుంచి గురువారం ఉదయం వరకు స్థానిక పీహెచ్‌సీలో వైద్యచికిత్సలు చేయించి పాఠశాలకు తీసుకువెళ్లారు.

మీ పిల్లలకైతే ఇలానే పెడతారా

- ఎమ్మెల్యే మదన్‌లాల్ ఆగ్రహం

కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినులు అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న వైరా ఎమ్మెల్యే బాణోతు మదన్‌లాల్, సివిల్ సప్లయీస్ జిల్లా మేనేజర్ ప్రమోదీని, తహసీల్దార్ అరుణ, ఎస్‌ఐ తోట నాగరాజు, ఏఎంసీ చైర్మన్ సక్రునాయక్ పాఠశాలను సందర్శించారు. వంట గదులను, వంటలను పరిశీలించారు. అన్నం, కూరలు సరిగా లేకపోవడంతో మీ పిల్లలకైతే ఇలానే పెడతారా అంటూ ఎమ్మెల్యే అసంతృప్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలతో కలిసి భోజనం చేశారు. స్టోర్‌రూమ్‌కు వెళ్లి కూరగాయలు, గుడ్లను చూశారు. అవి కూడా సరిగా లేకపోవడంతో పాఠశాల స్పెషలాఫీసర్‌పై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే హాస్టల్‌లో ఉన్న అధ్వాన పరిస్థితులపై జిల్లా అధికారులకు ఫోన్లో వివరించారు. మెనూ ప్రకారం పిల్లలకు నాణ్యమైన భోజ నం పెట్టాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ముమ్ముందు ఇలాంటి సంఘటనలు జరిగితే సహించేది లేదని హెచ్చరించారు.





విద్యార్థినులకు చికిత్స చేస్తున్న దృశ్యం, భోజనం రుచిచూస్తున్న ఎమ్మెల్యే

ఏన్కూరు బీసీ హాస్టల్ వార్డెన్ సస్పెన్షన్

ఏన్కూరులోని బీసీ బాలుర వసతిగృహం వార్డెన్ ప్రసాద్‌ను సస్పెండ్ చేసినట్లు తెలిసింది. ఆయన స్థానంలో చిన్నకోరుకొండి హాస్టల్ వార్డెన్‌గా పనిచేస్తున్న సైదులును తాత్కాలికంగా వార్డెన్‌గా నియమించారు. ఇప్పటివరకు పనిచేసిన ప్రసాద్ విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించాడని, హాస్టల్‌ను సరిగా పట్టించుకోవడం లేదని తదితర ఆరోపణలపై ఈ చర్య తీసుకున్నారు. హాస్టల్‌లోకి బయట వ్యక్తులు వచ్చి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ గతనెలలో విద్యార్థి సంఘాలు ధర్నా చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంతోపాటు హాస్టల్ వార్డెన్ స్థానికంగా ఉండకపోవడం, విద్యార్థులు ఇబ్బందులకు గురికావడం తదితర విషయాలను కొన్నిరోజుల క్రితం ఏన్కూరు వచ్చిన జెడ్పీ చైర్‌పర్సన్ కవిత దృష్టికి పలువురు తీసుకువెళ్లారు. వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని ఆమె జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారికి ఫోన్‌లో చెప్పారు. దీంతో వార్డెన్‌పై నివేదిక తయారుచేసి కలెక్టర్‌కు అందజేశారు. ఆయన ఆదేశాల మేరకు వార్డెన్‌ను సస్పెండ్ చేసినట్లు తెలిసింది.

అప్పుల బాధతో కౌలురైతు ఆత్మహత్య

కామేపల్లి: అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామంలో గురువారం జరిగింది. గరిడేపల్లి గ్రామానికి చెందిన బోడ కృష్ణ కౌలుకు తీసుకున్న మూడెకరాల్లో పత్తివేశాడు. ఈ క్రమంలో గతేడాది చేసిన అప్పులు అలాగే ఉండటం, ఈసారి వేసిన పంట కూడా ఆశాజనకంగా లేకపోవటంతో ఆవేదన చెందాడు. గురువారం గ్రామ సమీపంలోని ఓ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. కృష్ణకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసు కున్నట్టు ఎస్‌ఐ రంజిత్‌కుమార్ తెలిపారు.

ముగిసిన మావోయిస్టు వారోత్సవాలు

- ఊపిరి పీల్చుకున్న పోలీసులు

చర్ల: మావోయిస్టుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. వారోత్సవాల నేపథ్యంలో మావోయిస్టులు ఎలాంటి విధ్వంసకర ఘటనలకు పాల్పడకపోవడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. అమర వీరుల సంస్మరణ వారోత్సవాలు ప్రతీ ఏటా నిర్వహిస్తారు. ఉద్యమంలో పని చేస్తూ అమరులైన మావోలను గుర్తు చేసుకుంటారు. దండకారణ్యంలోని ప్రతీ గ్రామంలో వారు చేసిన త్యాగాలకు గుర్తుగా స్థూపాలు నిర్మిస్తారు. సభలు సమావేశాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాలు అన్నీ మావోయిస్టు సంస్మరణ వారోత్సవాలు నిర్వహించే జూలై 28 నుంచి అగస్టు 3 తేదీల్లో నే కొనసాగిస్తారు. పోలీసులు చేరుకోలేని ప్రాంతాల్లో నే వీటిని నిర్వహిస్తారని సమాచారం. కాగా వారోత్సవాల నేపథ్యంలో దండకారణ్యంపై పోలీసులు దృష్టి సారించారు. ఎలాంటి విధ్వంసకర ఘటనలు జరగకుండా గాలింపు చర్యలు చేపట్టారు. భద్రాచలం ఏజెన్సీలోని చర్ల, దుమ్ముగూడెం భూపాలపల్లి జిల్లా వెంకటాపురం, వాజేడులో తనిఖీలు నిర్వహించి అనుమానితులను ప్రశ్నించారు. వారం రోజుల్లో చర్ల మండలంలో ఒకర్ని, దుమ్ముగూడెం మండలంలో ముగ్గురు మావోయిస్టుదళ, మిలీషియా సభ్యుల్ని అదుపులోకి తీసుకున్నారు. ఏ ప్రాంతంలోనూ మావోయిస్టులు విధ్వంసకర చర్యలకు పాల్పడకుండా చర్యలు తీసుకున్నారు.




ఛత్తీస్‌గఢ్ అడవుల్లో పోలీసుల కూంబింగ్ (ఫైల్)

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 6


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.


మిథునరాశి:(మే21-జూన్21): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.



కర్కాటకరాశి:(జూన్22-జూలై23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.


సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్‌ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.


మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..

● జమలాపురం వెంకన్న



కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్ఎన్ఎన్	10	06

సంప్రదించాల్సిన ఫోన్ నెం: 08749-279855
ఈవో రమణమూర్తి: 94910 00705
ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 99895 07300



- తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.
- 5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.
- 6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.
- ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.
- 7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.
- 10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.
- సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.


● భద్రాచలం రామయ్య

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	13
వందగదుల సదనం	62	38
శ్రీరామ సదనం	18	12
టీటీడీ సదనం	26	16
సౌమిత్రి సదనం	30	21

సంప్రదించండి..



దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671



తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకటికి : రూ.20

నిత్య సేవలు ఇలా..

- తెల్లవారుజామున 4.30కి సుప్రభాతసేవ.
- 5.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, నివేదన సేవాకాలం.
- ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు సహస్రనామార్చన.
- 8.30 నుంచి 11.30 వరకు, 12.30 నుంచి 1గంట వరకు, 3 నుంచి 8 గంటల వరకు మూల వరుల వద్ద అర్చన.
- 9.30 నుంచి మధ్యాహ్నం 11.30 వరకు నిత్య కల్యాణం.
- 11.30 నుంచి 12గంటల వరకు రాజభోగం.
- మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు ఆలయ తలుపులు మూస్తారు.
- రాత్రి 7గంటల నుంచి 8 వరకు దర్బారు సేవ.
- 8.30 నుంచి 9 గంటల వరకు నివేద బోగం అనంతరం పవళింపు సేవ. ఆ తర్వాత ఆలయం తలుపులు మూస్తారు.

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో పంటల ధరలు (క్వింటాలుకు రూపాయల్లో)

పంట	కనిష్ఠం	నమూనా	గరిష్ఠం
పత్తి	3,600	4,800	5,000
మిర్చి	2,000	3,500	5,100
మిర్చి (తాలు)	1,000	1,200	1,500
కందులు	2,900	3,400	3,640
పెసలు	3,600	3,800	3,950
మొక్కజొన్న	-	-	-
బొబ్బర్లు	-	-	-
మినుములు	-	-	-
వేరుశనగ	-	-	-





- ఖమ్మం స్పోర్ట్స్



ఉష్ణోగ్రత వివరాలు సెల్సియస్ డిగ్రీల్లో..

	కనిష్ఠం	గరిష్ఠం
ఖమ్మం	27	34
కొత్తగూడెం	27	32

ఆ స్టంట్ కుదరదిక..

- ఆరోగ్యశ్రీలో స్టెంట్ల వినియోగానికి మార్గదర్శకాలు
- ట్రస్టు పోర్టల్‌లో ధరలు
- 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందించిన సీఈవో

(ఆంధ్రజ్యోతి- ఖమ్మం)


గుండెకు అర్జెంటుగా స్టెంట్ వేయాల్సిందేనంటారు.. నిజంగా వేశారో లేదో మాత్రం తెలియదు..! ఒక్క స్టెంట్ రూ. రెండు లక్షలంటారు.. వాస్తవంగా దాని ధర ఎంతో మనకు తెలీదు..! చెప్పిన స్టెంట్ ఏదో..? వేసిన స్టెంట్ ఏదో..?? ఇన్ని సందేహాల నడుమ.. ఆసుపత్రులు చెప్పిందే రోగులు పాటించాల్సి వస్తోంది. ఈ పరిస్థితిపై ఆంధ్రజ్యోతి ప్రచురించిన కథనానికి ఆరోగ్యశ్రీ ట్రస్టు సీఈవో కె.మనోహర్‌రావు స్పందించారు. స్టెంట్ల వినియోగాని కి సంబంధించిన మార్గదర్శకాలను ధరలతో సహా ట్రస్టు పోర్టల్‌లో ఉంచారు. స్టెంట్ల ధరలను, మార్గదర్శకాలను రోగులు చూసుకోవచ్చని ఒక ప్రకటనలో తెలిపారు.

'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..

రోగుల అవసరాలను ఆసరాగా చేసుకొని సాగుతున్న స్టెంట్ల దందా మామూలుది కాదు. ఆపదలో ఉన్నవారి ఆరోగ్య పరిస్థితిపై భయపెట్టేలా రిపోర్టు చెబుతూ.. కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల నిర్వాహకులు అందినకాడికి దోచుకుంటున్నారు. ఆరోగ్యశ్రీకి అర్హత ఉన్నటువంటి ఆసుపత్రులో ఈ దందా యథేచ్ఛసాగు సాగుతోందనే విమర్శలు ఉన్నాయి. ఈ విషయంపై ఇటీవల ఆంధ్రజ్యోతి 'అందినకాడికి దోచెయ్' శీర్షికన కథనం ప్రచురించింది.' స్టెంట్ల గురించి తెలియని గ్రామీణ ప్రజల నుంచి రూ.లక్షలు వసూలు చేస్తున్న వైనాన్ని కళ్లకు కట్టింది. ఒక్కటే స్టెంటు వేసి అటు ప్రభుత్వం నుంచి ఇటు రోగి కుటుంబ సభ్యుల నుంచి నగదు వసూలు చేస్తున్న విషయాన్ని తెలియజేసింది. దీనికి స్పందించిన ఆరోగ్యశ్రీ ట్రస్టు సీఈవో.. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే తమ ప్రతినిధులకు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇంకా ఆయన రూపొందించిన పలు మార్గదర్శకాలు ఇలా ఉన్నాయి...

- లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ అందిస్తున్న సేవల గురించి రోగులకు ఆరోగ్యమిత్ర పూర్తిగా తెలపాలి. రోగి రిజిస్ట్రేషన్ సమయంలో, రోగులకు ఉచిత సేవలు, చికిత్సల గురించి ప్రత్యేకంగా కౌన్సెలింగ్ చేయాలి.
- రోగి తెలుపురంగు రేషన్‌కార్డు కలిగి ఉంటే ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి, ఉచిత పరీక్షలు చేసి ఉచితంగా స్టెంట్ వేయాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ పేద రోగుల నుంచి డబ్బు వసూలు చేయకూడదు. రిజిస్ట్రేషన్ సమయం నుంచి డిశ్చార్జ్ వరకు ఏమైనా లోపాలు, డబ్బులు ఖర్చు పెట్టవలసిన అవసరం, వసూలు చేస్తున్నారా..? అన్న విషయాలపై ఆరోగ్యమిత్రలు రోగిని అడిగి తెలుసుకుని పంపించాలి.
- ఆరోగ్యశ్రీలో సంబంధిత ఆసుపత్రి డబ్బులు తీసుకొన్నా, రోగి డబ్బులు ఖర్చుపెట్టినా, సదరు ఆసుపత్రి క్లెయిమ్ పారితోషకాన్ని నిలిపేస్తారు. రోగికి తిరిగి డబ్బులు చెల్లించేవరకు ఫ్లాగ్ ద్వారా ఆపివేస్తారు. ఆ ఆసుపత్రి వసూలు చేసిన డబ్బుపై పదిరెట్లు డబ్బును పెనాల్టీగా వేస్తారు. ఒకవేళ ఆసుపత్రి వరుసగా డబ్బులు వసూలు చేసినట్టయితే ఈడీసీ ద్వారా క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారు.
- ప్రతీ రోగికి వేసిన స్టెంటుకు సంబంధించిన వీడియో రికార్డును, స్టెంట్ పౌచ్, స్టెంట్ స్టిక్కర్, బార్‌కోడ్ నంబరుతో ఆసుపత్రి క్లెయిమ్ ద్వారా సమర్పించాలి. స్టెంట్ చికిత్స ఆధారాలను సంబంధించి ట్రస్టు స్పెషలిస్టు వైద్యులు క్షుణ్ణంగా ఆన్‌లైన్ ద్వారా పరిశీలించి, పారితోషకాన్ని విడుదల చేస్తారు. ఒకవేళ అన్ని ఆధారాలు సమర్పించకపోయినట్టయితే ఆ క్లెయిమ్‌ను పెండింగ్‌లో ఉంచి సరైన ఆధారాలు సమర్పించాలని ఆసుపత్రికి తిరిగి పంపిస్తారు.
- ఆరోగ్యశ్రీ లబ్ధిదారులు ఆసుపత్రిలో ఉన్నప్పుడు, సేవలు అందిన తర్వాతా డిశ్చార్జ్ సమయంలో ఆసుపత్రివారు ఏమైనా డబ్బులు వసూలు చేశారా..? పరీక్షలకు, మందులకు, ఇతరత్రా ఖర్చుపెట్టారా..? అనే విషయాలను ఆరోగ్యమిత్రలు, టీం లీడర్లు ప్రశ్నించి పంపిస్తారు.
- రోగి ఏమైనా డబ్బులు ఖర్చు పెడితే సంబంధిత బిల్లులు, రాతపూర్వకంగా ఫిర్యాదు తీసుకుని డబ్బులను తిరిగి ఇప్పిస్తారు. ఒకవేళ డబ్బులు ఇవ్వకపోతే సేవల్లో లోపాలు, డబ్బులు వసూలు చేసిన ఆసుపత్రుల యాజమాన్యాలను ఆరోగ్యశ్రీ ట్రస్టుకి పిలిచి, వారు సమర్పించే ఆధారాలను బట్టి చర్యలు తీసుకుంటారు.


ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్





టంగ్ ట్విస్టర్స్

1.There those thousand thinkers were thinking how did the other three thieves go through.
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3.Green glass globes glow greenly.



సూక్తి

నీ సందేహం తీర్చడానికి ఎవరూ లేనప్పుడు నీ అనుభవమే నీకు మార్గదర్శి

చుక్కలు కలపండి



గోల్ఫ్ సాధించాడు

హరియాణాలోని పానిపట్‌కు సమీపంలో 'ఇస్రానా' గ్రామం ఉంటుంది. ఆ గ్రామంలో అడుగుపెడితే.. యువకులంతా కుస్తీపట్లలో మునిగిపోయి ఉంటారు. కానీ ఓ కుర్రాడు మాత్రం గోల్ఫ్ స్టిక్ పట్టుకుని పచ్చిక మైదానంలో సాధన చేస్తుంటాడు. అతడి పేరే 'శుభమ్ జగ్లాన్'. చిన్నగ్రామంలో పుట్టిన ఆ కుర్రాడు, ప్రపంచ గోల్ఫ్ వేదికలపై సత్తా చాటుతున్నాడు. గోల్ఫ్ క్రీడలో దూసుకెళ్తున్న శుభమ్ ఇప్పటికే 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.





పానిపట్‌లోని ఇస్రానాలో ఎక్కువమంది రెజ్లింగ్ సాధన చేస్తుంటారు. శుభమ్ జగ్లాన్ కుటుంబ సభ్యుల్లో కూడా రెజ్లింగ్‌లో పట్టు సాధించిన వారున్నారు. కానీ శుభమ్ మనసు మాత్రం మట్టికోర్టు దాటి.. పచ్చిక మైదానం వైపు ఆలోచించింది. గోల్ఫ్ ఆటపై మక్కువ పెంచుకున్నాడు. సరిగ్గా అదే సమయంలో కపూర్‌సింగ్ అనే ఓ ఎన్‌ఆర్‌ఐ 'ఇస్రానా'లో గోల్ఫ్ అకాడమీని ప్రారంభించాడు. ఐదేళ్ల వయసులో గోల్ఫ్‌ను సాధన చేయడం ప్రారంభించాడు శుభమ్. రోజు రోజుకూ ఆటలో రాటుదేలుతూ జాతీయ, అంతర్జాతీయ గోల్ఫ్ టోర్నీల్లో సత్తా చాటాడు. ఇప్పటి వరకు దాదాపు 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.

"ఓ రోజు మా తాతయ్య మా గ్రామంలో కొత్తగా ప్రారంభించిన గోల్ఫ్ అకాడమీకి నన్ను తీసుకు వెళ్లాడు. అకాడమీ యజమాని కపూర్‌సింగ్‌తో నన్ను చేర్చుకోమని చెప్పాడు. అందరిలా నేను కూడా రెజ్లర్‌లా కాకుండా, మరేదైనా సాధించాలనే ఉద్దేశంతోనే ఆయన నన్ను గోల్ఫ్ అకాడమీలో చేర్చాడు. కానీ రెండు నెలల్లోనే ఆ అకాడమీని మూసివేశారు. గోల్ఫ్‌లో నా ప్రతిభను గమనించిన కపూర్ సార్, ఊరి నుంచి తిరిగి వెళ్తూ మా నాన్నతో నన్ను ప్రోత్సహించమని చెప్పారు. దాంతో మా ఇంటి వెనుక ఉన్న కొద్ది స్థలాన్ని నాన్న బాగు చేసి, గోల్ఫ్ మైదానంలా తీర్చిదిద్దారు. ఓ కంప్యూటర్ కొనిచ్చి, యూట్యూబ్‌లో వీడియోలు చూస్తూ, గోల్ఫ్ ఆటను నేర్చుకోమన్నారు. వారాంతాల్లో కర్నాల్ గోల్ఫ్ కోర్సుల వద్దకు నన్ను తీసుకెళ్లేవారు. దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన 'ఢిల్లీ గోల్ఫ్ క్లబ్'కు ఓ రోజు ప్రత్యేకించి నన్ను తీసుకు వెళ్లారు నాన్న. దాని వ్యవస్థాపకుడు అమిత్ లుత్రాను కలిసి, నా గురించి వివరించారు. నా ఆటతీరును పరిశీలించిన ఆయన నన్ను వాళ్ల క్లబ్‌లో చేర్చుకున్నారు. అదే నా జీవితంలో మలుపు తీసుకు వచ్చింది. అంతే కాదు నాన్న నన్ను ఢిల్లీలోని 'లక్ష్మణ్ పబ్లిక్ స్కూల్లో' చేర్పించాడు.నా మకాం ఢిల్లీకి మారింది. ఉదయం స్కూల్లో పాఠాలు, సాయంత్రం గోల్ఫ్ క్లబ్‌లో సాధన. కొన్ని సంవత్సరాలుగా ఇదే నా జీవితం. నేను సాధించిన విజయాలు నాన్న కష్టాన్ని మరిపించాయి. అవి నాన్నను ఎంతో సంతోషపెట్టాయి'

- శుభమ్ జగ్లాన్

శుభమ్ విజేతగా నిలిచిన ప్రధాన టోర్నీలు

- 2013 – వరల్డ్ మాస్టర్స్ ఆఫ్ జూనియర్ గోల్ఫ్
- 2015 – జూనియర్ వరల్డ్ గోల్ఫ్ చాంపియన్‌షిప్
- 2016 – యూరోపియన్ జూనియర్ చాంపియన్‌షిప్
- 2017 – వెస్ట్‌బెంగాల్ జూనియర్ బాయ్స్ గోల్ఫ్ చాంపియన్‌షిప్

నవ్వుల్ నవ్వుల్

తల్లి : రవీ! తమ్ముడు ఎందుకు ఏడుస్తున్నాడు రా?
రవి : నేనే కొట్టానమ్మా!
తల్లి : ఎందుకు రా వెధవా!
రవి : నేనేం అడిగినా వాడు జవాబు చెప్పడం లేదు అమ్మా!
తల్లి : తమ్ముడికి ఇంకా మాటలు రాలేదు కదరా!
రవి : మరి ఆ మాట చెప్పొచ్చు కదమ్మా!
తల్లి : !!!!!!!!!!!!!!!!




మీకుతెలుసా?

'బీవర్' అనే జంతువు దంతాలు ఎప్పటికీ పెరుగుతూనే ఉంటాయి.





బొమ్మ గీయండి



ఔనా!

- మనిషి తన జీవిత కాలంలో సుమారు 25 సంవత్సరాలు నిద్రకు కేటాయిస్తాడు.
- అందులో ఆరు సంవత్సరాలు కలలకే సరిపోతాయి. రోజుకు మూడు నుంచి ఏడు కలలొస్తాయట.
- నిద్ర లేచిన నిమిషం లోపే దాదాపు 90 శాతం కలలను మరిచిపోతాం.



మినీ లోకం



అవినీతి మయం..!

● కార్పొరేషన్‌లో ప్రతీ పనికి పైసలే.. ● అక్రమార్కులకు అధికారుల వత్తాసు !

● అక్రమనిర్మాణాలపై ఉదాసీన వైఖరి ● 'టౌన్‌ప్లానింగ్'పై వెల్లువెత్తుతున్న విమర్శలు



ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయం

ఖమ్మం కార్పొరేషన్ : ఖమ్మం కార్పొరేషన్ పాలన అవినీతిమయంగా మారిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పని కోసం వచ్చిన వారి నుంచి మేయర్ సీసీ డబ్బు వసూలు చేస్తున్నారని ఆరోపణలు రావడంతో.. సదరు సీసీని.. విధుల నుంచి మేయర్ తప్పించారంటే.. పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా టౌన్‌ప్లానింగ్ అధికారుల పనితీరుపై తీవ్రవిమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణదారుల నుంచి రూ.లక్షలు తీసుకుని చూసీచూడనట్టు వదిలేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం సమీపంలోనే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయానికి సమీపంలోనే రహదారిపై డ్రెయినేజీని ఆక్రమించి దుకాణాల సముదాయాల నిర్మాణం చేపడుతున్నా, టౌన్‌ప్లానింగ్ అధికారులు ఎందుకు పట్టించుకోలేదన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. తహసీల్దార్‌ను, అసిస్టెంట్ సిటీప్లానర్‌ను కూడా అక్రమార్కులు నిలదీసే పరిస్థితులు నెలకొన్నాయి. ఖమ్మంలోని రైల్వే స్టేషన్‌రోడ్డు నుంచి కమాన్‌బజార్‌కు వెళ్లే దారిలో డ్రెయినేజీ పై దుకాణాలు నిర్మిస్తుంటే వాటిని కూల్చేందుకు వెళ్లిన అధికారులకు మంగళవారం చేదు అనుభవం ఎదురైంది. నగరంలో అన్ని అక్రమ నిర్మాణాలను కూలుస్తున్నారా? అని ప్రశ్నించడంతో దుకాణాల కోసం వేసిన షెడ్డును కూల్చకుండా అక్కడి వారు అడ్డుకోవడం గమనార్హం.

టౌన్ ప్లానింగ్ విభాగంలో అధికారులున్నా..

కార్పొరేషన్ టౌన్‌ప్లానింగ్ విభాగంలో గతంలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉండేది. ప్రస్తుతం ఇద్దరు అసిస్టెంట్ సిటీ ప్లానర్లు, ఇద్దరు బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు, ఇద్దరు బిల్డింగ్ సూపర్‌వైజర్లు, ఇంకా ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ఉన్నారు. అయినా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నా పట్టించుకోవడం లేదు. అందినకాడికి తీసుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. కొన్ని ఉదాహరణలు పరిశీలిస్తే....

● ప్రభుత్వ స్థలంలో భవననిర్మాణ అనుమతి కోసం రూ.లక్షలు చేతులు మారినట్టు తెలుస్తోంది.

● నగరంలోని వైరారోడ్డులో ఒక థియేటర్ సమీపంలో నిబంధనలు పాటించకపోయినా ఒక ప్రైవేటు ఆస్పత్రికి అనుమతులు ఇచ్చే విషయంలో పెద్దఎత్తున చేతులు మారినట్టు తెలుస్తోంది.

● మమత రహదారిలో ఒక వాణిజ్య భవనానికి అక్రమంగా అనుమతులు ఇచ్చినట్టు బహిరంగ విమర్శలు వస్తున్నాయి.

● జిల్లా కోర్టు సమీపంలో కేవలం గోడ నిర్మాణానికి అనుమతి తీసుకుని, భారీ ఎత్తున షోరూం నిర్మాణం చేపడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

● మామిళ్లగూడెంలో ఓవిశ్రాంత అధికారి నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన ఇంటి నిర్మాణానికి అనుమతినిచ్చారని విమర్శలున్నాయి.

● ఖమ్మం స్టేషన్‌రోడ్డు నుంచి కమాన్‌బజార్‌కు వెళ్లే దారిలో డ్రెయినేజీ కాలువపై 15దుకాణాల సముదాయాన్ని నిర్మిస్తున్నా చర్యలు తీసుకోలేకపోతున్నారు.

సమస్యల మధ్య ఐటీఐ పరీక్షలు

పేపర్ లీక్ పుకార్లు

పరీక్ష కేంద్రాలను తనిఖీచేసిన విజిలెన్స్ అధికారి



పరీక్షా కేంద్రంలో తనిఖీచేస్తున్న దృశ్యం

ఖమ్మం ఎడ్యుకేషన్: ఖమ్మం జిల్లాలో జరుగుతున్న ఐటీఐ పరీక్షలు గురువారం కూడా విద్యార్థులను నేలపై కూర్చోబెట్టి రాయించారు. సరిపడా బల్లలు సంబంధిత కేంద్రాల్లో లేకపోవడంతో విద్యార్థులు కిందనే కూర్చుని పరీక్షలు రాయాల్సి వచ్చింది. దీంతో వారు అవస్థలుపడ్డారు. ఖమ్మం నగరంలోని మూడు కేంద్రాల్లో ఇదే దుస్థితి నెలకొంది. కాగా ఐటీఐ ఉదయం పూట పరీక్ష పేపర్ లీక్‌అయినట్టు పుకార్లు రావడంతో ఐటీఐ పరీక్షల విజిలెన్స్ అధికారి విజేత సెంటర్లు తనిఖీచేశారు. ఓ కేంద్రం వద్ద ప్రత్యేకంగా కూర్చుని పర్యవేక్షించారు. పరీక్ష పేపర్ లీక్‌వదంతుల్ని నమ్మ వద్దన్నారు. ఎక్కడ కూడా పేపర్ లీక్‌కాలేదని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్ష రాయాలని సూచించారు. ఉదయం 768 మందికి 601 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 167 మంది గైర్హాజరయ్యారన్నారు. మధ్యాహ్నం 339మందికి 239 మంది పరీక్షకు గైర్హాజరయ్యారన్నారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేలా తాము కృషిచేస్తున్నామన్నారు.

కేసీఆర్‌కు గుణపాఠం తప్పదు

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని



సమావేశంలో మాట్లాడుతున్న కూనంనేని సాంబశివరావు

ఖమ్మం అర్బన్: అధికార గర్వంతో విర్రవీగుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రజలు గుణపాఠం చెప్పటం ఖాయమని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఖమ్మంలోని పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యమ పార్టీ నుంచి ఎదిగిన నేత ఉద్యమ పార్టీల పోరాటాలను తప్పుపట్టడం శోచనీయం అన్నారు. ఎల్లకాలం తానే ముఖ్యమంత్రిగా ఉంటానని కలలుకంటున్న ముఖ్య మంత్రి తనకు ఎదురే లేదన్నట్లు ప్రవర్తిస్తున్నారని అన్నారు.. కమ్యూనిస్టులను, తదితర ప్రతిపక్షాలను నోటి కొచ్చినట్లు దూషించటం ఆయన నోటి దురుసుతనానికి అద్దం పడుతోందన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను కించపరిచే విధంగా మాట్లాడటం, కమ్యూనిస్టులను నోటికొచ్చిన భాషతో దూషించటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గత ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు కేసీఆర్ ప్రజలకు అనేక వాగ్దానాలు చేశారని, ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు దాటినా వాటిలో ఏవీ నెరవేర్చలేదని విమర్శించారు. ప్రతీరోజూ ప్రజలను మభ్యపెట్టే విధంగా పాలనసాగిస్తున్నారని ఎద్దేవాచేశారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బాగం హేమంతరావు తదితరులు పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్యం పెంచేందుకే శిక్షణ

టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఆదినారాయణ



సమావేశంలో మాట్లాడుతున్న ఆదినారాయణ

ఖమ్మం అర్బన్: వృత్తినైపుణ్యం పెంపొందింపజేసేందుకే జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, సయ్యద్ ఇస్మాయిల్ అన్నారు.. ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల జర్నలిస్టులతో గురువారం ఖమ్మంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో నిర్వహించిన సమావేశంలో ఆయన వారు మాట్లాడారు. తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 5, 6 తేదీల్లో ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వ హించే శిక్షణ తరగతులను జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో యూనియన్ నాయకులు, నాగేందర్, శ్రీనివాసరాజు, నరసింహారావు, సాంబశివరావు, అన్సారీ పాష, విజేత పాల్గొన్నారు.

ప్రెస్ అకాడమీ చైర్మన్ రాక..

తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ఈనెల 5వ తేదీన ఖమ్మం రానున్నారు.. ఉదయం 11 గంటలకు భక్తరామదాసు కళాక్షేత్రంలో ఏర్పాటైన జర్న లిస్టుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. 6వ తేదీ కూడా ఆయన జర్నలిస్టుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటారు.

మొన్న ఉద్యోగంలో చేరి.. నిన్న మానేశారు..

కారేపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి రాలేమంటున్న వైద్యులు

అవస్థలు పడుతున్న రోగులు

కారేపల్లి: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసేందుకు వైద్యులు ముందుకు రావడంలేదు. ఇటీవల కాలంలో ఆరుగురు వైద్యులు వివిధకారణాలతో కేవలం నెలలు, రోజులు మాత్రమే పనిచేసి వెళ్లిపోతున్నారు. మూడురోజుల క్రితం ఖమ్మం నుంచి బదిలీపై వచ్చిన శ్రీలత అనే వైద్యురాలు జాయిన్‌అయ్యారు. ఇప్పటికే వున్న ఒక్క డాక్టర్ ప్రజలు వైద్యసేవలు అందించలేక సతమతమవుతున్న సమయంలో కొత్తగా డాక్టర్ వస్తున్నారని సిబ్బందితో పాటు మండల ప్రజలు ఎంతో ఆశపడ్డారు. అయితే గతంలో డాక్టర్లు మాదిరిగానే డాక్టర్ శ్రీలత గురువారం నుంచి తాను ఉద్యోగాన్ని మానేస్తున్నట్లు ప్రకటించారని తెలిసింది. ప్రాథమిక వైద్యులు హనుమంతరావుకు ఈమేరకు సమాచారం అందించారని గురువారం విలేకరులకు వెల్లడించారు. మండలంలో ఓపీ ఎక్కువగా ఉండటమే కాకుండా స్థానికంగా ఉంటూ 24గంటలపాటు వైద్యసేవలు చేయాలని ప్రజల డిమాండ్ చేస్తుండటంతో వైద్యులు ఇక్కడకు వచ్చేందుకు అసక్తి చూపించడం లేదని తెలిసింది. నిరంతరం పనిఒత్తిడికొ తోడు స్థానికంగా వచ్చే రోగుల సంఖ్య అధికంగా ఉండటం, సదుపాయాల కొరత వంటి వైద్యులను ఇబ్బందికి గురిచేస్తున్నట్లు తెలుస్తోంది.

సాగర్ కాల్వల ఆధునికీకరణ పూర్తి

కల్లూరు ఎన్నెస్పీ ఈఈ నరసింహారావు



మాట్లాడుతున్న ఈఈ నర్సింహారావు

కల్లూరు: ఎన్నెస్పీ కల్లూరు డివిజన్ పరిధిలో ప్రపంచ బ్యాంకు నిధులతో చేపట్టిన ప్రత్యేక ప్యాకేజీ(ఆధునికీకరణ) పనులు ఈ ఏడాది సీజన్‌లో పూర్తయ్యాయని స్థానిక ఈఈ ఎస్‌వీవీఎస్.నరసింహారావు తెలిపారు. తన కార్యాలయంలో గురువారం 'ఆంధ్రజ్యోతి'తో ఆయన మాట్లాడారు. ఈ డివిజన్ పరిధిలో ప్రపంచ బ్యాంకు నిధులతో సాగర్ ఎడమ కాలువ (ప్రధాన) పరిధిలో 7వ ప్యాకేజ్‌లో రూ.65కోట్లు మధిర బ్రాంచ్ కాలువ పరిధిలో 17వ ప్యాకేజ్‌లో రూ.30కోట్ల అంచనాతో సాగర్ కాలువలపై పూర్తిస్థాయిలో ఆధునికీకరణ పనులు చేసినట్లు వివరించారు. కాల్వల్లో పూడికతీత, కట్టలు పటిష్ట పరచడం, డ్రాప్‌వాల్స్, యూటీయూ, షట్టర్లు, కాల్వలోపల అవసరమైన చోట అడుగుభాగం కాంక్రిట్ పనులు, సీసీ లైనింగ్ పనులు తదితర పనులు చేసినట్లు వివరించారు. పనులు పూర్తయినందున సాగర్‌ప్రాజెక్ట్ డ్యామ్ నుంచి(కాల్వపై ఎగువ భాగం)వ్యవసాయ సీజన్‌లో నీటి విడుదల సరఫరాకు గాను అనువైన విధంగా డిజైన్ ప్రకారం కాలువ చివరి భూములకు నిరంతరాయంగా నీటిసరఫరా జరుగుతుందన్నారు. ఈడివిజన్ పరిధిలో ప్రధాన కాలువప్పె(కప్పల బంధం సమీపాన)నిపుణుల కమిటీ సిఫార్సు మేరకు కాలువపై 69కిలోమీటరు నుంచి 71వ కిలోమీటర్ పొడవు వరకు బలహీనపడిన కాలువకట్టల ఇరువైపులా పై భాగాన 3మీటర్ల లోతు వరకు జారిపోతున్న మట్టిని తొలగించి, దాని స్థానంలో పటిష్టమైన గ్రావెల్ పర్చి పటిష్ట పరిచే పనులు చేసినట్లు ఈఈ వివరించారు. కాలువ లోపలి భాగం పొడవునా అదే ప్రదేశంలో సీసీ లైనింగ్ పనులు కూడా చేశామని, ఈ నెలాఖరు లోగా 90శాతం పనులు పూర్తికావచ్చని పేర్కొన్నారు. కల్లూరు పెద్ద చెరువులోకి సాగర్ నీటిని మళ్లించేందుకు గాను అనువైన విధంగా తూము విస్తరణకు రూ.35 లక్షలు మంజూరయ్యాయని టెండరు దశలో ఉన్నాయని ఈఈ తెలిపారు.

రేషన్‌బియ్యం పట్టివేత

బోనకల్: మండలంలోని లక్ష్మీపురం, గార్లపాడు గ్రామాలలో గురువారం రేషన్‌బియ్యం కొనుగోలు చేస్తున్న నలుగురు వ్యక్తులను రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. ఇంటింటికి తిరిగి కార్డుదారుల నుండి కిలో రూ.6కు కొనుగోలు చేస్తుండటంతో గ్రామస్థులు అధికారులకు సమాచారం ఇచ్చారు. దింతో ఆర్ఐ భాస్కర్, సివిల్ సప్లయ్ డీటీ మురళికృష్ణ కొనుగోలు చేసిన మూడు క్వింటాళ్ల రేషన్‌బియ్యాన్ని స్వాధీనం చేసుకొని డీలర్‌కు అప్పగించారు. ఈ సంఘటనలో మురళి, సైదా,వలీ, షాజహాన్, నాగేశ్వరావులపై 6ఎ కేసు నమోదు చేసి ద్విచక్ర వాహనాలను సీజ్ చేసారు.

సినిమాలు

మధిర

● శాంతి	ఫిదా
● శ్రీలక్ష్మీ శ్రీనివాస	గౌతమ్‌నంద
● వాసవి	మాయామాల్

ఇంటర్వ్యూ



హరితహారంలో ప్రజలను భాగస్వాములు చేస్తున్నాం

● నవాబ్ పాషా: ఎంపీడీవో

చింతకాని: హరితహారంలో ప్రజలను భాగస్వాములుగా చేసి మొక్కలు నాటిస్తున్నామని ఎంపీడీవో నవాబ్‌పాషా అన్నారు. గురువారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు.

ఆంధ్రజ్యోతి: ఎన్ని మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఎంపీడీవో: మండలంలో మొత్తం 3.25వేల మొక్కలు నాటాలని లక్ష్యం. ప్రస్తుతం ఇప్పటివరకు అన్ని గ్రామాలలో 1.75వేలు మొక్కలు నాటాం. వర్షాలు లేకపోవడంతో ప్రస్తుతం పొలం గట్ల వెంట,ప్లాంట్‌లలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాం.

ఆంధ్రజ్యోతి: మొక్కల పెంపకంపై రైతులకు అవగాహన కల్పించారా?

ఎంపీడీవో: కార్యదర్శులు, ఫీల్డ్‌అసిస్టెంట్ల ద్వారా రైతులకు అవగాహన కల్పించాం. మొక్కల పెంపకంపై అసక్తి ఉన్న రైతులకు ఇష్టం ఉన్న మొక్కలను పంపిణీ చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: రైతులకు ఎన్ని రకాల మొక్కలు ఇచ్చారు?

ఎంపీడీవో: కరివేపాకు,సూబాబుల్, మల్బ్‌రి వేప,మామిడి,టేకు,జామ,నిమ్మ తదితర మొక్కలను ఇచ్చాం.

ఆంధ్రజ్యోతి: రోడ్డుసైడ్ మొక్కలను ఏలా సంరక్షిస్తున్నారు..

ఎంపీడీవో: రోడ్లకు ఇరుపక్కల నాటిన మొక్కల సంరక్షణకు వనసేవక్‌లను నియమించాము. 400 మొక్కలను అతను పెంచితే రూ.200 ఇస్తాం.

నిరుపయోగంగా దోబీఘాట్‌లు

ఇబ్బందుల్లో రజకులు ● పట్టించుకోని అధికారులు

చింతకాని: రజకుల సంక్షేమాన్ని ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువేత్తుతున్నాయి. రజకుల కోసం గత ప్రభుత్వాలు గ్రామాలలో ధోబీఘాట్‌లను నిర్మించింది. వాటి నిర్వాహణను గాలికోదిలేయడంతో ఆయా గ్రామాలలో నిర్మించినదోబీఘాట్‌లు నిరుపయోగంగా మారాయి. మండలంలో లచ్చగూడెం, నాగులవంచ గ్రామాలలో లక్షలు వెచ్చించి ధోబీఘాట్‌లను నిర్మించిన్నప్పటికీ అవి నిరుపయోగంగా మారాయి. నాగులవంచ గ్రామంలో ఊరు చివరన రెడ్డి చెరువు సమీపంలో ధోబీఘాట్‌ను నిర్మించి, అక్కడ ప్రత్యేకంగా గదిని నిర్మించి నీటి సౌకర్యంకోసం విద్యుత్ మోటర్లు ఏర్పాటు చేశారు. నిర్మించిన తొలి దశలో రజకులు ప్రతీ రోజు అక్కడే బట్టలు ఉతకడం, అరబెట్టుకోవడం వంటివి చేశారు. మంచి సౌకర్యవంతంగా ఉన్నట్లు అనందం వ్యక్తం చేశారు. కొద్దిరోజుల్లోనే గుర్తుతెలియని వ్యక్తులు గది తలుపులు పగలుకొట్టి విద్యుత్ మోటర్లు ఎత్తుకేళ్లారు. ఆ విషయమై గ్రామానికి చెందిన రజకులు అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని వాపోయ్యారు. ప్రస్తుతం నీటి సౌకర్యం లేకపోవడంతో ధోబీఘాట్ నిరుపయోగంగా ఉంది. లచ్చగూడెంలోనూ దోబీఘాట్ నిర్మించినా బోరుమోటర్ పాడై పోవడంతో అది నిరుపయోగంగా మారింది. లక్షలు వెచ్చించి నిర్మించిన ధోబీఘాతిట్లు పనికి రాకుండ పోయినా పట్టించుకునే వారే కరువైయ్యాడు. పలు గ్రామాలలో చెరువుల వద్ద నిర్మించిన ధోబీఘాట్లు నీటి సౌకర్యాలు లేక పోవడంతో పనికి రాకుండ పోయ్యాయని రజకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వం అయినా బోరుమోటర్లను ఏర్పాటు చేయాలని మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి దోబీఘాట్లకు మరమ్మతులు నిర్వహించి, విద్యుత్ మోటార్లు ఏర్పాటు చేయాలని రజకులు ముక్తకంఠంతో కోరుతున్నారు.



నాగులవంచలో నీరుపయోగంగా దోబీఘాట్

మరమ్మతులు చేపట్టాలి..

చట్టు వెంకటేశ్వర్లు: రజక జనసేవ సంఘం జిల్లా అధ్యక్షుడు



రజకుల కోసం ప్రభుత్వం నిర్మించిన ధోబీఘాట్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. ప్రభుత్వం స్పందించి వెంటనే దోబీఘాట్‌లకు మరమ్మతులు చేసి నీటిసౌకర్యం కల్పించాలి. మండలంలో నాగులవంచ, లచ్చగూడెం గ్రామాలలో నిర్మించిన దోబీఘాట్లు నిరుపయోగంగా ఉన్నా యి. వాటికి విద్యుత్ మోటార్లు అమర్చాలి.

ప్రభుత్వామే విద్యుత్ బిల్లులు చెల్లించాలి..

కొత్తపల్లి భసవయ్య: సంఘం జిల్లా కార్యదర్శి



ప్రభుత్వం రజకుల కోసం నిర్మించిన దోబీఘాట్లకు ప్రభుత్వం విద్యుత్ మోటర్లు ఏర్పాటు చేసి బిల్లులు చెల్లించి రజకులను ఆదుకోవాలి. మండలంలో సీతంపేట గ్రామంలో గత ప్రభుత్వం దోబీఘాట్‌ను మంజూరు చేసినా ఇప్పటివరకు కనీసం బోరుపాయింట్ కూడ పెట్టలేదు. ఇప్పటికైని నిర్మించాలి.

'సీపీఎం చరిత్రను తెలుసుకోని మాట్లాడితే మంచిది'



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

బోనకల్: సీఎం కేసీఆర్ సీపీఎం చరిత్రను తెలుసుకోని మాట్లాడితే మంచిదని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు వేదగిరి శ్రీనివాసరావు, చింతలచెర్వు కోటేశ్వరావు అన్నారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తులు నా కొడుకులంటూ అసభ్యంగా మాట్లాడటం దారుణమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు పోరాటాలను నిర్వహిస్తున్న ప్రతిపక్షాలను చూసి సీఎం సహనం కోల్పోతున్నారని ఆరోపించారు. తమ నేతలు ప్రజా సమస్యల కోసం సీఎంను కలుద్దామని అపాయింట్‌మెంట్ అడిగితే ఇవ్వని పరిస్థితి దాపురించిందన్నారు. సంస్కారహీనంగా ప్రవర్తిస్తున్న కేసీఆర్‌కు తొందరలోనే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కమ్యూనిస్టులకు కాలం చెల్లిందని ఆరోపించడం దారుణమన్నారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు దొండపాటి నాగేశ్వరావు,జడ్పీటీసీ బాణోతు కొండ, గుగులోతు నరేష్ పాల్గొన్నారు.

'పేదల సంక్షేమమే భట్టి ధ్యేయం'



అంతర్గత రహదారులను పరిశీలిస్తున్న మల్లు నందిని

బోనకల్: పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా మధిర ఎమ్మెల్యే పనిచేస్తున్నారని భట్టీ సతీమణీ మల్లు నందిని తెలిపారు. మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో గురువారం ఆమె అంతర్గత రహదారులను పరిశీలించారు. అంతర్గత రోడ్లు అద్వానంగా ఉన్నందున పలు ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు పిర్యాదు చేశారు. రహదారులకు నిధులు మంజూరు జరిపేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా మల్లు నందిని మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరీని అవలంబిస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ హయంలో ప్రజలందరికీ అభివృద్ధి పథకాలు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాలి దుర్గారావు, తమ్మారపు వెంకటేశ్వర్లు, ఎల్లలమర్రి నాగేశ్వరావు, బందం నాగేశ్వరావు, చెల్ది దనమూర్తి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నడిరోడ్డుపై ఇసుక

● ప్రమాదాల భారీన పడుతున్న వాహనాలు

చింతకాని: ఖమ్మం-బోనకల్ ప్రధాన రహదారిపై గాంధీనగర్ కాలనీ వద్ద గురువారం నడిరోడ్డుపై గుర్తుతెలియని వ్యక్తులు ఇసుక కుప్ప పోయడంతో పలు వాహనాలు రాత్రి సమయంలో ప్రమాదాల భారీన పడుతున్నాయి. డబుల్ బేడ్ రూం ఇళ్ల నిర్మాణాల కోసం చిన్న మండవ మున్నేరు నది నుంచి ఇసుకను రవాణా చేస్తుండగా ఓ ఇసుక ట్రాక్టర్‌కు టైర్ పంచర్ పడడంతో ఆ ట్రాక్టర్ డ్రైవర్ ఇసుకను నిత్యం వందలాది వాహనాలు తిరిగే ఖమ్మం-బోనకల్ ప్రధాన రహదారిపై కుప్పగా పోశాడు. దీంతో రాత్రి సమయంలో ఆ రోడ్డు మీధ ప్రయాణీంచే వాహనదారులు ఇసుక కుప్ప కనబడక ప్రమాదాలకు గురైతున్నారు. నాలుగు ద్వీచక్రవాహనాలు, ఒక స్కార్పియో ప్రమాదానికి గురైయ్యాయి. మరి కొందరు గాయాల పాలైయ్యారు.



రోడ్డుపై ఇసుక కుప్ప పోసిన దృశ్యం
(ఇన్‌సెట్లో) తప్పించబోయి చెట్లలోకి దూసుకుపోయిన వాహనం

వ్యక్తి అదృశ్యం కేసు నమోదు

చింతకాని: మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన షేక్ ఆజీద్(35)అనే వ్యక్తి అదృశ్యం అయిన్నట్లు స్థానిక పోలీసు స్టేషన్‌ల్లో గురువారం కేసు నమొదయ్యింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన అజీద్ టత జూన్ 14న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అన్ని చోట్ల వెతికినా దొరక్క పోవడంతో స్థానిక పోలీసు స్టేషన్‌లో తల్లి మాధర్ భీ ఫిర్యాదు చేశారు. ఎస్ఐ సురేష్ కేసు నమొదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

'సమస్యల పరిష్కారానికి టీఆర్‌ఎస్వీ ఓ వేదిక'

వైరా: విద్యార్థుల సమస్యల పరిష్కారానికి టీఆర్‌ఎస్వీ ఓ వేదికగా ఉందని ఆ సంఘం నాయకులు ప్రకటించారు. వైరాలో గురువారం జరిగిన ఆసంఘ సమావేశంలో నాయకులు ప్రసంగించారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ విద్యారంగాన్ని బలోపేతం చేస్తున్నారని గుర్తుచేశారు. విద్యార్థి సంఘానికి విద్యార్థులు ఆకర్షితులవుతున్నారని, సభ్యత్వ నమోదు కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుతున్నాయని ఈ నేపథ్యంలో ఓర్వలేని విద్యార్థిసంఘాలు విమర్శలు చేస్తున్నాయని ఖండించారు. సమావేశంలో టీఆర్‌ఎస్వీ నాయకులు పాల్గొన్నారు.

సినిమాలు

వైరా- వాసవీ
నక్షత్ర
ఏన్కూరు- లక్ష్మీనరసింహా
గౌతమ్‌నందా

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే మదన్‌లాల్
కొండకొడిమలో గొర్రెల పంపిణీ

వైరా: ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినయోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మదన్‌లాల్ కోరారు. మండలంలోని కొండకొడిమలో గురువారం 40మంది లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రసంగించారు. యాదవుల జీవనోపాధి కోసం జీవాలను ప్రభుత్వం రాయితీపై అందిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆతర్వాత మూడోవిడత హరితహారం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైరా మార్కెట్‌కమిటీ చైర్మన్ బాణోతు నర్సింహారావు, ఎంపీడీవో బి.మల్లీశ్వరి, మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎస్.పండరీబాబు, వైస్ ఎంపీపీ తన్నీరు జ్యోతి, గొర్రెలు, మేకల పెంపకందార్ల సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల మల్లిబాబు, మాజీ సర్పంచ్ కస్తాల నాగకోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి చిట్టిమోతు వెంకటేశ్వర్లు, వైరా సొసైటీ డైరెక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు గొర్రెలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌లాల్

పునరావాసం కింద ముగ్గురికి ఆర్థికసాయం

కాపుసారా తయారీ, విక్రయాలు మానివేసిన వైరా మండలంలోని ముగ్గురికి పునరావాస పథకం కింద ప్రభుత్వం ఆర్థికసహాయాన్ని మంజూరు చేసింది. ఆర్థికసహాయ మంజూరు ఉత్తర్వులను ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే మదన్‌లాల్ లబ్ధిదారులకు అందజేశారు. వైరా బ్రాహ్మణపల్లిలోని మోదుగు వెంకటరమణ, గరికపాడులో కొండా రాణి, గన్నవరంలో కారుమంచి వెంకయ్యకు కిరాణా వ్యాపారం నిమిత్తం ఒక్కొక్కరికి రూ.రెండులక్షల ఆర్థికసహాయాన్ని ప్రభుత్వం మంజూరుచేసింది. మొదటివిడతగా రూ.25వేల సరుకులను కొనుగోలు చేసి అందించారు. నెలతర్వాత ఒక్కొక్కరికి రూ.75వేల విలువైన సరుకులు ఆతర్వాత రెండునెలలకు మిగిలిన రూ.లక్ష సరుకులను ఎక్సైజ్‌శాఖ కొనుగోలు చేసి లబ్ధిదారులకు అందిస్తుంది. ఈ ముగ్గురికి సంబంధించిన కిరాణా వ్యాపారాలను ఎక్సైజ్ అధికారులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ వి.రమ్య, ఎస్‌ఐలు రవి, రాజసమ్మయ్య, వైరా సర్పంచ్ బాణోతు వాలి, వైరా పోలీసు ఎస్‌ఐ ఆంజనేయులు, టీఆర్‌ఎస్ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

బాలవెలుగులో అన్నదానం


అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

వైరా: వైరాలోని బాలవెలుగు పాఠశాలలో గురువారం వేమూరి కనకమ్మ మొదటి వర్ధంతి సందర్భంగా ఆమె కుమారుడు వేమూరి సత్యనారాయణ, మనుమడు అజయ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో చింతమళ్ల చంద్రశేఖర్, కంభంపాటి కోటేశ్వరరావు, రవికుమార్, కరుణాకర్‌రెడ్డి, కొల్లి నాగేశ్వరరావు, నున్నా రామారావు, మట్టూరి కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

వరిపొట్టు ట్రాక్టర్ బోల్తా


వరిపొట్టును తరలిస్తున్న దృశ్యం

కొణిజర్ల: మండల పరిధిలోని తనికెళ్ల సమీపంలో ప్రధానరహదారి పై ఖమ్మం వైపు వెళ్తున్న వరిపొట్టులోడు ట్రాక్టర్ గురువారం బోల్తాపడింది. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎస్‌ఐ రాసూరి కృష్ణ జేసీపీ, పొక్లేన్ తెచ్చి వరిపొట్టును రోడ్డుపై నుంచి తొలగించారు. ట్రాఫిక్ క్లీయర్ అయింది. లోడులు వేసుకొని రోడ్డుమొత్తం ఆక్రమించుకొని వరిపొట్టులోడులు రావడంతో ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లోడుల వలన ఇబ్బందులు కలుగుతున్నాయని తెలుపుతున్నారు.

గుట్కా ప్యాకెట్లు పట్టివేత

వైరా: వైరాలోని కూరగాయల మార్కెట్ రోడ్డులో ఓ దుకాణంలో విక్రయిస్తున్న 875గుట్కా ప్యాకెట్లను ఎస్‌ఐ ఆంజనేయులు గురువారం పట్టుకున్నారు. సమాచారం మేరకు ఎస్‌ఐ దుకాణంపై దాడిచేశారు. ఆసమయంలో విక్రయానికి సిద్ధంగా ఉన్న దాదాపు రూ.ఏడున్నర వేల విలువైన 875గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. గుట్కా ప్యాకెట్లు అక్రమంగా కల్గి ఉన్న వ్యాపారి సత్యనారాయణను పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వీడాలి: ఎన్డీ

కొణిజర్ల: విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వీడి రైతులకు అందుబాటులో ఉండాలని, సీపీఐ(ఎంఎల్)న్యూడెమెక్రసీ వైరా సబ్‌డివిజన్ కార్యదర్శి షేక్ ఖాసీం డిమాండ్ చేశారు. గురువారం గుబ్బగుర్తి విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ఆయా గ్రామాల రైతులు ఆందోళన నిర్వహించారు. విద్యుత్ కనెక్షన్‌లు కోసం రైతుల నుంచి ఇస్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, కనెక్షన్‌లు కోసం నెలలు తరబడి ఎదురుచూస్తున్న ఇవ్వడంలేదని ఆరోపించారు. రైతులకు త్రీఫేజ్ విద్యుత్‌ను ఇవ్వాలని, ఎండుతున్న పంటలను కాపాడాలని కోరారు.

సమస్యలపై ఎస్‌ఎఫ్‌ఐ ఆందోళ

● వైరా, కారేపల్లిలో విద్యార్థుల ర్యాలీ, ధర్నా● కలెక్టర్‌కు వినతి

వైరా: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్‌ఎఫ్‌ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం వైరాలో పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శన, తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. విద్యారంగ సమస్యల పరిష్కారంలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం విఫలమైందని, సమస్యలు పరిష్కరించలేని పార్టీకి విద్యార్థి సంఘం ఎందుకని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి టి.నాగరాజు ప్రశ్నించారు. వైరా తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించిన సమయంలో అక్కడకు చేరుకున్న కలెక్టర్ లోకేష్‌కుమార్‌కు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఒక వినతిపత్రం సమర్పించారు. టీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు దాటినా కనీసం పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజురియంబర్స్‌మెంట్ రూ.5638కోట్లు విడుదల చేయటంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. వైరాలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు షేక్.రఫీ, ప్రేమ్, సాయి, షాకీర్, అనిల్, నాగరాజు, రవితేజ, రేణుక, సంధ్య, రమ్య పాల్గొన్నారు.

కారేపల్లి: ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలపై గురువారం ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలోత విద్యార్థులు ఆందోళన నిర్వహించారు. ప్రాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు కావస్తున్న విద్యార్థులకు సరైనా పాఠ్యపుస్తకాలు అందలేదన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలు తీవ్రం చేస్తామన్నారు. ఈసందర్బంగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.


వైరా రెవెన్యూ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థులు

గొప్పవ్యక్తిత్వం గలవ్యక్తి రామలక్ష్మణులు : ఎమ్మెల్యే


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌లాల్

కొణిజర్ల: ప్రజల్లో సుస్థిరస్థానాన్ని సంపాదించుకున్న మంచివ్యక్తి కమటాల రామలక్ష్మణులు అని వైరా ఎమ్మెల్యే మదన్‌లాల్ కొనియాడారు. గరువారం మండల పరిధిలోని తుమ్మలపల్లిలో రామలక్ష్మణులు దశదిశకర్మకు ఎమ్మెల్యే హజరై సంస్మరణ సభలో మాట్లాడారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఐతం సత్యం, వడ్తా రాములూనాయక్, వైరా మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ సూరంపల్లి రామారావు, సీపీఐ రాష్ట్రనాయకులు టీవీ చౌదరి, టీడీపీ జిల్లా ప్రధానకార్యదర్శి గాజుల కృష్ణమూర్తి, గ్రామ సర్పంచ్ బానోతు రవి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

వైరాలో తల్లిపాల వారోత్సవాలు

వైరా: కల్తీ లేని ఆహారం తల్లి పాలు అని, మురిపాలకన్నా ముర్రుపాలు మిన్నా అనే నినాదంతో గురువారం మండలంలోని పలు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. వైరాలోని ఎనిమిదోవ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీ, బాలింత మహిళలతో అవగాహన సమావేశం నిర్వహించారు. అనంతరం ర్యాలీ చేశారు. జడ్పీటీసీ సభ్యురాలు బొర్రా ఉమాదేవి చంటిపిల్లను ఎత్తుకొని ఈ ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మధిర ఐసీడీఎస్ ఏసీడీపీవో కె.సంధ్యాకుమారి, సూపర్‌వైజర్ వెంకటరమణ, అంగన్‌వాడీ టీచర్లు పి.అనిత, షేక్.పాతిమాబేగం, వి.పద్మ, టి.రమాదేవి పాల్గొన్నారు. గొల్లపూడిలో కూడా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. సూపర్‌వైజర్ పి.మాలతి, సర్పంచ్ ముత్తారపు కళావతి, ఎంపీటీసీ సభ్యురాలు బంకా లేయమ్మ, ఏఎన్‌ఎం రాధాకుమారి, అంగన్‌వాడీ టీచర్లు ఎన్.శ్రీదేవి, ఎం.పద్మ, మనోజ పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

హామీలు అమలుచేయాలి

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

వైరా: ప్రభుత్వం ఇచ్చిన వాగ్ధానాలు అమలుచేయాలని కోరుతూ గురువారం వైరా తహసీల్దార్ కార్యాలయంలో కలెక్టర్ లోకేష్‌కుమార్‌కు తెలంగాణ సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు ఒక వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎంబీసీ, మైనార్టీలు నూటికి 93శాతంగా ఉన్నారని తరతరాలుగా సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతికపరంగా అణచివేతకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రిజర్వేషన్లు వెంటనే పెంచాలని, బీసీ జనాభా వివరాలు ప్రకటించాలని దాదాపు 17కోర్కెలతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఆవేదిక నాయకులు బొంతు రాంబాబు, నంద్రు పద్మారావు, మేరుగు కృష్ణ, కురుగుంట్ల శ్రీనివాసరావు, కారుమంచి జయరావు, ఎదుళ్ల పుల్లయ్య, సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు పాల్గొన్నారు.

What is Composite Cash Credit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **Legislative and regulatory changes made over the last 18 months had created an enabling and supportive operational environment for ARCs and for takeover of stressed assets by PE firms/special situation funds. In the abbreviation ARC, the letter A stands for what?**
a) Asset (ARC: Asset Reconstruction Company)
b) Art c) Aspect d) Atlas e) Actpr
2. **As per Foreign Exchange Regulations, NRIs may invest in which of the following, in of an Indian company under Foreign Direct Investment (FDI) Scheme, subject to the terms and conditions specified in Schedule 1?**
a) Company Shares
b) Compulsorily Convertible Preference Shares (CCPS)
c) Compulsorily Convertible Debentures (CCDs)
d) Warrants/ partly paid up shares
e) All the above
3. **The Social Security Scheme namely, AamAadmiBimaYojana (AABY) caters to unorganised sector persons under 48 various vocational groups. Who are such persons / workers?**
a) Beedi Workers b) Brick Kiln Workers,
c) Rickshaw Pullers d) Auto Drivers etc.
e) All the above
4. **What are the benefits available to all the RuPay ATM-cum-debit cardholders?**
a) All RuPay ATM-cum-debit cardholders are presently eligible for accidental death and permanent disability insurance cover.
b) RuPay Classic cardholders are eligible for cover of Rs.1 lakh, whereas RuPay Premium cardholders are eligible for cover of Rs.2 lakh.
c) Insurance premium is paid by the National Payments Corporation of India
d) All the above e) None of these
5. **Supervisory Colleges have been setup for which of the following Scheduled Commercial Banks which have sizeable international presence?**
a) State Bank of India, ICICI Bank Ltd.,
b) Bank of India, Bank of Baroda,
c) Axis Bank Ltd.
d) Punjab National Bank
e) All the above six banks
6. **With which bank Long Term Rural Credit Fund (LTRCF), was created with effect from 2014-15, in order to provide long term refinance to Cooperative banks and RRBs to meet the long term inve stment credit lending in agriculture, con tributed out of shortfall in achievement of Priority Sector Lending (PSL) targets by Scheduled Commercial Banks?**
NABARD
a) NABARD b) NHB c) LIC
d) HDFC e) ICICI
7. **If any bank branch observes Monday as weekly off, that bank branch shall stay open on Monday, July 31, 2017, as it is the last date for payment of crop insurance premium. In order to facilitate collection of insurance premiums on crops. From whom crop insurance premiums are collected?**
a) Farmers b) Tailors c) Traitors
d) Tutors e) Cheaters
8. **The Monetary Policy Committee (MPC) scheduled to meet on August 1 and 2, 2017 for ________ the Monetary Policy Statement for 2017-18.**
a) Third Bi-monthly b) Fourth bi-monthly
c) Fifth bi-monthly d) Sixth bi-monthly
e) None of these
9. **'Bank charges' printed in the bank pass book, would give details about which of the following?**
a) Nature of the charges - fee/commission/fine/ penalty etc.
b) Reasons for the charges, in brief - e.g. return of cheque (number), commission/ fee on draft issued /remittance (draft number), cheque collection charge (number),
c) Charges for issuance of cheque book, SMS alerts, ATM fees, additional cash withdrawals, etc.
d) All the above e) None of these
10. **'Payment to third parties' printed in the bank pass book, should mention which of the following?**
a) Name of the payee
b) Mode - Transfer, clearing, inter-branch, RTGS/ NEFT, cash, cheque (number)
c) Name of the transferee bank, if the payment is made through clearing/inter-branch transaction/ RTGS/NEFT
d) All the above e) None of these
11. **When Reserve Bank of India (RBI) introduced the system of Primary Dealers (PDs) in the Government Securities (G-Sec) Market?**
a) 1935 b) 1995 c) 1949 d) 1980 e) 1969
12. **What are the objectives of the Primary Dealers (PD) system?**
a) To strengthen the infrastructure in G-Sec market
b) Development of underwriting and market making capabilities for G-Sec
c) Improve secondary market trading system
d) To make PDs an effective conduit for open market operations (OMO)
e) All the above
13. **At all times, at least how much of the paid-up share capital of the private sector banks shall be held by resident Indians?**
a) 49% b) 26 % c) 15% d) 25% e) 30%
14. **From all sources viz., Foreign Direct Investment, Foreign Institutional Investors, Non Resident Indians, foreign investment shall not exceed how much of paid-up capital of the private sector bank?**
a) 51% b) 74 % c) 26% d) 49% e) None
15. **Banks normally issue shares in which method?**
a) Public Issues [(i)Initial Public Offer (ii)Further Public Offer]
b) Private Placement (Preferential Issue / Qualified Institutional Placement)
c) Rights Issue d) Bonus Issues
e) All the above methods
16. **"A loan on which the interest rate is fixed for the entire tenor of the loan" is called as what?**
a) Fixed rate loan b) Bank rate loan
c) Repo rate loan
d) Reverse repo rate loan e) None of these
17. **What is "Floating rate loan"?**
a) A loan on which interest rate does not remain fixed during the tenor of the loan.
b) It is for a boat c) It is for a ship
d) It is for bus e) None of these
18. **What is "Term loan"?**
a) Loan for one day
b) A loan which is repayable after a specified term period
c) Loan for 6 days d) Loan for 10 days
e) None of these
19. **Interest shall be charged on all advances at which period?**
a) Monthly rests b) Half yearly c) Yearly
d) For 5 years e) None of these
20. **From which date all rupee loans sanctioned and credit limits renewed are priced with reference to the Marginal Cost of Funds based Lending Rate (MCLR) which will be the internal benchmark for such purposes?**
a) w.e.f. April 1, 2016 b) 1.1.2015
c) 2014 d) 2013 e) None of these
21. **The MCLR shall comprise, which of the following?**
a) Marginal cost of funds
b) Negative carry on account of CRR
c) Operating costs d) Tenor premium
e) All the above
22. **What is "Bulk Deposit"?**
a) It means Rupees one crore and above for Scheduled Commercial Banks other than Regional Rural banks
b) Rs. 50 lakhs c) Rs.25 lakhs
d) Rs.10 lakhs e) None of these

BANK PO/ CLERKS EXAM SPECIAL

23. **What is "Composite Cash Credit?**
a) It is withdrawal
b) It means a type of loan product having a cash credit limit with a fully savings module designed to take care of farmer's interest
c) It is a mortgage d) It is a pledge
e) None of these
24. **What is "Current Account"?**
a) It means a form of non-interest bearing demand deposit where from withdrawals are allowed any number of times depending upon the balance in the account or up to a particular agreed amount. and shall also be deemed to include other deposit accounts which are neither Savings Deposit nor Term Deposit
b) Only for housewives
c) Only for agriculturist
d) Only for teachers e) None of these
25. **What is "Daily product"?**
a) Production of cotton
b) It means the interest applied on the end of day balance
c) Production of milk
d) Production of rice e) None of these
26. **What is "Demand deposit"?**
a) Cash withdrawal
b) It means a deposit received by the bank, which is withdrawable on demand
c) Money payment d) Fixed deposit
e) None of these
27. **What is "Notice deposit"?**
a) Notice period
b) It means term deposit for specific period but withdrawable on giving at least one complete banking day's notice
c) Keys deposit d) Gold deposit
e) None of these
28. **What is "Scheduled commercial Bank"?**
a) Banks other than co-operatives banks included in second schedule of Reserve Bank of India Act, 1934.
b) Banks mentioned in Constitution of India
c) World Bank d) ADB e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

		9) d	14) b	19) a	24) a
		10) d	15) e	20) a	25) b
1) a	5) e	11) b	16) a	21) e	26) b
2) e	6) a	12) e	17) a	22) a	27) b
3) e	7) a	13) b	18) b	23) b	28) a
4) d	8) a				

ఉద్యోగాలు

మిధాని

హైదరాబాద్, కంచన్‌బాగ్‌లోని మిశ్రధాతు నిగమ్ లిమిటెడ్(మిధాని) - మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్/ డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్/ సీనియర్ మేనేజర్(మెల్ట్ ఆపరేషన్స్) 1, సీనియర్ మేనేజర్/ మేనేజర్/ డిప్యూటీ మేనేజర్(మార్కెటింగ్ - రింగ్ ప్రొడక్ట్స్ 1, డై, టూల్ స్టాక్ 1), డిప్యూటీ జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) 2, సీనియర్ మేనేజర్ (మార్కెటింగ్) 3
వయసు: 45 నుంచి 48 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అడిషనల్ జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) పోస్టులకు 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ + ఎంబిఏ లేదా స్పెషలైజేషన్(మెటీరియల్స్ మేనేజ్‌మెంట్/ ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్/ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్/ సప్లయ్ చెయిన్ మేనేజ్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి. పదిహేడేళ్ల అనుభవం ఉండాలి. డిప్యూటీ జనరల్ మేనేజర్ పోస్టులకు డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు పదమూడేళ్ల అనుభవం ఉండాలి. మిగిలిన పోస్టులన్నింటికీ సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ + నిర్దేశించిన మేర అనుభవం ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
వెబ్‌సైట్: www.midhani.com

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటీస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 120
కర్ణాటకలోని ఖాళీలు: 80
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్స్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
గుజరాత్‌లోని ఖాళీలు: 40
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 9, టర్నర్ 3, ఎలక్ట్రీషియన్ 9, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 2, పాసా 9, వెల్డర్ 2, మెషినిస్ట్ 3
అర్హత: పదోతరగతి/ పన్నెండో తరగతి ఉత్తీర్ణతతోపాటు సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులు ముందుగా www.apprenticeship.gov.in వెబ్‌సైట్లో రిజిస్టర్ చేసుకోవాలి. ఆ తరవాత ఎన్‌పిసిఐఎల్ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: గుజరాత్ పోస్టులకు ఆగస్టు 16, కర్ణాటక పోస్టులకు ఆగస్టు 24
కర్ణాటక చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kaiga Site, Via Karwar, Po- Kaiga, Uttara Kannada - 581400, Karnataka
గుజరాత్ చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kakrapar Gujarat Site, PO - Anumala, Via -Vyara Dt, Tapi - 394651, Gujarat
వెబ్‌సైట్: www.npcil.nic.in/Opportunities

ఎన్‌హెచ్‌డిసిఎల్

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్‌ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 8 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

1. ఉప్పులో కరిగి ఉన్న మలినాలను తొలగించడానికి ఉపయోగపడేది?
ఎ) $CaCO_3$ బి) NaOH
సి) $Ca(OH)_2$ డి) $2nCO_3$

2. పరిశుద్ధమైన ఉప్పును పొందడానికి ఉప్పు ద్రావణంలోకి ఏ వాయువును పంపుతారు?
ఎ) Cl_2 బి) H_2 సి) HCl డి) N_2

3. బ్రైన్ ద్రావణం అంటే ....
ఎ) HCl ద్రావణం బి) క్లోరిన్ జలం
సి) బ్లీచింగ్ పౌడర్ డి) Nacl జల ద్రావణం

4. దూది, కాగితం, సిల్కు మొదలైన వాటిని విరంజనం చేయడానికి ఉపయోగించేది?
ఎ) SO_2 బి) Cl_2 సి) $CaOCl_2$ డి) $COCl_2$

5. టియర్ గ్యాస్ రసాయన ఫార్ములా?
ఎ) $COCl_2$ బి) $CHCl_3$ సి) $CaOCl_2$ డి) Cl_3CCNO_2

6. ఫాస్‌జీన్ రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కార్బోనైల్ క్లోరైడ్
సి) కార్బన్ మోనాక్సైడ్ డి) ఏదీకాదు

7. తడిసిన రంగు పూలను క్లోరిన్ జాడీలో వేస్తే పూలు రంగును కోల్పోతాయి. దానికి కారణం? క్లోరిన్ ఏవిధంగా పనిచేస్తుంది?
ఎ) క్షయకరణి బి) విరంజనకారి
సి) ఉత్ప్రేరకం డి) ఏదీకాదు

8. ఆకుపచ్చ రంగు గల వాయువు?
ఎ) ఫ్లోరిన్ బి) క్లోరిన్ సి) బ్రోమిన్ డి) అయోడిన్

9. ఎముకల్లో ఉండేది?
ఎ) కాల్షియం ఫాస్ఫేట్ బి) కాల్షియం ఫాస్ఫైట్
సి) కాల్షియం హైడ్రాక్సైడ్
డి) కాల్షియం హైపో క్లోరేట్

10. ఫాస్ఫారికామ్లాన్ని దేనితో కలిపి మట్టి పాత్రలో స్వేదనం చెందిస్తే ఫాస్ఫరస్ లభిస్తుంది?
ఎ) O_2 బి) C సి) H_2 డి) సల్ఫర్

11. ఫాస్ఫరస్ ఏ వాసనను కలిగి ఉంటుంది?
ఎ) కుళ్లిన కోడిగుడ్డు బి) ఘాటైన
సి) వెల్లుల్లి డి) అమ్మోనియం

12. ఆకాశంలో మెరుపులు వీర్పడినప్పుడు వాతావరణంలో విడుదలయ్యే వాయువు?
ఎ) O_2 బి) CO_2 సి) N_2O డి) NO

13. గాలిలో నైట్రోజన్ భారశాతం, ఘన పరిమాణాత్మకత శాతాలు?
ఎ) 3/4, 4/5 బి) 1/5, 1/3
సి) 3/2, 4/3 డి) 1/2, 1/3

14. నైట్రోజన్ ఘనీభవన స్థానం?
ఎ) -210.5°C బి) -33°C
సి) 0°C డి) -330°C

15. జింక్, సల్ఫర్‌లను చీకటిలో నెమ్మదిగా వేడి చేసినప్పుడు ఏ రంగు మంట ఇస్తుంది?
ఎ) పసుపు బి) ఆరెంజ్
సి) ఆకుపచ్చ డి) బంగారు రంగు

16. సల్ఫర్ డై ఆక్సైడ్ గాలి కంటే ఎన్ని రెట్లు బరువైనది?
ఎ) 2 1/2 బి) 1 1/2 సి) 1 డి) 2

17. పెట్రోల్ హైడ్రోజనీకరణ ప్రక్రియను కనుగొన్న శాస్త్రవేత్త?
ఎ) హేబర్ బి) బెర్జిలియస్
సి) కావెండిష్ డి) డాల్టన్

18. ప్రయోగశాలలో సులువుగా ఆక్సిజన్ తయారు చేయడానికి వాడే రసాయనం?
ఎ) KCl బి) KNO_3 సి) $Kmno_4$ డి) $K_2Cr_2o_7$

19. సోడియం లోహాన్ని ఆక్సిజన్‌తో మండిస్తే ఏర్పడే జ్వాల వర్ణం?
ఎ) ఎరుపు బి) ఆకుపచ్చ సి) నీలం డి) బంగారం

20. జుట్టును విరంజనం చేయడానికి వాడే ద్రవం?
ఎ) $Kmno_4$ బి) H_2O సి) H_2O_2 డి) D_2O

21. ఉప్పునీటి ద్రావణాన్ని ఏమని అంటారు?
ఎ) బ్రైన్ ద్రావణం బి) కఠిన జలం
సి) భారజలం డి) ఏదీకాదు

22. నీటిని విద్యుత్ విశ్లేషణం చేస్తే వెలువడే ఆక్సిజన్, హైడ్రోజన్ వాయువుల ఘన పరిమాణాల నిష్పత్తి?
ఎ) 1:2 బి) 1:3 సి) 1:1 డి) 2:3

23. కాస్టిక్ సోడా అంటే?
ఎ) సోడియం కార్బోనేట్ బి) సోడియం బైకార్బోనేట్
సి) సోడియం హైడ్రాక్సైడ్ డి) సోడియం క్లోరైడ్

24. లెడ్ పెన్సిల్‌లో ఉండే నల్లని భాగం?
ఎ) లెడ్ బి) గ్రాఫైట్ సి) సీసం డి) జింక్

25. కింది వాటిలో ద్రవరూపంలో ఉండే లోహం?
ఎ) వెండి బి) బంగారం సి) ప్లాటినం డి) పాదరసం

26. కింది వాటిలో వాయువు కానిది?
ఎ) CO_2 బి) SO_2 సి) O_2 డి) Br_2

27. ఉప్పు, కర్పూరంల మిశ్రమాన్ని ఏ పద్ధతి ద్వారా వేరు చేస్తారు?
ఎ) బాష్పీభవనం బి) ద్రవీభవనం
సి) ఉత్పతనం డి) సంఘననం

28. ఘన పరిమాణాత్మకంగా గాలిలో ఎంత ఆక్సిజన్ ఉంటుంది?
ఎ) ఒకటో వంతు బి) రెండో వంతు
సి) ఐదో వంతు డి) నాలుగో వంతు

29. దుక్క ఇనుము లేదా పోత ఇనుములో కార్బన్ శాతం ఎంత?
ఎ) 3.4% బి) 2.0% సి) 8.0% డి) 1.2%

30. పొటాషియం లాటిన్ పేరు?
ఎ) నేట్రియం బి) కాలియం
సి) భాస్వరం డి) గంధకం

31. రుణ ధృవ కిరణాలను కనిపెట్టింది?
ఎ) జె.జె.థామ్సన్ బి) న్యూటన్
సి) జె.చాడ్విక్ డి) సోమర్‌ఫీల్డ్

32. అత్యధికంగా చొచ్చుకొని పోయే కిరణాలు?
ఎ) a - కిరణాలు బి) b - కిరణాలు
సి) g- కిరణాలు డి) ఏదీకాదు

33. ఆహార పదార్థాలను నిల్వ చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) ఎసిటికామ్లం బి) సిట్రికామ్లం
సి) బోరికామ్లం డి) బెంజోయికామ్లం

34. కింది వాటిలో అత్యంత చల్లబరిచిన పదార్థం?
ఎ) పాదరసం బి) ఐస్‌క్రీం సి) టెఫ్లాన్ డి) గ్లాస్

35. సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?
ఎ) సున్నపురాయి బి) కాల్షియం
సి) మెగ్నీషియం డి) అల్యూమినియం

36. మరకతం సాధారణ రంగు?
ఎ) పసుపుపచ్చ బి) ముదురు ఆకుపచ్చ
సి) ప్రష్యన్ నీలం డి) ఊదా రంగు

37. రేడియోథెరపీ పద్ధతిలో కోబాల్ట్-60 ఏ కిరణాలను విడుదల చేస్తుంది?
ఎ) a - కిరణాలు బి) b - కిరణాలు
సి) g- కిరణాలు డి) X - కిరణాలు

38. తెల్ల స్పిరిట్ రసాయన నామం?
ఎ) పెట్రోలియం హైడ్రోకార్బన్‌ల మిశ్రమం
బి) శుభ్రపరచిన ఈథనాల్
సి) సంపూర్ణ ఈథైల్ ఆల్కహాల్
డి) డినేచర్డ్ ఆల్కహాల్

39. భారతదేశంలో ఏ రాష్ట్రం నికోటిన్, పొగాకు కలిగి ఉన్న పదార్థాలను పూర్తిగా నిషేధించింది?
ఎ) హర్యానా బి) ఉత్తరప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్

40. చల్లని నీటితో తీవ్రంగా ప్రతి చర్య జరిపే లోహం?
ఎ) కాల్షియం బి) సోడియం
సి) మెగ్నీషియం డి) పొటాషియం

41. మానవ మూత్రపిండాల్లోని రాళ్లలో కనిపించే ప్రధానమైన రసాయన సమ్మేళనం?
ఎ) యూరికామ్లం బి) కాల్షియం ఆక్సలేట్
సి) కాల్షియం ఆక్సైడ్ డి) కాల్షియం క్లోరైడ్

42. జాతీయ పోషకాహార సంస్థ ఎక్కడుంది?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) హైదరాబాద్ డి) ఢిల్లీ

43. అంటుకోని వంటపాత్రలను దేనితో పూత పూస్తారు?
ఎ) సిలికాన్ బి) పి.వి.సి సి) గ్రాఫైట్ డి) టెఫ్లాన్

44. కింది వాటిలో సులభంగా లభించని లోహం?
ఎ) రేడియం బి) వెండి సి) స్టానియం డి) పాదరసం

45. సున్నపు నీరు రసాయనిక పేరు?
ఎ) కాల్షియం సల్ఫేట్ బి) కాల్షియం హైడ్రాక్సైడ్
సి) కాల్షియం కార్బోనేట్ డి) కాల్షియం ఆక్సైడ్

46. వేసవి ద్రవం అని ఏ మూలకానికి పేరు?
ఎ) గాలియం బి) థాలియం
సి) రేడియం డి) పోలోనియం

47. పెట్రోల్‌కు ప్రతి విస్ఫోటనకారిగా కలిపే పదార్థం?
ఎ) కార్బన్ మోనాక్సైడ్ బి) టెట్రా ఈథైల్‌లెడ్
సి) ఆల్కహాల్ డి) ఏదీకాదు

48. ఎల్‌పిజి లీకేజిని గుర్తించడానికి కలిపే పదార్థం?
ఎ) మిథైల్ లెడ్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథైల్ మెర్కాప్టాన్ డి) క్లోరాల్ హైడ్రేట్

49. కింది వాటిలో అత్యధిక కఠినమైన లోహం?
ఎ) టంగ్‌స్టన్ బి) వెండి సి) ఇత్తడి డి) ఉక్కు

సమాధానాలు

1) సి	8) బి	15) సి	24) బి	33) డి	42) సి	
2) బి	9) ఎ	16) ఎ	25) డి	34) డి	43) డి	
3) డి	10) బి	17) బి	26) డి	35) డి	44) ఎ	
4) సి	11) సి	18) సి	27) సి	36) బి	45) బి	
5) డి	12) డి	19) డి	28) సి	37) సి	46) ఎ	
6) బి	13) ఎ	20) సి	29) ఎ	38) ఎ	47) బి	
7) బి	14) ఎ	21) ఎ	30) బి	39) ఎ	48) సి	
		22) సి	31) ఎ	40) బి	49) ఎ	
		23) సి	32) సి	41) బి		

ఉద్యోగాలు

టిఎంఆర్‌బి


తమిళనాడు మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్- తాత్కాలిక ప్రాతిపదికన కింది విభాగాల్లో **అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 106**

విభాగం: హోమియోపతి **ఖాళీలు:** 4
అర్హత: ఆగస్టు 2 నాటికి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా (ఎఫ్.ఎఫ్/ ఎంఎఫ్/ డిఎఫ్ - హోమియోపతి) లేదా వెస్ట్ బెంగాల్‌లోని ప్రముఖ సంస్థల నుంచి డిప్లొమా లేదా హైదరాబాద్‌లోని బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ వారి డిప్లొమా ఇన్ ఇంటిగ్రేటెడ్ మెడిసిన్(హోమియోపతి) లేదా డిగ్రీ + డిప్లొమా లైసెన్స్ సర్టిఫికెట్ (ఆంధ్రా బోర్డ్ ఫర్ ఆయుర్వేద అండ్ హోమియోపతి, హైదరాబాద్ తదితర సంస్థల నుంచి) లేదా డిప్లొమా(హోమియోపతి మెడిసిన్ అండ్ సర్జరీ) లేదా బిహెచ్ఎంఎస్/ ఎంబిఎస్ తదితర కోర్సులు పూర్తిచేసి ఉండాలి.
విభాగం: ఆయుర్వేద **ఖాళీలు:** 1
అర్హత:హెచ్‌పిఐఎం(ఆయుర్వేద)/జిసిఐఎం (ఆయుర్వేద) / ఎల్ఐఎం/ బిఎఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.
విభాగం: సిద్ధ **ఖాళీలు:** 101
అర్హత: (హెచ్‌పిఐఎం/ జిసిఐఎం/ ఎండి/ బిఐఎం/ ఎల్ఐఎం)(సిద్ధ) లేదా బిఎస్ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.
వయసు: 35 ఏళ్లలోపుండాలి
ఎంపిక: అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్ ద్వారా
అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్: అక్టోబరు 8న
పరీక్ష కేంద్రం: చెన్నై **పరీక్ష ఫీజు:** రూ.750
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
ఆఫ్‌లైన్ ఫీ పేమెంట్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24
వెబ్‌సైట్: www.mrb.tn.gov.in

మద్రాస్ ఫెర్టిలైజర్స్

మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ & డిప్లొమా అప్రెంటిస్‌ల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 89
గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ అప్రెంటిసెస్‌లు
ఖాళీలు: 6
విభాగాలు - ఖాళీలు: కెమికల్ ఇంజనీరింగ్ 5, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ 1 **స్టయిపెండ్:** నెలకు రూ.10,000
అర్హత: బిఇ/ బిటెక్(కెమికల్/ ఎలక్ట్రికల్& ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
టెక్నీషియన్(డిప్లొమా) అప్రెంటీసెస్ ఖాళీలు: 45
విభాగాలు - ఖాళీలు: కెమికల్ 13, మెకానికల్ 20, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ 5, సివిల్ 2, ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఇంజనీరింగ్ 5
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా(కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ సివిల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్& కంట్రోల్ ఇంజనీరింగ్) పూర్తిచేసి ఉండాలి.
డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్ అప్రెంటిసెస్
ఖాళీలు: 18
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్
ట్రేడ్ అప్రెంటీస్‌లు **ఖాళీలు:** 20
ట్రేడ్స్ - ఖాళీలు: ఫిట్టర్ 6, టర్నర్ 1, వెల్డర్ 1, ఎలక్ట్రీషియన్ 4, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 4, రిఫ్రిజిరేటర్ & ఎసి మెకానిక్ 1, మెకానిక్ మోటార్ వెహికిల్ 1, మెకానికల్ డీజిల్ 1, డ్రాఫ్ట్స్‌మన్ మెకానిక్ 1
అర్హత: సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.8630 (డీజిల్ మెకానిక్ ట్రేడ్‌కు మొదటి ఏడాది రూ.7,666) **ట్రైనింగ్:** ఏడాది
అభ్యర్థులు తప్పనిసరిగా www.mhrdnats.gov.in వెబ్‌సైట్లో రిజిస్టరై ఉండాలి. డిగ్రీ/ డిప్లొమా పూర్తిచేసి మూడేళ్లు నిండకూడదు
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 9
దరఖాస్తు హార్డు కాపీ పంపాల్సిన చిరునామా:
The General Manager - P&A, Madras Fertilizers Limited, Post Bag No - 2, Manali, Chennai- 600068
వెబ్‌సైట్: www.madrasfert.nic.in

అడ్మిషన్స్



ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మే షన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: విఎల్ఎస్ఐ& ఎంబెడెడ్ హార్డ్‌వేర్ డిజైన్, ఎలక్ట్రానిక్ సిస్టం డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్
కోర్సు వ్యవధి: 24 వారాలు
అర్హత: బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ
కోర్సు ప్రారంభం: ఆగస్టు 21
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

ఎన్ఎల్ఎస్ఐయు

బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ దూరవిద్యా విభాగం- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్), ఏడాది పీజీ డిప్లొమా(హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా / కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా & సైబర్ ఫోరెన్సిక్స్)
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nis.ac.in

భద్రాద్రి మకుటంలో
మరో అరుదైన రికార్డు

- రాష్ట్రంలో మరోసారి ఏరియా వైద్యశాల ఫస్ట్
- జూలై నెలలో 455 ప్రసవాలు
- తన రికార్డును తనే అధిగమించిన భద్రాద్రి వైద్యశాల



భద్రాచలం: రాష్ట్ర, జాతీయస్థాయిలో పలు మార్లు మెరుగైన వైద్య సేవలందించి ప్రశంసలు, అవార్డులు, రివార్డులు పొందిన భద్రాచలం ఏరియా వైద్యశాల మకుటంలో మరో అరుదైన రికార్డు చేరింది. జూలై నెలలో రాష్ట్రస్థాయిలో భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాల అధిక ప్రసవాలు నిర్వహించడంలో ప్రథమస్థానంలో నిలి చింది. నెలకు 91ప్రసవాలను నిర్వహించాలనే లక్ష్యం ఉండగా భద్రాద్రి ఆసుపత్రి వైద్యులు 455 ప్రసవాలను చేశారు. ఇందులో సాధారణ ప్రస వాలు 234, సిజేరియన్‌లు 221 ఉన్నాయి. గత ఏడాది జూలై నెలలో 300 ప్రసవాలు నిర్వహిం చగా.. 2015లో జూలై నెలలో 248ప్రసవాలు భద్రాచలం వైద్యశాలలో జరిగాయి. 2015 అక్టోబర్‌లో 431 ప్రసవాలను చేసి భద్రాచలం వైద్యశాల అధికారులు రాష్ట్రస్థాయిలో ప్రథమంగా నిలవగా.. 2016 అక్టోబర్‌లో 439ప్రసవాలు చేసి భద్రాద్రి వైద్యాధికారులే రికార్డు సృష్టించారు. తాజాగా మూడోసారి భద్రాద్రి వైద్యశాల 455 ప్రసవాలను నిర్వహించడం విశేషం.

2012-13నుంచి భద్రాచలం వైద్యశాలలో ప్రసవాలు ఇలా...

భద్రాచలం ఏరియా వైద్యశాలలో 2012-13లో 2,528 ప్రసవాలు జరిగాయి. అలాగే 2013-14లో 3,279, 2014-15లో 3,379, 2015-16లో 4,149, 2016-17లో 4,331 ప్రసవాలు నిర్వహించారు. కాగా 2017-18 ఆర్థిక సంవత్సరంలో జూలై నెలవరకు 1,640ప్రసవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా భద్రాచలం ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ఎంవీ కోటిరెడ్డి ఆంధ్రజ్యోతితో మాట్లా డుతూ తమ వైద్యులు, సిబ్బంది సమష్టి కృషితోనే ఈ ఘనతను సాధించినట్లు తెలిపారు. గత వార్షిక సంవత్సరంలో 4,331 ప్రసవాలు చేసి తమ వైద్య శాల రాష్ట్రస్థాయిలోనే ప్రథమంగా నిలిచిందని ఈ ఆర్థిక సంవత్సరంలో సైతం మరోసారి ప్రథమ స్థానంలో నిలుస్తుందని ఆశిస్తున్నామని వెల్లడిం చారు. ఇందుకు సహకరిస్తున్న అధికారులకు, సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



సౌభాగ్యలక్ష్మి.. వరలక్ష్మీ

- నేడు వరలక్ష్మీ వ్రతం
- పూజలకు భక్తుల ఏర్పాట్లు

ఖమ్మం సాంస్కృతికం: సౌభాగ్యం కలకాలం వర్ధిల్లాలనే కోరికతో మహిళలు నిర్వహించే వ్రతం వరలక్ష్మీ వ్రతం. శ్రావణమాసంలో ఈ వ్రతం నిర్వహించడం సంప్రదాయం. ఈ నెలలో అమ్మ వారికి శ్రావణపూజలు చేస్తే తమ సౌభాగ్యం కలకాలం నిలుస్తుందని మహిళల నమ్మకం. దోష శుద్ధికోసం శుద్ధలక్ష్మిని, మోక్షం కోసం మోక్షలక్ష్మిని, జయం కోసం జయలక్ష్మిని, విద్యాప్రాప్తి కోసం సరస్వతీదేవిని, సిరిసంపద, సుఖసంతోషాలకోసం వరలక్ష్మిని పూజిస్తారు.

శ్రావణ పౌర్ణమికి ముందు..

శ్రావణ పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తారు. ఆ రోజు చేయడం కుదరని పక్షంలో శ్రావణమాసంలోని మిగిలిన శుక్రవారాల్లో కూడా చేస్తారు. ఈ వ్రతానికి సంబంధించిన వివరాలు భవిషోత్తర పురాణంలో కన్పిస్తాయి. సాక్షాత్తూ పరమేశ్వరుడే పార్వతీ దేవికి ఈ వ్రతాన్ని ఉపదేశించాడని పురాణోక్తి.

సౌభాగ్య ప్రదాయిని..

స్త్రీలకు ఐదోతనాన్ని ప్రసాదిస్తూ ఆ ఇంట పుత్ర పౌత్రాది సంపదలను కలిగించడమే వరలక్ష్మీ వ్రత లక్ష్యమని శివుడు పార్వతీదేవికి వివరించాడట. ప్రత్యేకించి వరాలను ఇచ్చే దేవత కనుక ఈ వ్రతంలో లక్ష్మీమాతకు వరలక్ష్మీ అన్న పేరొచ్చింది. వ్రతం నాటి రోజు సూర్యోదయానికి ముందే నిద్రలేచి అభ్యంగన స్నానమాచరించాలి. ఆ తర్వాత ఉన్నంతలో మంచి వస్త్రాలను ధరిం చాలి. ఇంట్లో పూజ కోసం నిర్ణయించిన స్థలాన్ని శుభ్రపరిచి వ్రత పీటను అమర్చాలి. బియ్యం పోసి కలశం పెట్టాలి. ఆ కలశం మీద కొబ్బరి కాయ ఉంచుతారు. అన్ని పూజల్లాగే షడో పచారాలు ఉంటాయి. ఈ వ్రతంలో తోర గ్రంధి పూజలు ముఖ్యమైనవి. తొమ్మిది పోగులతో ఉన్న తోరణాన్ని తొమ్మిది మడులు గ్రంథుల్లో వేసి, ఒక్కొక్క గ్రంథిలో ఒక్క పుష్పాన్ని ఉంచి మడి వేయాలి. అలా సిద్ధం చేసిన తోరణం వరలక్ష్మీ అమ్మవారికి ప్రతిరూపం కూడా.

వ్రత కథా విశేషం..

ఈ వ్రతంలో దైవభక్తితోపాటు ఒక సామాజిక అంశం కూడా ప్రస్ఫుటం అవుతుంది. పూర్వం మగధ దేశంలో కుండినం అనే పట్టణం ఉండేది. చారుమతి అనే ఉత్తమ ఇల్లాలు నివసిస్తుండేది. భర్త, అత్తమామలను భక్తితో చూసేది. ఆమె కుటుంబం పేదరికంతో బాధపడు తుండేది. మంచి మార్గంలో నడుచుకునే స్త్రీలంటే లక్ష్మీదేవికి ఎంతో ఇష్టం. అలాంటి వారిని కష్టాల నుంచి గట్టెక్కిస్తూ ఉంటుంది. చారుమతి మంచితనాన్ని గమనించిన వరలక్ష్మీదేవి అనుగ్రహించాలనుకుంది. ఓ రోజు రాత్రి కలలో కన్పించి శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారంనాడు వరలక్ష్మీ వ్రతం చేయమని చెప్పిందట. కలలో అమ్మవారు చెప్పిన విధంగా వ్రతానికి అన్ని ఏర్పాట్లు చేసుకుని చుట్టుపక్కల ముత్తైదువలను పిలిచి వరలక్ష్మీ వ్రతాన్ని జరిపిం చిందట. వ్రతం ముగిసిన తర్వాత అమ్మవారికి ప్రదక్షిణలు చేయగా ఒక్కొక్క ప్రదక్షణ చేస్తున్న ప్పుడు ఆ స్త్రీల శరీరాలకు ఒక్కో బంగారం ఆభరణం వచ్చి చేరిందట. ఈ విధంగా వ్రతం ప్రాచుర్యం పొందింది. నేడు వరలక్ష్మీదేవి వ్రతం జరుపుకొనేందుకు మహిళలు ఏర్పాట్లు చేసుకు న్నారు. ఆలయాల్లో సామూహిక కుంకుమ పూజలు, వ్రతాలు జరిపేందుకు ఏర్పాట్లు చేశారు.



రామాలయంలో పవిత్రాదివాసం

నేడు రామయ్యకు స్నపనం, పవిత్రారోపణం

భద్రాచలం: భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో నిర్వ హిస్తున్న పవిత్రాత్సోవాల్లో భాగంగా గురువారం పవిత్రాదివాసం కార్యక్ర మాన్ని అత్యంత భక్తిప్రపత్తులతో నిర్వహించారు. ఈ సందర్భంగా పవిత్రా లకు అదివాసం చేసి శ్రీ సీతారామచంద్రస్వామిని అందులోకి ఆవాహన గావించి పవిత్రాదివాసం నిర్వహించారు. అంతకుముందు విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, అగ్నిప్రతిష్ఠ, చతుస్థానార్చానం, బింబం, కుంభం, మండలం తదితర కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. సాయంత్రం అనంతరం యాగశాలకు పవిత్రాలను తీసుకొచ్చి పూజలు నిర్వహించారు. బుధవారం రాత్రి పవిత్రోత్సవాలకు అంకురార్పణ గావించగా ఐదు రోజుల పాటు నిర్వహించనున్నారు. శుక్రవారం శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక స్నపనం నిర్వహించి ఆలయంలో ఉండే ధృవమూర్తుల నుంచి ప్రతి దేవతామూర్తికి, ఆలయశిఖరాలకు పవిత్రాలను ధరింపజేస్తారు. కాగా గురు వారం నుంచి నిత్యకల్యాణాలను నిలిపివేశారు. కార్యక్రమాల్లో ఉప ప్రధాన అర్చకులు అమరవాది విజయ గోపాలకృష్ణ మాచార్యులు, ముఖ్య అర్చకులు అమరవాది మురళీకృష్ణమాచార్యులు, అమరవాది శ్రీనివాస రామానుజం, అమరవాది మధుసూదనాచార్యులు, అర్చకులు కందాళ్ల శ్రవణకుమారా చార్యులు, కిరణ్‌కుమారాచార్యులు పాల్గొన్నారు.



పవిత్రాదివాసం నిర్వహిస్తున్న దృశ్యం, హోమం నిర్వహిస్తున్న దృశ్యం

జమలాపురంలో అష్టోత్తర కలశాభిషేకం



అభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

ఎర్రుపాలెం: జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో పవిత్రో త్సవాల్లో భాగంగా రెండోరోజు శ్రావణశుద్ధ ఏకాదశి గురువారం పురస్కరిం చుకొని ప్రధాన ఆలయంతో పాటు ఉప ఆలయాల్లో దేవతామూర్తులకు చక్ర స్నానం నిర్వహించారు. ఆలయ వేద పండితుడు బ్రహ్మశ్రీ కురవి వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రి ప్రధాన అర్చకుడు శ్రీనివాసశర్మ కలశపు తీర్థం బిందెలతో విగ్రహాలను శుద్ధి చేశారు. అనంతరం పలు పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో రమణమూర్తి దంపతులు చైర్మన్ ఉప్పల శివరాం ప్రసాద్ పాలక వర్గ సభ్యులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



రైతు ఇమామ్ తయారు చేసిన డ్రమ్‌సీడర్

డ్రమ్ సీడర్ల తయారీలో దిట్ట

● నైపుణ్యం చూపుతున్న నేలకొండపల్లి రైతు ఇమామ్ ● ఇతర రాష్ట్రాల రైతులకూ అమ్మకం ● జిల్లా ఖ్యాతిని ఇనుమడింప చేస్తున్న ఆదర్శ రైతు

నేలకొండపల్లి: సంప్రదాయ పద్ధతుల్లో వరిసాగు చేయటంలో రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాభావ పరిస్థితులు, నారుమళ్లు పోసుకోవటంలో జాప్యం, కూలీల కొరత తీవ్రంగా ఉండటం, పెట్టుబడులు భారీగా పెరిగిపోవటంతో వరి సాగులో అన్నదాతలు అనేక ఇబ్బందులెదుర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో.. నేలకొండపల్లికి చెందిన యువరైతు షేక్.ఇమామ్ బోరు బావుల్లో ఉపయోగించే కేసింగ్ పైపు సహాయంతో అధునాతనమైన డ్రమ్‌సీడర్, పవర్‌వీడర్లను తయారుచేసి, వరి సాగులో నూతనాధ్యాయానికి తెర తీశాడు. తాను తయారు చేసిన డ్రమ్‌సీడర్లకు మంచి గిరాకీ ఉండటంతో.. వాటిని తెలుగు రాష్ట్రాలతోపాటు కర్నాటక, మహారాష్ట్రలకు చెందిన రైతులకూ అమ్ముతూ ఆదర్శంగా నిలుస్తున్నాడు.

చదివింది ఏడో తరగతే..!

ఇమామ్ పెద్దపెద్ద డిగ్రీలు చదవలేదు. కేవలం 7వ తరగతి వరకే చదువుకున్నాడు. వ్యవసాయ శాఖ ఇచ్చిన డ్రమ్‌సీడర్ పూర్తిస్థాయిలో పనికిరాకపోవటంతో, దాన్ని ఆధునికీకరించి పెద్ద పెద్ద శాస్త్రవేత్తలతోనే 'ఔరా' అనిపిస్తున్నాడు. ఇమామ్‌కు సొంతంగా కేవలం 1.20 కుంటల భూమి మాత్రమే ఉంది. దీంతో.. 10 ఎకరాలు కౌలుకు తీసుకున్నాడు. వ్యవసాయంపై మక్కువతో వరి సాగులో ప్రయోగాలు చేస్తుంటాడు. ఈ నేపథ్యంలో వ్యవసాయ శాఖ ఒక డ్రమ్‌సీడర్‌ను తెచ్చింది. దీనితో పొలంలో కలుపు తీయటం కష్టంగా ఉంది. వ్యవసాయ శాఖ ఇచ్చిన డ్రమ్‌సీడర్‌కు గ్యాప్ కేవలం 20 సె.మీ.మాత్రమే ఉండటంతో పొలంలో కోనోవీడర్ తిరగటం సాధ్యపడలేదు. దీంతో డ్రమ్‌సీడర్‌కు మార్పులు చేయాలన్న ఆలోచనతో తొలుత 25 సె.మీ.పెట్టి డ్రమ్‌సీడర్‌ను తయారుచేశాడు. అది కూడా సంతృప్తిని ఇవ్వక పోవటంతో బోరు బావుల్లో కేసింగ్‌కు ఉపయోగించే పైపుతో 30 సె.మీ.గ్యాప్‌తో మరో డ్రమ్‌సీడర్‌ను తయారు చేసి ఉపయోగించాడు. అంతేగాకుండా.. పవర్‌వీడర్‌ను సైతం తయారు చేసి కలుపుకు ఉపయోగించటంతో మంచి ఫలితాలు వచ్చాయి. ఇమామ్ తయారు చేసిన డ్రమ్‌సీడర్, పవర్‌వీడర్లతో చేస్తున్న వ్యవసాయక్షేత్రాన్ని వ్యవసాయ శాఖాధికారులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు ఇమామ్ తయారుచేసిన డ్రమ్‌సీడర్లకు మంచి ప్రచారం కల్పించారు. దీంతో రైతులు కూడా ఇమామ్ తయారుచేసిన డ్రమ్‌సీడర్ వైపు మొగ్గటంతో మంచి గుర్తింపు వచ్చింది.

అవార్డులు..

శ్రీ వరి సాగులో 2009లో అప్పటి కేంద్ర మంత్రి రేణుకాచౌదరి చేతుల మీదుగా ఉత్తమ రైతు అవార్డును ఇమామ్ అందుకున్నాడు. దేశ వ్యాప్తంగా 2015 సెప్టెంబర్‌లో ఐసీఏఆర్ ఇన్నోవేటివ్ ఫార్మర్స్‌తో ఏర్పాటు చేసిన సదస్సులో కేంద్ర మంత్రి దత్తాత్రేయ చేతుల మీదుగా అవార్డు.

డ్రమ్‌సీడర్లతో ఉపయోగాలు..

- నారు మడి ఏర్పాటు అవసరం లేదు. దీంతో సమయం కలిసి వస్తుంది.
- పెద్ద సంఖ్యలో కూలీల అవసరం ఉండదు.
- విత్తనాలు ఎకరాకు 10 కేజీలు సరిపోతాయి. మామూలుగానైతే ఎకరాకు దాదాపు 30 కేజీలపడతాయి.
- పవర్‌వీడర్ వాడటం వల్ల కలుపు ఖర్చు దాదాపు రూ.వెయ్యి వరకు తగ్గుతుంది.
- సాలుకు, సాలుకు మధ్య 30 సె.మీ నిడివి ఉండటం వల్లమొక్కలకు గాలి, వెలుతురు బాగా అందటంతో వేరు వ్యవస్థ బాగుండి చీడపీడలు తగ్గుతాయి.
- నాటు వేసిన పొలం కంటే డ్రమ్‌సీడర్‌తో వేసిన పొలం దాదాపు 13రోజులు ముందుగా కోతకు వస్తుంది.
- దోమల బారి నుంచి పంటను కాపాడుకోవచ్చు.

మరమ్మతులూ తేలికే..

అవసరమైతే డ్రమ్‌సీడర్ చక్రాలను రెండు సంవత్సరాల కొక్కసారి మార్చుకోవాల్సి ఉంటుంది. చక్రాల బేరింగులు దెబ్బతినడం తప్ప, పెద్ద మరమ్మతులు ఏమీ ఉండవు. అసలు మరమ్మత్తుల అవసరం ఉండదంటాడు ఇమామ్.

దాదాపు 100 వరకు అమ్మాను..

ఇమామ్, డ్రమ్‌సీడర్ రూపకర్త



డ్రమ్‌సీడర్ బాగా పని చేయటం, వ్యవసాయాధికారులు విస్తృత ప్రచారం కల్పించటంతో రైతులు తమకు కూడా కావాలని అడుగుతున్నారు. దీంతో.. డ్రమ్‌సీడర్ల తయారీని చేపట్టా. ఒక డ్రమ్‌సీడర్ తయారు చేయటానికి దాదాపు రూ.8వేల వరకు ఖర్చు వస్తుంది. ఐదు రోజుల వరకు సమయం పడుతుంది. ఇప్పటి వరకు ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర రైతులకు కూడా డ్రమ్‌సీడర్లు చేసిచ్చాను.

● ఆకుపచ్చ సౌందర్యం

కేటీపీఎస్ ఐదో దశలో పచ్చందాలు


చూపరులను ఆకట్టుకుంటున్న పరిసర ప్రాంతాలు

కేటీపీఎస్(పాల్వంచ): విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తూ వేలాదిమంది కార్మిక కుటుంబాలకు జీవనాధారంగా మారిన పాల్వంచలోని కొత్తగూడెం థర్మల్ పవర్‌స్టేషన్ ఐదో దశ పచ్చందాలకు వేదికగా మారింది. కర్మాగారం ఆవరణలో అడుగుపెడితే చాలు మనస్సుకు హాయినిస్తుంది. కర్మాగారంలోని పరిపాలనా విభాగానికివెళ్లే ప్రధాన రహదారికి మధ్యలో డివైడర్‌పై మొక్కలు నాటడంతోపాటు ఇరువైపులా ఉన్న చెట్లు అందాన్ని పంచుతున్నాయి. కర్మాగార నిర్మాణ సమయంలో ఏర్పాటు చేసిన పైలాన్ ప్రదేశంలో రంగురంగుల పూలమొక్కలను ఏర్పాటు చేశారు. ఇంజనీర్ పితామహుడుగా గుర్తింపు పొందిన విశ్వేశ్వరయ్య విగ్రహం ప్రదేశంలో చెట్లు ఔరా.. అనిపిస్తున్నాయి. కూలింగ్ టవర్ సమీపంలో అడవిని తలపించేలా చెట్లు కనిపిస్తున్నాయి. ఇక్కడ గ్రీనరీ కోసం చీఫ్ ఇంజనీర్ రత్నాకర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.



కేటీపీఎస్ ఐదోదశలో పచ్చదనాన్ని పంచుతున్న దృశ్యం







కూలింగ్ టవర్ సమీపంలో పచ్చని చెట్లు



నాగార్జున సాగర్ ఆనకట్ట

● ఆధునిక దేవాలయం

- అన్నదాత ఆత్మబంధువు నాగార్జున సాగర్
- మనిషి చేతులు మలిచిన మహాద్భుతం
- జిల్లా దశను మార్చిన ఎన్నెస్పీ జలాలు
- సాగర్‌నీరు విడుదలై నేటికి 50ఏళ్లు

ఆనంద సాగరం..

22 లక్షల ఎకరాలకు సాగునీరు..! లక్షలాది గ్రామాలకు తాగునీరు..!! వేలాదిమంది అన్నదాతలకు ఆదెరువు..! లక్షలాది మంది కూలీలకు బతుకుదెరువు..!! ఇదీ.. రైతు ఆత్మబంధువు, ఆధునిక దేవాలయమైన నాగార్జున సా గర్ ఘనత. మాటల్లో చెప్పలేని విధంగా మనకు సహకరి స్తూ.. బీడు భూములకు పచ్చని జీవం పోసి, ఆ పచ్చదనా న్నిరైతుల బతుకుల్లో శాశ్వతం చేసిన సాగర్ ప్రారంభమై నేటికి యాభైఏళ్లు..! ఈ సందర్భంగా ఆ మహా జలాశయం గురించి ఓ కథనం...

- ఖమ్మం కలెక్టరేట్

50 ఏళ్ల ప్రస్థానం..

తెలుగు ప్రజల అన్నపూర్ణ... భారతదేశ భాండాగారం.. అన్నదాతల ఆత్మబంధువు.. ఇలా పలు పేర్లతో పిలుచుకునే నాగార్జున సాగర్.. లక్షలాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతోంది. కుడి, ఎడమ కాల్వల ద్వారా ఒకటీరెండు కాదు.. ఏకంగా 22 లక్షల ఎకరాలకు సాగు నీరు, ఎన్నో గ్రామాలకు తాగునీరు అందిస్తూ.. బహుళార్థక సాధక ప్రాజెక్టుగా అలరారుతోంది. ఎడమ కాల్వ పరిధిలో ఉన్న ఖమ్మం, నల్గొండ, కృష్ణా జిల్లాల్లో సుమారు 11 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తోంది. శుక్రవారం నాటికి ఈ ప్రాజెక్టు ప్రారంభమై సరిగ్గా 50ఏళ్లు కావస్తోంది. గలగల పారే కృష్ణవేణి నదీప్రవాహాన్ని సద్వినియోగం చేసుకోవాలనే తలంపుతో 1955 డిసెంబర్ 10న అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఈ ప్రాజెక్టు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. నందికొండ లోయ ప్రాంతాన్ని రాజధానిగా చేసుకొని పాలించిన ఆచార్య నాగార్జునుని పేరును ఈ ప్రాజెక్టుకు పెట్టారు.

మానవ నిర్మితాల్లో మహాద్భుతం..

సాగర్ పనులు 1956 నుంచి ముమ్మరంగా నిర్వహించారు. 1968 నాటికి ప్రాజెక్టు పనులు పూర్తిచేశారు. 1964 నాటికి రేడియల్ క్రస్టుగేట్ల పనులను పూర్తిచేయగా.. 1967 ఆగస్టు 4న కుడి ఎడమ కాలువలకు అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ నీటిని విడుదల చేసి జాతికి అంకితం చేశారు. 22లక్షల ఎకరాలకు సాగునీరు, లక్షలాది గ్రామాలకు తాగునీరు అందిస్తున్న ఈ ప్రాజెక్టు జల విద్యుత్ తెలుగు రాష్ట్రాలకు వెలుగులు ప్రసాదిస్తోంది. సాగర్ జలాశయం నీటితో కుడికాల్వ కింద గుంటూరు ప్రకాశం జిల్లాలో 11లక్షల ఎకరాలు, ఎడమ కాలువ కింద నల్గొండ ఖమ్మం, కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలో 11లక్షల ఎకరాల్లోసాగు, తాగునీటిని అందిస్తూ బహుళార్థక ప్రాజెక్టుగా విరాజిల్లుతోంది. ఈ మహాద్భుత కట్టడం నిర్మించేందుకు 45వేల మంది 12ఏళ్లపాటు శ్రమించారు.



నాడన్నీ బంజర భూములే..!


నాగార్జున సాగర్ జలాలు రావడానికి ముందు జిల్లా స్వరూపమే వేరు. పంటపొలాలన్నీ వర్షాధార పంటలు మాత్రమే పండేవి. ఆనాడు జొన్న, సజ్జ, నువ్వులు, కొర్రలతో పాటు కంది లాంటి ఆరుతడి పంటలను మాత్రమే పండించే వారు. ప్రకృతి కరుణిస్తే పంటలు లేకుంటే కరువు కాటకాలు.. భూములన్నీ మరుభూములుగా వదిలిపెట్టాల్సి వచ్చేది. ఆర్థిక పరిస్థితి దైన్యంగా మారింది. పనులు లేక వ్యవసాయాధారిత కూలీలు దూరప్రాంతాలకు వలసలు వెళ్లాల్సి వచ్చేది. అలాంటి దైన్యపరిస్థితుల్లో ఉన్న రైతాంగానికి నాగార్జున సాగర్ జలాలు... ఊపిరిని పోశాయి. అప్ప టి వరకు నీళ్లలేక సాగునీరు రాక.. పడావుపడిన భూములకు ప్రాణం పోసినట్లైంది.

సాగర్ నీటితో జలసిరి..

జిల్లాలో నాగార్జున సాగర్ డ్యాం నుంచి ఖమ్మం జిల్లా వరకు (మున్నేరు వరకు) 180 కిలోమీటర్ల ప్రధాన ఎడమ కాలువ ఉంది. మున్నేరు ఆక్విడెక్టు నుంచి కృష్ణాజిల్లా నూజివీడు వరకు 117 కిలోమీటర్ల మేర ఈ కాలువను నిర్మించారు. 1967 నుంచి కాలువల నిర్మాణం కొనసాగినా.. 1980 వరకు పూర్తి స్థాయిలో నిర్మిత మయ్యాయి. జిల్లాకు 1983 నుంచి సాగర్ నీళ్లు విడుదలయ్యాయి. సాగర్ జలాల రాకతో జలసిరి సంతరించుకుంది. జిల్లాలో 17 మండలాల్లో 3లక్షల హెక్టార్ల సాగుభూమికి నీళ్లందాయి. ఫలితంగా జిల్లాలో వ్యవసాయరంగానికి ఊతం వచ్చింది. నేలకొండపల్లి, కూసుమంచి, ముదిగొండ, ఖమ్మం రూరల్, ఖమ్మం అర్బన్, కొణిజర్ల, వైరా, ఏన్కూరు, తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, వేంసూరు, ఎర్రుపాలెం, మధిర, బోనకల్, చింతకాని మండలాలకు సాగర్‌జలాలతో సాగు భాగ్యం లభించింది. సుమారు 132 టీఎంసీల నీటిని ఖమ్మం, నల్గొండ, కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలు వినియోగించేందుకు ఈ కాలువను డిజైన్ చేయగా.. జిల్లాలో సాగర్ ఆయకట్టు ప్రాంతంలోని భూములన్నీ సస్యశామలం అయ్యాయి. అప్పటి వరకు జొన్న, సజ్జలు వంటి పం టలకే అవకాశం ఉన్న చేలన్నీ 'వరి' పంటకు అవకాశం లభించింది. జిల్లాలో వరిధాన్యం పండించే స్థాయికి ఎదగడంతో దానికి అనుగుణంగా అన్ని రంగాలూ అభివృద్ధి చెందాయి. వరితో పాటు రైతులు క్రమేణా వాణిజ్యపంటలైన పత్తి, మిర్చి, చెరకు, అపరాలు, పొద్దుతిరుగుడు లాంటి పంటల సాగుపై దృష్టిసారించారు. ఆ పంటల సాగు రైతులకు మ రింత మనోధైర్యాన్ని కల్పించింది. జిల్లాలో వ్యవసాయరంగం మరింత బలపడింది. రైతులు కూడా సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా పరిపుష్టిని సాధించారు. రైతుల కుటుంబాల్లో ఆర్థిక చైతన్యం వెల్లివిరియడంతో తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించి మంచి భవిష్యత్‌ను అందించగలిగారు. దీంతో జిల్లా అనేక రంగాల పరిశ్రమలు, వ్యవసాయరంగ పరిశ్రమలకు ఆలవాలంగా మారింది. మత్స్యశాఖ, పశుగణాభివృద్ధి, ఉద్యానపంటలు, మార్కెట్ సౌకర్యాలు మెరుగుపడ్డాయి. ప్రస్తుతం సాగర్ ఆయకట్టుకింద జిల్లాలో 0.202 మిలియన్ హెక్టార్ల ఉత్పత్తులను అందిస్తున్నట్లు గణాంకాలున్నాయి. ఇలా నాలుగు దశాబ్దాలు గా ఖమ్మం జిల్లా అన్ని రంగాల్లోనూ అగ్రభాగాన నిలిచింది. ప్రస్తుతం పత్తి, మిర్చి పంటల ఎగుమతుల్లో దేశవ్యాప్తంగా ఖమ్మం జిల్లాకు మంచి గుర్తింపు తీసుకొచ్చింది.

దశాబ్దంన్నర కాలంలో ఆరుసార్లు..!

దశాబ్ధన్నర కాలం నుంచి పరిశీలిస్తే ఇప్పటి వరకు తొమ్మిది సాగరు కరువు వచ్చింది. 2002, 2003, 2004, 2012, 2014, 2015 సంవత్సరాల్లో నాగార్జున సాగర్ పరిధిలో కరువు వచ్చింది. సాగునీరు విడుదల చేయలేని స్థితిలో కేవలం తాగునీటిని శ్రీశైలం నుంచి తీసుకుని విడుదల చేయాల్సి వచ్చింది. వరసగా కరువు పరిస్థితులు అధికంగా వస్తుండడంతో రైతులు సాగునీటికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాల్సి వచ్చింది. 2005లో ఉచిత విద్యుత్ పథకం తర్వాత రైతులు సాగర్ ఆయకట్టు కింద స్థిరీకరించినా.. తరచూ కరువు పరిస్థితులను ఎదుర్కోవాల్సి వచ్చింది. అత్యంత దారుణమైన కరువు పరిస్థితులు 2002, 2003, 2004, 2015 సంవత్సరాల్లో కన్పించింది. ఏదిఏమైనా.. అన్నదాతలపాలిటి కల్పతరువు నాగార్జున సాగర్. కలకాలం ఇలాగే రైతుకూలీల మోములో చిరునవ్వులు చిందించాలని, తద్వారా తెలుగు రాష్ట్రాలను సుభిక్షం చేయాలని ఆశిద్దాం...



సాగర్ కాలువ (ఫైల్)

ఆనకట్ట ప్రత్యేకతలు ఇవీ...

- నాగార్జున సాగర్ ఆనకట్ట స్థూల సామర్థ్యం 408.24 టీఎంసీలు
- జీవ సామర్థ్యం 202.24 టీఎంసీలు
- జలాశయం పూర్తినిల్వస్థాయి 590 అడుగులు
- జలాశయం కనిష్ట నిల్వస్థాయి 510 అడుగులు
- ఎడమ కాలువ విస్తీర్ణం 295 కి.మీ
- కుడి కాలువ విస్తీర్ణం 203 కి.మీ
- ఆనకట్ట అడుగుభాగం 287.9అడుగుల నుంచి 327 అడుగుల వెడల్పు ఉంది.
- 4,756 అడుగుల మ్యాసనరీ డ్యాంను 79 బ్లాకులుగా నిర్మించారు. ఈ నిడివిలో ఎడమవైపు నాన్ ఓవర్‌ఫ్లో సెక్షన్ 1394 అడుగులు, కుడివైపున 1812 అడుగులు. రెండువైపులా ఉన్న మొత్తం నాన్ ఓవర్‌ఫ్లో సెక్షన్ల మధ్య 24వ బ్లాకు నుంచి 50వ బ్లాకు వరకు ఓవర్‌ఫ్లో సెక్షన్ నిడివి 1550 అడుగులుగా ఉంది.
- 44 అడుగుల సైజుతో 26 రేడియల్ క్రస్టుగేట్లు జలాశయం మట్టం 546 అడుగలుపైన అమర్చారు.
- కృష్ణానదికి భారీగా వరదనీరు వచ్చినప్పుడు ఈ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తారు.
- 11.70ల క్షల క్యూసెక్కుల వరద నీటిని స్పిల్‌వే మీదుగా విడుదలకు వీలుంటుంది.
- స్పిల్‌వే 546 అడుగుల స్థాయి నుంచి దిగువన 240 అడుగుల స్థాయిలో ఉన్న బకెట్ పోర్షన్‌లోకి పడిన నీరు స్కైజంప్ అవుతుంది.
- రేడియల్ క్రస్టుగేట్ల అమరిక ప్రముఖ ఇంజనీర్ కేఎల్ రావు పర్యవేక్షలో జరిగింది.

డ్యాం నిర్మాణంలో పాల్గొన్న ఇంజనీర్లు..

- మెదట సర్వే చేసిన ఇంజనీర్ అలీనవాజ్ జంగ్
- మెదటి చీఫ్ ఇంజనీర్ జాఫర్‌అలీ
- నిర్మాణం పూర్తిచేసిన చీఫ్ ఇంజనీర్ ఎపీ రంగనాథ స్వామి
- నిర్మాణంలో సలహాదారుడు డాక్టర్ కేఎల్ రావు

వీధి బాలల పాఠశాలలో నాన్ టీచింగ్ స్టాఫ్ కోసం నేడు ఇంటర్వ్యూలు

ఎడ్యుకేషన్: నగరంలోని పట్టణప్రాంత వీధిబాలల పాఠశాలలో నాన్‌టీచింగ్ స్టాఫ్ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు అర్బన్ ఎంఈవో శ్రీనివాస్ తెలిపారు. అభ్యర్థులు ఉదయం పదిగంటలకు నగరంలోని ఎమ్మార్సీ భవన్‌లో జరిగే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని తెలిపారు.

తల్లిపాలు అమృతం కన్నా మిన్న

అందరి సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్




గర్భిణులకు పూలు, పండ్లు అందజేస్తున్న ఎమ్మెల్యే అజయ్‌కుమార్, రూపాయి నల్లాను ప్రారంభిస్తున్న దృశ్యం

కమాన్‌బజార్: తల్లిపాలు అమృతం కంటే మిన్న అని ఎమ్మెల్యే అజయ్‌కుమార్ అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గురువారం నగరంలోని 16వ డివిజన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తోందని, ఈ పౌష్టికాహారం పిల్లల ఎదుగుదలకు ఎంతో ఉపయోగమని అన్నారు. ప్రసవమైన వెంటనే బాలింతలకు కేసీఆర్ కిటన్లు అందిస్తోందన్నారు. బిడ్డ పుట్టినప్పటి నుంచి పీజీ చదివే వరకు ప్రభుత్వమే అన్ని రకాలుగా సహాయం అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పాపాలాల్, కార్పొరేటర్లు కమర్తపు మురళీ, పగడాల నాగరాజు, నాయకులు తాజుద్దీన్, రెహ్మాన్, విజయ్‌కుమార్, ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఇంటికి తాగునీరందించడమే లక్ష్యం

మయూరిసెంటర్: రాష్ట్రంలో ప్రతీ ఇంటికి రూపాయికే తాగునీటి నల్లా ఏర్పాటు చేసి ప్రజల అవసరాలను తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్, మేయర్ పాపాలాల్ అన్నారు రూపాయికే నల్లా కార్యక్రమాన్ని గురువారం నగరంలో ఆరుచోట్ల, 24గంటల నీటినల్లాలను 27వడివిజన్ రేవతీసెంటర్‌లో వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు. మిషన్‌భగీరథ ద్వారా ప్రతీ రోజు తాగునీరు అందించేందుకు కార్యాచరణ పూర్తి చేసి పైపులైన్ పనులు కూడా పూర్తవుతున్నాయని అన్నారు. నగరంలో ముఖ్యమైన ప్రాంతాల్లో 24గంటల తాగునీరు ఇచ్చేవిధంగా వీధినల్లాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. అర్హులైన వారు రూపాయి నల్లా కనెక్షన్‌కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బుర్రి కృష్ణవేణి, ఎస్సీసెల్ అధ్యక్షుడు హెచ్చు ప్రసాద్, జె.వెంకటేశ్వర్లు, వినయ్‌కుమార్, శివ, ఏఈ రంగారావు, రాధ, గంగాధర్, నాగమణి కిరణ్, రాజు, నాగరాజు పాల్గొన్నారు.

హరితహారాన్ని ఉద్యమంలా నిర్వహించాలి

బైపాస్‌రోడ్డు: హరితహారం కార్యక్రమాన్ని ఉద్యమంలా నిర్వహించాలని ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్, మేయర్ పాపాలాల్ అన్నారు. నగరంలోని 25వ డివిజన్ గోర్కీ స్కూల్ రోడ్డులో గురువారం నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో వారు పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్ని చెట్లు నాటితే పర్యావరణం అంత ఆహ్లాదంగా మారుతుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బత్తుల మురళీ, కార్పొరేటర్లు మచ్చా నరేందర్, పగడాల నాగరాజు, నాయకులు సత్యనారాయణ, సుదర్శన్‌రావు, హెచ్చు ప్రసాద్, దయాకర్, శేషు, కొల్లు పద్మ పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే పువ్వాడ అజయ్, మేయర్ పాపాలాల్

అథ్లెటిక్స్‌లో ఎస్‌బిఐటీ

విద్యార్థికి గోల్డ్‌మెడల్

చర్చికాంపౌండ్: చదువుతోపాటు క్రీడల్లోనూ తమ విద్యార్థులు ప్రతిభ చూపుతున్నారని ఎస్‌బిఐటీ సెక్రటరీ, కరస్పాండెంట్ చింతనిప్పు లాలయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాస్థాయి అథ్లెటిక్స్‌లో తమ కళాశాల డిప్లొమా సెకండియర్ విద్యార్థి పి. జయసూర్య గోల్డ్‌మెడల్ సాధించారని పేర్కొన్నారు. ఈ నెల 2న కొత్తగూడెంలో జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ మీట్‌లో 100 మీ. పరుగుపందెంలో గోల్డ్‌మెడల్ సాధించారని, 1300ల మంది క్రీడాకారులకు 54 క్రీడాంశాల్లో పోటీలను నిర్వహించారని పేర్కొన్నారు.

'కమ్యూనిస్టుల జోలికొస్తే కాలగర్భంలో కలిసిపోతారు'

అర్బన్: అధికారం నిలుపుకునేందుకు కమ్యూనిస్టులను విమర్శిస్తున్న కేసీఆర్ కాలగర్భంలో కలిసి పోవడం ఖాయమని సీపీఐ నగర సమితి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కమ్యూనిస్టులను పూటైన పదజాలంతో దూషించడాన్ని ఖండిస్తూ గురువారం నగరంలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. తొలుత సీపీఐ నగర సమితి కార్యదర్శి జానిమియా ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుంచి ప్రదర్శనగా బైపాస్ రోడ్డుకు చేరుకుని అక్కడ సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిరంకుశంగా వ్యవహరిస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు రానున్న ఎన్నికల్లో గుణపాఠం చెప్పటం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మహ్మద్ సలాం, తాటి వెంకటేశ్వర్లు, మేకల శ్రీనివాసరావు పాల్గొన్నారు.



సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

నిందితుల రిమాండ్

క్రైం: వ్యక్తి ఆత్మహత్యకు కారణమయ్యారన్న ఆరోపణలతో ఇద్దరిని టుటౌన్ పోలీసులు గురువారం కోర్టులో రిమాండ్ చేశారు. నగరంలోని రస్తోగినగర్‌కు చెందిన తాటికొండ సుధాకర్ గత నెల 26న ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషయం విదితమే. సుధాకర్ భార్య మరో వ్యక్తితో వివాహేతర సంబంధం కొనసాగిస్తోందని, ఆమె ఆ వ్యక్తితో కలిసి వేధించడం వల్లే తన కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడని సుధాకర్ తల్లి రత్తమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టిన పోలీసులు నిందితులను ఇద్దరినీ గురువారం కోర్టులో రిమాండ్ చేశారు.

రేపు టీఆర్ఎస్ బీసీ సెల్ ఆత్మీయ సమ్మేళనం



మాట్లాడుతున్న బీసీ సెల్ నాయకులు

బైపాస్‌రోడ్: నగరంలోని 2, 3 డివిజన్లలో టీఆర్ఎస్ బీసీ సెల్ ఆత్మీయ సమ్మేళనం శనివారం నిర్వహిస్తున్నట్లు బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి మాటేటి రామారావు తెలిపారు. నగరంలోని టీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో గురువారం జరిగిన బీసీసెల్ నగర కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. రేపు ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే అజయ్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరశురాం, సత్రాల శ్రీను, విశ్వనాగాచారి, వెంకటాచారి, సుబ్బారావు, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ

బైపాస్‌రోడ్డు: నగరంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో గురువారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 'హలో బీసీ, చలో ఢిల్లీ' పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఇన్‌చార్జ్ మధుగౌడ్ మాట్లాడారు. పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 6, 7, 8, 9 తేదీల్లో ఢిల్లీలో 'బీసీల లొల్లి' కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్, నవీన్, పాపారావు, సాయి, శ్రావణ్, రామకృష్ణ పాల్గొన్నారు.

సినిమాలు

● ఆదిత్య	జబ్ హ్యారీమెట్ సేజల్
● వినోద	ఫిదా
● సుందర్‌మ్యాక్స్	నక్షత్రం
● నర్తకి	దర్శకుడు
● తిరుమల	గౌతమ్‌నంద
● కిన్నెరసాని	బుర్రారెడ్డిపల్లి బ్రేకింగ్ న్యూస్
● శ్రీనివాస	నిన్నుకోరి

బస్సుల వేళలు



ఖమ్మం నుంచి హైదరాబాద్

● ఇంద్ర

- ఉదయం : 5.00, 6.00, 10.30, 1.00 (బీహెచ్‌ఈఎల్)
- మధ్యాహ్నం : 12.00, 1.00, 2.30 (బెంగళూరు)
- సాయంత్రం : 4.30, 6.00
- రాత్రి : 11.30, 12.30

● సూపర్ లగ్జరీ

- ఉదయం 4.00, 6.00, 9.30, 10.30, 11.30, 12.30, 1.00, 1.30, 1.45, 2.15, 2.30, 4.00, 4.15, 4.30, 5.15, 6.10
- విచారణ : 9959225979

-సాంస్కృతికం

ప్రధాన ఆసుపత్రి

ఆర్ఎంవో	8008553182
సూపరింటెండెంట్	8008553185

పోలీస్ సమాచారం

● డీఎస్పీ	9440795303
● వన్‌టౌన్	
ల్యాండ్	228333
సీఐ	9440795317
● టుటౌన్	
ల్యాండ్	224302
సీఐ	9440904888
● త్రీ టౌన్	
ల్యాండ్	223190
సీఐ	9440795339
● అర్బన్	
ల్యాండ్	223663
సీఐ	9440795309

'టీఆర్‌ఎస్‌ది నియంతపాలన'

మయూరి సెంటర్: రాష్ట్రంలో కేసీఆర్ దొరల పాలన కొనసాగిస్తూ నియంతలా వ్యవహరిస్తున్నాడని, కమ్యూనిస్టులతో పెట్టుకున్న ఏ నియంత ఎక్కువకాలం పాలించలేదని సీపీఎం వన్‌టౌన్ కార్యదర్శి ఎంఏ.జబ్బార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సాయుధ పోరాటంలో అనేకమంది దొరలు నేలకొరిగిన విషయం కేసీఆర్‌కు తెలుసని, నిజాం నవాబులను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టులదని పేర్కొన్నారు.

'రెజొనెన్స్'లో
వరలక్ష్మీ వ్రతం



వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న విద్యార్థులు

సాంస్కృతికం: నగరంలోని రెజొనెన్స్ పాఠశాలలో గురువారం వరలక్ష్మీ వ్రతాన్ని వైభవంగా నిర్వహించారు. శ్రావణమాసంలో శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ముందుగానే పాఠశాలలో ఈ వ్రతం నిర్వహించారు. ప్రత్యేకంగా మండపం ఏర్పాటుచేసి అమ్మవారిని పూజించారు. వరలక్ష్మీ వ్రత ప్రత్యేకతను పాఠశాల డైరెక్టర్ నీలిమ వివరించారు. సంస్కృతి, సంప్రదాయాలను మరిచిపోవద్దని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గోపాలపురంలో ఔషధమొక్కల పార్కు

● **మేయర్ పాపాలాల్**

మయూరి సెంటర్: నగరంలోని 8వ డివిజన్‌పరిధిలోని గోపాలపురం మునిసిపల్ పార్కులో సుమారు 20రకాల ఔషధ మొక్కలతో పార్కును ఏర్పాటు చేయనున్నట్టు మేయర్ డాక్టర్ పాపాలాల్ తెలిపారు. ఈ పార్కులో కలబంధ, నల్లేరు, సరస్వతి తదితర మొక్కలను నాటుతామని తెలిపారు. గురువారం పార్కును సందర్శించిన ఆయన మాట్లాడారు. ఇంకా మరికొన్న ఔషధ మొక్కలను ఇతర ప్రాంతాలనుంచి సేకరించి పార్కులో నాటుతామని, ప్రజలకు ఉపయోగపడే విధంగా పార్కును తీర్చిదిద్దుతామని అన్నారు. అనంతరం ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పార్కు స్థలాన్ని మొక్కలు నాటేందుకు వీలుగా శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో కూరాకుల వలరాజు, ఏఈ రంగారావు, భద్రయ్య, భాస్కర్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.



పార్కును సందర్శింస్తున్న మేయర్

మార్కెట్ భవన సముదాయ పరిశీలన

నగరంలోని ఎన్ఎస్‌పీ క్యాంపు కొత్త బస్టాండ్ ప్రాంతంలో సుమారు రూ.200కోట్లతో నిర్మిస్తున్న అధునాతన సమీకృత మార్కెట్‌భవన సముదాయాన్ని గురువారం మేయర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. అందులో భాగంగానే రెండు ఎకరాల స్థలంలో భవన సముదాయం నిర్మించేందుకు నిధులు మంజూరు చేసిందన్నారు. త్వరగా నిర్మాణ పనులు పూర్తిచేయాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఆయన వెంట ఎంఈ రవి, ఏఈ రంగారావు, కార్పొరేటర్ ఇందిర పాల్గొన్నారు.

తూకాలపై ఏఎంసీలో
అవగాహన

చర్చికాంపౌండ్: నగరంలోని వ్యవసాయ మార్కెట్‌లో తూకాలపై గురువారం అవగాహన కల్పించారు. ఏఎంసీ చైర్మన్ గుండాల కృష్ణ ఆధ్వర్యంలో ట్రేడర్స్‌కి, కమిషన్ ఏజెంట్లకు, తూకాలు వేసేవారికి, వ్యాపారులకు, రైతులకు తూకాల మిషన్‌పై అవగాహన కల్పించారు. ఈ తూకాలు వల్ల మోసం జరగదని, అన్యాయాలను అరికట్టవచ్చని తెలిపారు. కొత్తగా బ్లూటూత్ ఇంటిగ్రేషన్ మార్కెట్‌లో ఏర్పాటు చేశారని, దీనివల్ల అందరికిమేలు జరుగుతుందన్నారు.



అవగాహన కల్పిస్తున్న చైర్మన్

సీపీఎస్ రద్దు చేయాలని 9, 10 తేదీల్లో ధర్నా

చర్చికాంపౌండ్: సీపీఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ దశలవారీ పోరాటాల్లో భాగంగా జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ఈ నెల 9, 10 తేదీల్లో ర్యాలీలు, ధర్నాలు నిర్వహించాల ని తెలంగాణ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్‌పీసీ) పిలుపునిచ్చింది. నగరంలోని యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో గురువారం టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నెల్లూరి వీరబాబు అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అన్ని మండల కేంద్రాల్లో ఈ నెల 9, 10 తేదీల్లో ర్యాలీలు, ధర్నాలు నిర్వహించి తహసీల్దార్‌ల ద్వారా ముఖ్యమంత్రికి మెమోరాండంలను పంపించాలని నిర్ణయించారు. సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని, ఉపాధ్యాయులందరి చేత నల్లబ్యాడ్జిలు ధరింపజేయాలని, జిల్లా కేంద్రాల్లో యుఎస్‌పీసీ ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహించి కలెక్టర్ల ద్వారా ముఖ్యమంత్రికి మెమోరాండం పంపించాలని నిర్ణయించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రాల్లో జరిగే ఈ ధర్నాలను జయప్రదం చేయాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తిచేశారు. ఈ సమావేశంలో టీఎస్‌యూటీఎఫ్, టీపీటీఎఫ్, ఎస్‌టీఎఫ్‌టీఎస్, టీఎస్‌పీటీఏ సంఘ నాయకులు వీరబాబు, విజయ్, మహబూబ్, హసన్, రమాదేవి, నాగేశ్వరరావు, రామకృష్ణ, మహబూబ్ ఆలీ, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ప్రజాసమస్యల పరిష్కారమే టీమాస్ లక్ష్యం'



నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

మయూరి సెంటర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేయాలని, ఎస్సీ, ఎస్టీ, ఎంబీసీ, బీసీ, మైనార్టీల సమస్యలను పరిష్కరించాలని, సామాజిక న్యాయం అమలు చేయాలని తెలంగాణ సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ఈ మేరకు టీమాస్ ఫోరం ఆధ్వర్యంలో గురువారం నగరంలో ప్రదర్శన నిర్వహించి జడ్పీసెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తంచేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు పెంచాలని కోరారు. బీసీలజనాభా వివరాలు ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కుక్కల రాములు, యర్రా శ్రీకాంత్, వై.వినయ్‌కుమార్, నందిపాటి మనోహర్, లింగాల రవికుమార్, వెంకన్న, ఎం.భారతి, అఫ్రోజ్‌సమీనా, మేరుగు రమణ, మల్లిఖార్జునరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి'



దీక్షలో పాల్గొన్న అంజయ్య మాదిగ...

బైపాస్‌రోడ్డు: ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ నగర ఇన్‌చార్జ్ అంజయ్య మాదిగ డిమాండ్ చేశారు. నగరంలోని ధర్నాచౌక్ వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షల్లో గురువారం ఆయన పాల్గొని ప్రసంగించారు. అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తానని కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రస్తుతం కాలయాపన చేస్తున్నారని అన్నారు. అలా కాకుండా సామాజిక న్యాయానికి కట్టుబడి ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తూరుగంటి రాము, శ్రీను, రాములు, చిర్రా వెంకన్న, నాగేశ్వరరావు, శ్యామల, మోహన్, ఖాదర్, గురవయ్య, ఉపేందర్, ఆనంద్, రఘు, అరున్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి అరెస్టు అక్రమం

మయూరి సెంటర్: హైదరాబాద్‌లోని హార్టికల్చర్ వర్సిటీలో శాంతియుతంగా నిరసన దీక్ష చేస్తున్న విద్యార్థుల అరెస్ట్ ఖండిస్తూ సంఘీభావం తెలిపేందుకు వెళ్లిన టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డిని ప్రభుత్వం అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని టీఎన్ఎస్ఎఫ్ నగర అధ్యక్షుడు చాగంటి శ్రీకాంత్ అన్నారు. ఈ మేరకు గురువారం నగరంలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జడ్పీసెంటర్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు భూక్యా అశోక్, ప్రమోద్‌రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

జిల్లా స్థాయి అథ్లెటిక్స్‌లో 'హార్వెస్ట్' విద్యార్థుల ప్రతిభ

చర్చికాంపౌండ్: జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఈ నెల 2న జరిగిన అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో తమ విద్యార్థులు ప్రతిభ చూపారని నగరంలోని హార్వెస్ట్ పాఠశాల కరస్పాండెంట్ రవిమారుత్ గురువారం తెలిపారు. అండర్ - 10 బాలికల కేటగిరీలో బి.వైశాలి 100 మీటర్ల, 60 మీటర్ల విభాగంలో ప్రథమస్థానంలో నిలవగా సీహెచ్. రిషిత్ అండర్ - 14 బాలికల విభాగంలో 100 మీటర్ల విభాగంలో తృతీయస్థానాల్లో నిలిచారని తెలిపారు. ప్రతిభ చూపాన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ పార్వతీ రెడ్డి తదితరులు అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

హామీలు నెరవేర్చాలని కలెక్టర్‌కు వినతి

వైరా: ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలుచేయాలని కోరుతూ గురువారం వైరా తహసీల్దార్ కార్యాలయంలో కలెక్టర్ లోకేష్‌కుమార్‌కు తెలంగాణ సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు ఒక వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎంబీసీ, మైనార్టీలు నూటికి 93శాతంగా ఉన్నారని తరతరాలుగా సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతికపరంగా అణచివేతకు గురవుతున్నారని పేర్కొన్నారు.

వైభవంగా వేంకటేశుని కల్యాణం



స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

సాంస్కృతికం: నగరంలోని కమాన్‌బజార్‌లో గల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం స్వామివారికి శాంతి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ పవిత్రోత్సవాల సందర్భంగా 108 కలశాలతో ప్రత్యేక అభిషేకాలు జరిపి పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం ప్రత్యేక వేదికపై స్వామివారి వివాహాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు తరలివచ్చారు. కార్యక్రమాలను ఆలయ అర్చక బృందం నిర్వహించింది. ఆలయ ఈవో జగన్మోహన్‌రావు, చైర్మన్ తిరుమలరావు పర్యవేక్షించారు.

రైల్వే సమాచారం



మామిళ్లగూడెం: న్యూఢిల్లీ, కన్యాకుమారి, చెన్నై మార్గాలకు అనుసంధానంగా ఉన్న ఖమ్మం రైల్వేస్టేషన్ నుంచి ప్రతీరోజు సుమారు 120 రైళ్లు రాకపోకలు సాగిస్తున్నాయి. వాటి రాకపోకల వివరాలకు 08742- 224541 ఫోన్ నంబరు ద్వారా, ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చు.

ఖమ్మం నుంచి విజయవాడ వైపు(డైలీ)

రైలునెం	పేరు	నుంచి వరకు	సమయం
12738	గౌతమీ	సికింద్రాబాద్-కాకినాడ	01:09
12710	సింహాపురి	సికింద్రాబాద్-గూడూరు	02:30
17050	మచిలీపట్నం	సికింద్రాబాద్-మచిలీపట్నం	02:30
12862	లింక్	హజ్రద్‌నిజాముద్దీన్-విశాఖ	04:12
22655	నవజీవన్	అహ్మదాబాద్-చెన్నై	06:04
57237	ప్యాసింజర్	కాజీపేట-విజయవాడ	06:33
67271	ప్యాసింజర్	కాజీపేట- విజయవాడ	09:18
22416	ఏపీఎక్స్‌ప్రెస్	న్యూఢిల్లీ -విశాఖ	09-31
17406	కృష్ణా	ఆదిలాబాద్-తిరుపతి	10:10
12706	ఇంటర్‌సిటీ	సికింద్రాబాద్-గుంటూరు	11:31
11019	కోణార్క్	ముంబై-భువనేశ్వర్	11:55
18646	ఈస్ట్‌కోస్ట్	హైదరాబాద్-హౌరా	14:30
77291	ప్యాసింజర్	భద్రాచలం రోడ్-విజయవాడ	15:54
17202	గోల్కొండ	సికింద్రాబాద్-గుంటూరు	17:15
12714	శాతవాహన	సికింద్రాబాద్-విజయవాడ	19:53
12728	గోదావరి	హైదరాబాద్-విశాఖ	21:10
12616	జీటీ	న్యూఢిల్లీ-చెన్నై	21:20
12764	పద్మావతి	సికింద్రాబాద్-తిరుపతి	22:24
12760	చార్మినార్	హైదరాబాద్-చెన్నై	22:40
12740	గరీబ్‌రథ్	సికింద్రాబాద్-విశాఖ	23:35

ఖమ్మం నుంచి వరంగల్ వైపు(డైలీ)

17249	మచిలీపట్నం	మచిలీపట్నం-సికింద్రాబాద్	00:04
12709	సింహపురి	గూడూరు-సికింద్రాబాద్	00:33
12763	పద్మావతి	తిరుపతి - సికింద్రాబాద్	00:44
12727	గోదావరి	విశాఖ-హైదరాబాద్	01:13
12737	గౌతమి	కాకినాడ -సికింద్రాబాద్	01:48
12759	చార్మినార్	చెన్నై-హైదరాబాద్	02:28
12616	జీటీ	చెన్నై-న్యూఢిల్లీ	03:18
12739	గరీబ్‌రథ్	విశాఖ-సికింద్రాబాద్	03:39
11020	కోణార్క్	భువనేశ్వర్-ముంబై	06:33
12713	శాతవాహన	విజయవాడ-సికింద్రాబాద్	07:32
17201	గోల్కొండ	గుంటూరు-సికింద్రాబాద్	08:34
57254	ప్యాసింజర్	విజయవాడ-భద్రాచలంరోడ్	10:03
18645	ఈస్ట్‌కోస్ట్	హౌరా-హైదరాబాద్	12:21
57238	ప్యాసింజర్	విజయవాడ-కాజిపేట	14:40
17405	కృష్ణా	తిరుపతి-ఆదిలాబాద్	14:54
22416	ఏపీ ఎక్స్‌ప్రెస్	వైజాగ్ - న్యూఢిల్లీ	15:50
12705	ఇంటర్‌సిటీ	గుంటూరు-సికింద్రాబాద్	17:09
12656	నవజీవన్	చెన్నై-అహ్మదాబాద్	17:54
67272	ప్యాసింజర్	విజయవాడ-కాజీపేట	20:19
12861	లింక్	విశాఖ-హజ్రద్ నిజాముద్దీన్	22:56

భూ వివాదాలకు ఇక చెక్..!

పట్టాదారు... అనుభవదారు ఒక్కరే... ● ఖాతా నెంబర్ తయారీలో రెవెన్యూ అధికారులు బిజీ

రఘునాథపాలెం: భూ వివాదాల్లో అన్నాతమ్ముళ్లు, తండ్రి కొడుకులు, ఇలా సొంత బంధువర్గంలోనే ఎన్నో హత్యలు, ఆత్మహత్యలు, ఘర్షణలు జరుగుతున్నాయి. భూ మాఫియా గొడవలకు హద్దే లేకుండాపోయింది. వీటన్నింటికీ చెక్ పెట్టేందుకు రెవెన్యూ అధికారులు సన్నద్ధమయ్యారు. రాష్ట్రం మొత్తంలో పహాణీల ప్రక్షాళనలో భాగంగా పట్టాదారు అనుభవదారు ఒక్కరే ఉండాలనే ఉద్దేశ్యంతో సమగ్ర సర్వే వేగవంతంగా జరుగుతోంది. జిల్లాలో ప్రారంభమైన ఈ సర్వే మండలంలో చురుగ్గా సాగుతోంది. 19 గ్రామ పంచాయతీల్లో ఆరు గ్రామ పంచాయతీలు రఘునాథపాలెం, కోయచెలక, రేగులచెలక, దారేడు, కామంచికల్, వీవీపాలెంలో పూర్తైనట్లు అధికారులు తెలిపారు. రికార్డుల ప్రక్షాళనలో భాగంగా సాదాబైనామాలో, మార్పులు చేర్పుల్లో, వారసత్వాల్లో రిజిస్ట్రేషన్‌లలో చనిపోయిన వారి భూముల పేర్లు మార్చినట్టు అధికారులు తెలిపారు. పట్టాదారు ఒకరు ఉండి అనుభవదారు వేరే వారు ఉన్న సందర్భాల్లో తీవ్రఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో రైతులు తమ భూముల అన్ని పత్రాలను రెవెన్యూ అధికారులకు సమర్పించి పట్టాదారు కాలంలో పేరు మార్చుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. వీటిని సరిచేసేందుకు మండల రెవెన్యూ అధికారులు బిజీబిజీగా ఉన్నారు. రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

రికార్డుల ప్రక్షాళన జరిగితేనే ఘర్షణలు తగ్గుతాయి



రెవెన్యూ శాఖలో భూ రికార్డులు అస్తవ్యస్థంగా ఉన్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. ఎన్నో ఏళ్లనాటి రికార్డులను సరిచేసేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టింది. దీంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. రైతులు వారి భూ డాక్యుమెంట్లు తీసుకొచ్చి సరిచేసుకోవాలి.

- తహసీల్దార్ తిరుమలాచారి

ఇదో మిథ్యాహ్న భోజనం..!

సాంబారుతోనే వడ్డన ● ఇళ్ల నుంచి కూరలు తెచ్చుకుంటున్న విద్యార్థులు





ఇంటి నుంచి తెచ్చుకున్న కూరలతో భోజనం చేస్తున్న విద్యార్థులు

ఎడ్యుకేషన్: నగరంలో ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న మధ్యాహ్న భోజనం పిల్లలకు అర్థాకలని మిగులుస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మెనూ పాటించకపోవడంతో పిల్లలు పూర్తి ఆహారం తినడంలేదు. గురువారం కేవలం సొరకాయ ముక్కలతో కూడిన సాంబారు వడ్డిచడంతో పిల్లలు కొందరు ఇంటి నుంచి తెచ్చుకున్న కూరలతో చేశారు. మధ్యాహ్న భోజనం కాస్తా మిధ్యాహ్న భోజనంగా మారినట్టు విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనఅధికారులు స్పందించి మధ్నాహ్న భోజనాన్ని తనిఖీ చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

'పుట్టిన గంటలోపే బిడ్డకు ముర్రుపాలు పట్టాలి'

రఘునాథపాలెం: బిడ్డపుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టాలని సూపర్‌వైజర్ సామ్రాజ్యం అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మూడో రోజైన గురువారం మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో అవగాహన సదస్సులు, నగరంలోని యుపీహెచ్ కాలనీ, మామిళ్లగూడెం తదితర ప్రాంతాల్లో గృహ సందర్శనలు నిర్వహించారు. ముర్రుపాలు బిడ్డకు వాక్సిన్‌లాగా పని చేస్తాయని వివరించారు. బిడ్డ అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలంటే తల్లిపాలే శ్రేయస్కరమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, నీలిమ, పద్మ, ఝాన్సీ, ఉల్లంగి పద్మ, మాధవి, సునీత, సుధారాధ, నజ్మా పాల్గొన్నారు.



బూడిదంపాడులో...

విత్తన బంతుల తయారీలో విద్యార్థులు

రఘునాథపాలెం: హరితహారం కార్యక్రమంలో భాగంగా విత్తన బంతుల తయారీలో గురువారం పాలిటెక్నిక్ విద్యార్థులు, రఘునాథపాలెం మండల కేంద్రంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు. మండలానికి 80వేల విత్తన బంతుల తయారీని నిర్ధేశించిన అధికారులు బుధవారం 25వేల బంతులను తయారు చేయగా మిగిలినవి గురువారం తయారు చేశారు. విత్తన బంతుల తయారీలో అధిక శాతం విద్యార్థుల భాగస్వామ్యం ఉందని, ఈ సందర్భంగా వారిని ఎంపీడీవో ఏలూరి శ్రీనివాసరావు, తహసీల్దార్ తిరుమలాచారిలు అభినందించారు. రఘునాథపాలెంలో విత్తన బంతుల తయారీని సర్పంచ్ రెంటాల ప్రసాద్ పర్యవేక్షించారు. అందరి భాగస్వామ్యంతో హరితహారాన్ని విజయవంతం చేయాలని కోరారు.



విత్తన బంతులు తయారు చేస్తున్న దృశ్యం

రైతుబజార్‌లో కూరగాయల ధరలు

రకం	కిలో ధర
టమోటా	50
వంకాయ	34
బెండకాయ	24
పచ్చిమిర్చి	34
కాకరకాయ	36
బీరకాయ	30
సొరకాయ	20
దొండకాయ	20
పొట్లకాయ	34
దోసకాయ	30
చిక్కుడు	54
గోరుచిక్కుడు	36
క్యాబేజీ	20
ములక్కాయ(1)	3
ఆలుగడ్డ	14
చామగడ్డ	34
క్యారెట్	64
బీట్‌రూట్	34
ముల్లంగి	40
కంద	60
బీన్స్	54
క్యాప్సికం	50
బచ్చలకూర(1కట్ట)	3
పాలకూర(1కట్ట)	3
తోటకూర(1కట్ట)	2.5
గోంగూర(1కట్ట)	2
కొత్తిమీర(1కట్ట)	10
ఉల్లిగడ్డలు	25

- ఖమ్మం స్పోర్ట్స్

నేడు బీసీ సంఘాల ఐక్యవేదిక సమావేశం

ఖమ్మంరూరల్: జిల్లాలోని అన్నిబీసీ కులాల ముఖ్య నాయకులతో ఖమ్మంలని జూబ్లీక్లబ్‌లో శుక్రవారం జరిగే ఐక్యవేదిక సమావేశాన్ని జయప్రదంచేయాలని హర్షిణి డెవలపర్స్ ఛైర్మన్ అల్లిక వెంకటేశ్వర్లు తెలిపారు. ఈసదస్సుకు అన్ని బీసీ కులాల ముఖ్యనాయకులు, హాజరుకావాలని కోరారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం



పౌష్టికాహారం అందిస్తున్న దృశ్యం

కూసుమంచి: తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని గైగొళ్లపల్లి అంగన్‌వాడీ టీచర్ గుగ్గిళ్ల యశోద తెలిపారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని గ్రామంలో గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీను, ఉపాధ్యాయులు నర్సింహారావు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

ఆగస్టు.. బీసీల ఆత్మగౌరవ నెల

కరపత్రాన్ని ఆవిష్కరించిన యాదవసంఘ నాయకుడు కూరాకుల, హర్షిణి డెవలపర్స్ అధినేత వెంకటేశ్వర్లు



కరపపత్రాన్ని ఆవిష్కరిస్తున్న బీసీ సంఘ నాయకులు

ఖమ్మంరూరల్: ఆగస్టు నెలను బీసీల ఆత్మగౌరవ నెలగా జరుపుకోవాలని రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షుడు కూరాకుల నాగభూషణం, హర్షిణి డెవలపర్స్ అధినేత అల్లిక వెంకటేశ్వర్లు కోరారు. ఖమ్మంరూరల్ మండలంలోని కాచిరాజుగూడెం గ్రామంలోని హర్షిణి డెవలపర్స్ కార్యాలయంలో ఆగస్టు నెలను బీసీల ఆత్మగౌరవ నెలగా జరుపుకుందాంఅనే కరపత్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు అందించే విధంగా కేంద్ర ప్రభుత్వం ఓబీసీలను ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ అభివృద్ధి కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి సామాజిక విద్య, ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలి. ఓబీసీల ప్రయోజనాలు పరిరక్షించేందుకు కేంద్రంలో, రాష్ట్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖలు ఏర్పాటు చేయాలన్నారు. కులవృత్తులు ఉపాధి కోల్పోయిన వారిని ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఓబీసీ విద్యార్థులు ఉన్న ప్రాంతంలో రెసిడెన్షిల్ పాఠశాలలు ప్రారంభించాలన్నారు. ఓబీసీలకు ఆర్థిక, సాంకేతిక సహాయం అందించగల ప్రత్యేక ఆర్థిక సంస్థలను ఏర్పాటు చేయాలన్నారు. ఈసమావేశంలో కార్పొరేటర్లు కమర్తపుమురళి, మాటేటి నాగేశ్వరరావు పగడాల నాగరాజు, వలరాజు, బీసీ సంఘం నాయకులు పెరుగు వెంకటరమణ యాదవ్ రుద్రగాని ఉపేందర్, పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్ సమాచారం

ఎంపీడీవో	94409 06914
తహసీల్దార్	98499 06080
సీఐ	94409 04302
ఎస్ఐ	94407 95308
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	97013 63997
ఆర్అండ్‌బీ ఏఈ	99484 31149
పీఆర్ ఏఈ	99896 13068
ఎంఈవో	98484 64962
ఏపీవో	80085 75969
ఏవో	99519 01328
ఈవోఆర్‌డీ	70939 23929
డిప్యూటీ తహసీల్దార్	90528 88889
సర్వేయర్	96610 49473
ఏఎస్‌వో	99088 18216
ఏపీఎం	99635 54678
పీహెచ్‌సీ డాక్టర్	89851 89697
పశువైద్యాధికారి	99893 45885
సొసైటీ సీఈవో	80966 09575
పెద్దతండా సెక్రటరీ	99487 45299
సివిల్ సప్లయి డీటీ	98857 01688
ఆర్ఐ 1	99510 11986
ఆర్ఐ 2	99668 35444
ఐసీడీఎస్ - సీడీపీవో	94408 14448
సాక్షర భారత్ ఎంసీవో	97038 84948

10న టీమాస్ ఫోరం జిల్లా సదస్సు

ఖమ్మంరూరల్: ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రంలో ఈనెల 10వతేదీన జరిగే తెలంగాణ ప్రజాసంఘాల ఐక్యవేదిక టీమాస్ ఫోరం జిల్లా సదస్సును విజయవంతం చేయాలని కేవీపీఎస్ మండల అధ్యక్షుడు గురువారం కోరారు. మండల పరిధిలోని నాయుడుపేటలో మాస్‌ఫోరంకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో పిడమర్తి వెంకన్న, నాగేశ్వరరావు, నర్సయ్య, నాగయ్య పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: తెలంగాణ ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లాస్థాయి సదస్సు ఈనెల 10న ఖమ్మలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో జరుగుతుందని, జయప్రదం చేయాలని కేవీపీఎస్ నాయకుడు కొమ్ము శ్రీను తెలిపారు. 281 సంఘాలతో ఏర్పడిన టీమాస్ ఫోరం ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఈసదస్సుకు ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. ఈసమవేశంలో కేవీపీఎస్ మండల అధ్యక్షుడురాయిండ్ల సుంరయ్య , మల్సూర్, రవి, సత్తిబాబు, గోపయ్య, మహేష్ పాల్గొన్నారు.

సామాజిక సమస్యలు పరిష్కరించాలి: సీపీఎం

ఖమ్మంరూరల్: ఖమ్మంరూరల్ మండలంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి నంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు 2013 భూసేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం అందించాలని అన్నారు. 2017 రాష్ట్ర భూసేకరణ చట్టాన్ని రద్దు చేయాలి అన్నారు. ఎస్సీసబ్‌ప్లాన్ చట్టంను పకడ్బందీగా అమలు చేయాలన్నారు.ఈసమస్యలపై పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ నర్సింహారావుకు వినతిపత్రం అదించారు. ఈకార్యక్రమంలో నాయకులు తుమ్మలశ్రీను, పి.సంగయ్య, పి.మోహన్‌రావు, లింగయ్య, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించండి: ఆర్డీవో



మొక్కకు నీళ్లుపోస్తున్న ఆర్డీవో పూర్ణచంద్ర

నేలకొండపల్లి: ప్రతి కార్యాలయంలో మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను సంరక్షించాలని ఖమ్మం ఆర్డీవో పూర్ణచంద్ర అన్నారు. గురువారం నేలకొండపల్లి వచ్చిన ఆర్డీవో తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో తహసీల్దార్ సైదులు, డిప్యూటీ తహసీల్దార్ రెహ్మాన్ షరీఫ్, వీఆర్‌వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

కూసుమంచి: ప్రస్తుతం గత కొన్ని రోజులుగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున నాటిన మొక్కలకు నీరుపోసి సంరక్షించుకోవాలని కూసుమంచి ఎంపీడీవో విద్యాచందన పిలుపునిచ్చారు. గురువారం జీళ్లచెరువు గ్రామంలో రైతుల చేలల్లో వెయ్యి టేకు మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ నాటిన మొక్కలు చనిపోకుండా నీళ్లుపోసి బతికించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఇంటూరి శేఖర్, గ్రామపెద్దలు పలువురు పాల్గొన్నారు.

కస్తూర్బా విద్యాలయంలో వైద్యశిబిరం



విద్యార్థిని పరీక్షిస్తున్న వైద్యుడు

కూసుమంచి: గంగబండతండా సమీపంలో గల కస్తూర్బా విద్యాలయంలో గురువారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా దృష్టిలోపం ఉన్న పలువురు విద్యార్థులను ఉన్నతవైద్యం నిమిత్తం సిఫారసు చేశారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కె వైద్యులు ప్రణీత్‌రెడ్డి, అమీన, ఫార్మసిస్ట్ రమేష్, ఏఎన్ఎం సుజాత, కలీం పాల్గొన్నారు.

'బ్యాంకులతో సంబంధంలేకుండా రుణాలివ్వాలి'

తిరుమలాయపాలెం: బ్యాంకులతో సంబంధంలేకుండా నేరుగా ఎస్సీ లబ్ధిదారులకు రుణాలు ఇవ్వాలని మాలమహానాడు మండల అధ్యక్షుడు జి.నాగభూషణం అన్నారు. గురువారం తిరుమలాయపాలెంలో సంఘం సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషణ్‌లో రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారుడికి రుణాలు ఇవ్వలన్నారు. అనంతరం ఎంపీడీవో వెంకటపతి రాజుకు వినతిపత్రం అందించారు. ఈకార్యక్రమంల మాలమహానాడు సంఘం నాయకులు ప్రసాద్, రవికుమార్, ఉపేందర్, ధర్మరాజు, తదితరులు పాల్గొన్నారు.

సమాచార చట్టంపై అవగాహన సదస్సు



అవగాహన సదస్సులో మాట్లాడుతురన్న నారయ్య

తిరుమలాయపాలెం: మండలంలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం సమాచార చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆర్టీఐ క్యాంపెయిన్ తెలంగాణ అధ్యక్షుడు నారయ్య మాట్లాడుతూ సమాచారచట్టంపై 95శాతం మంది ప్రజలు అవగాహనలేక నష్టపోతున్నారన్నారు. సమాచార చట్టంపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జ్ చంద్రమౌళి, కళాధర్‌రెడ్డి, ఆర్గనైజింగ్‌సెక్రటరి రచ్చా రామారావు, ఖమ్మం పట్టణ కార్యదర్శి కోయిని వెంకనర్స, అధ్యాపకులు నారాయణరావు, నర్సింహారావు ,శ్రీధర్ పాల్గొన్నారు.

గుడుంబా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి

- ఎక్సైజ్ ఎస్ఐ లక్ష్మీనారాయణ



లబ్ధిదారుడికి టెంట్‌హౌజ్ యూనిట్ మంజూరు పత్రాన్ని అందిస్తున్న ఎక్సైజ్ ఎస్ఐ

నాయకన్‌గూడెం (కూసుమంచి): గ్రామాలను గుడుంబా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని నేలకొండపల్లి ఎక్సైజ్ ఎస్ఐ లక్ష్మినారాయణ తెలిపారు. గురువారం కూసుమంచి మండలం నాయకన్‌గూడెంలో పునరావాస పథకం కింద మంజూరైన టెంట్‌హౌజ్ మంజూరీపత్రాన్ని లబ్ధిదారుడు చిలకబత్తిన శ్రీనుకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 27మంది లబ్ధిదారులకు రు.రెండులక్షల చొప్పున మంజూరు అయ్యాయని తెలిపారు. సారా తయారిని మానేసిన వారికి పునరావాసం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.రెండు లక్షలు మంజూరుచేస్తుందన్నారు. ఎవరైనా విక్రయించినా తమకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తిచేశారు.కార్యక్రమంలో కార్యక్రమంలో సర్పంచ్ దేవర అమల వెంకట్రావ్, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.